రామాయణం

# తులసీ రామాయణము-యుద్ధ కాండ



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంథాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!


ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటీ కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# శ్రీతులసీరామాయణము

## యుద్ధకాండము లేక లంకాకాండము

(దూతాంగదము లేక అంగద రాయబారము,
లక్ష్మణమూర్ఛ మరియు కుంభకర్ణవధ.)



గ్రంథకర్త:-
టంకాల సాంబమూర్తిగుప్త
టెక్కలి (శ్రీకాకుళంజిల్లా)

| విషయము | పుట |
|---|---|
| అంగదుండు రావణుని, నిష్ఠురవాక్యముల దూషించుట | 62 |
| అంగదుండు తన బలపరాక్రమముల జూపుట | 68 |
| మండోదరి, తనభర్తకు జరిగిన పరాభవమునకు వగచుట | 70 |
| సీతను శ్రీరామున కప్పగించుమని, మండోదరి భర్తను వేడుట | 71 |
| రావణుండు రామలక్ష్మణుల కృత్రిమశిరస్సులను గొంపోయి, సీతను భయపెట్టుట | 73 |
| కపిసేన లంకాపట్టణంబున ప్రవేశించుట | 76 |
| అంగదుండు, శ్రీరాముని దర్శించి, రాయబారఫలితంబు విన్నవించుట | 77 |
| శ్రీరాముండు, సంధిచేకూరదని నిశ్చయించుట | 78 |
| యుద్ధారంభము | 79 |
| **కుంభకర్ణవధ** | |
| ప్రార్థన | 81 |
| రామచంద్రుడు, వానరసైన్యమును, నల్దిక్కుల ముట్టడించుమని అనుమతి నొసంగుట | 81 |
| రామరావణ సంవాదము | 83 |
| సుగ్రీవుడు, రావణుని దూరుట | 86 |
| రావణసుగ్రీవుల యుద్ధము | 89 |
| రామ రావణుల యుద్ధము | 90 |
| రామ రావణ యుద్ధము తీవ్రరూపము దాల్చుట | 90 |
| శ్రీరాముడు, రావణుని యుద్ధతీవ్రతకు జంకి చింతతో మగడుట | 92 |
| దేవతాదిఋషులు తల్లడిల్లుట | 92 |
| రావణుడు శ్రీరాముని, యుద్ధమొనర్చి. తిరిగి రమ్మని ధీకొనుట | 93 |
| శ్రీరాముండు విజృంభించి, ముందుగా రావణునికి హితోపదేశమొనర్చుట | 95 |
| రావణుడు, యుద్ధము సేతప్ప సంధినొల్లకుండుట | 96 |
| రావణునకు శ్రీరాముండు తత్త్వోపదేశము చేయుట | 97 |
| రావణుండు, కాబట్టినకుండేటికి మూడేకాళ్ళున్నట్లు యుద్ధమే శరణ్యంబని పట్టు విడువకుండుట | 98 |

| విషయము | పుట |
|---|---|
| సుగ్రీవుండు, దురాత్ముండగురావణునివధించితీరవలెనని హెచ్చరించుట | 100 |
| విభీషణుడు, శ్రీరామునకు, రావణుని వెంటనేసంహరింపుమని హెచ్చరించుట | 101 |
| రావణుండు, ఇంటిగుట్టు లంకకుచేటంచూ, ముందుగా విభీషణునిచంప సమకట్టుట | 102 |
| శ్రీరాముండాగ్రహించి, రావణునికి తప్పకవధింతునని, భయపెట్టుట | 105 |
| రావణుండు, తనప్రతాపములు, శ్రీరామునకు, యెరింగించుట | 106 |
| విభీషనుడురావణునకుశ్రీరామునిమహిమను దెల్పి,వానిన్విడుమజాలననుట | 107 |
| రావణుండు, తమ్ముని దూషించి, నిష్ఠురములాడుట | 108 |
| విభీషనుడు, ప్రత్యుత్తరంబొసంగుట | 109 |
| రావనుండు మరల యుద్ధమునకు విజృంభించుట | 111 |
| హనుమంతుడు రాముని స్తుతించి, యుద్ధమొనర్చుండని ప్రార్థించుట | 112 |
| శ్రీరాముడు మానవధర్మమనుసరించిసంధికైయత్నించితినని శలవిచ్చుట | 113 |
| వానర దానవవీరుల సంకులసమర ప్రారంభము | 114 |
| ఇంద్రజిత్తు, యుద్ధముజేయవచ్చుట | 119 |
| ఇంద్రజిత్తు. ఘోరయుద్ధముజేయుట | 121 |
| మేఘనాధునకు వాయుపుత్రునకు ద్వంద్వయుద్ధము | 123 |
| నరవానరసేన, యిదేయదనని పురంబులోజొచ్చి దైత్యులచంపాడుట | 124 |
| దనుజాధీశుండంత। విచారగ్రస్తుండై, మాల్యవంతుని సలహాగైకొనుట | 125 |
| రావణుడు, మాల్యవంతుని సలహాను త్రోసిపుచ్చి, దైత్యులతో సంప్రతించుట | 131 |
| మేఘనాధుండు తనపరాక్రమమును దెల్పి, ధైర్యముజెప్పుట | 131 |
| ఇంద్రజిత్తు యుద్ధమునకు విజృంభించుట | 133 |
| హనుమంతుని యుద్ధప్రభావము | 136 |
| వానర దానవ సంకులసమరము | 137 |

| విషయము | పుట |
|---|---|


| శ్రీరామయింద్రజిత్తుల యుద్ధము | 140 |
|---|---|
| మేఘనాథుని మాయాయుద్ధము | 142 |
| ఇంద్రజిత్తు మహాటోపముతో, యుద్ధమునకు మరలవచ్చుట | |
| హనుమదాదులు మేఘనాథునితో, ఘోరయుద్ధమొనర్చుట | 147 |
| లక్ష్మణునితో ఇంద్రజిత్తు యుద్ధముచేయుట | 147 |
| దానవ వానరవీరుల సంకులయుద్ధము | 148 |
| మేఘనాథుడు లక్ష్మణుల ఘోరయుద్ధము | 149 |
| మూర్ఛజెందిన లక్ష్మణునిజూచి, శ్రీరాముండు విలపించుట | 152 |
| వాయుపుత్రుండు సుషేనుని యాజ్ఞచే సంజీవిని తెచ్చుటకై వెడలుట | 153 |
| కాలనేమి శ్రీరామునితో యుద్ధమువలదని రావణునకు హితంబుల బల్కుట | 154 |
| కాలనేమి హనుమంతుని వంచించుటకై, నొకగిరిచాటున ఋషివేషముతో నుండుట | 155 |
| మకరము నిజరూపముదాల్చి హనుమంతుని స్మరించి తద్వృత్తాంతంబుజెప్పుట | 157 |
| కాలనేమిని హనుమంతుడు పరిమార్చుట | 159 |
| వాయుపుత్రునిరాకకై, శ్రీరాముడు విచారముతో నిరీక్షించుట | 160 |
| తమ్మునికై రాముని విలాపము | 161 |
| హనుమంతుడు ద్రోణాద్రిని దెచ్చుట | 163 |
| రావణుం డాగ్రహించి, మరల యుద్ధమొనర్ప సాగుట | 165 |
| కుంభకర్ణుని నిద్రనుండి మేల్కొలిపి, రప్పించుట | 165 |
| కుంభకర్ణుడు. రావణునకు రామునితో వైరమువలదని బోధించుట | 166 |
| శ్రీరామకుంభకర్ణులయుద్ధము | 169 |
| కుంభకర్ణునిమృతికై రావణుండు వగచుట | 175 |
| శ్రీరాముని విజయమునకు దేవతలు సంతసించుట | 176 |
| సూర్యోదయము కాగానే, కపిదైత్యసేనలకుమరల యుద్ధమారంభమగుట | 177 |
| రావణుని విలాపము | 178 |

శ్రీరామచంద్రపరబ్రహ్మణేనమః

# శ్రీతులసీరామాయణము

## లంకాకాండము

### మహాంగదము.

క. నరకిన్నర వరరాక్షస,
గరుడామర సిద్ధసాధ్య, గంధర్వఖులే,
శ్వారనుత నరవర, శ్రీవర,
హరసన్నుతనామ, రామ! యాహవభీమా॥

సీ. కామారిభావితు । సామీరిసేవితు
భవభయహరణు । సద్భక్తశరణు
సగుణనిర్గుణధాము । సుగుణపుష్పారాము
దుర్విదగ్ధవిదూరు । నిర్వికారు
సకలలోకాతీతు । ప్రకృతికారణభూతు
ఖలవధనిరతు న । త్యలఘుచరితు
నురుదయాభూషితు । యోగీంద్రభూషితు
చంద్రార్కనయను భో । గీంద్రశయను
నఘమహారోగవైద్యు వే । దాంతవేద్యు
సాధుసజ్జనసౌమ్యు వి । జ్ఞానగమ్యు

నిత్యానందానందా । గాలమత్తేభసింహు
మహిని త్రిమూర్తులకు । సతము నమస్కరింతు.

శా॥ ముక్తిన్ గోరి భజించుచున్ రఘువరున్ । పూజింపగా గంధమున్
భక్తిన్ దీయుచు సంస్మరించుకొనుచున్ । ప్రార్థింపగా, రాముడా
సక్తిన్ జైకొని గంధమున్ తనకు దా । సంతోషమేపారగా
వ్యక్తాఘుండగు మహాత్ముడౌర తులసీ । దాసుండు సామాన్యుడే॥

—♦ విష్కంభ వనవాసము ♦—

కాళీ చిత్తసరోజబంభరుహుండును, గంగాశశాంకప్రియుండును, క్షేమకరుండును, శంకరుండును, కాశీవిశ్వనాథుండును, ఫాలాక్షుండును, కలికల్మషౌఘశమనుండును, అగు సాంబశివుని యెల్లప్పుడూ ప్రార్థింతును. దుర్లభంబయ్యు, సకలసాధువులకు ఎవ్వండు కైవల్యకంకణమిచ్చునో, అట్టి తాండవశివుండు, దుర్జనదండధరుండు, శంకరుడు మాకెల్లపుడు క్షేమంబులొసంగుగాక. ఓమనంబా, నిత్యమెవ్వనికి యుగములు నిమిషములగునో, కల్పములు వత్సరములగునో వానికి కాలము, ఉగ్రచాపంబగునో సంకల్పములు శరంబులగును. అట్టి శ్రీరాముని మరువకుమా. ఆసముద్రుండు పల్కినరీతి రఘురాముడు, జాంబవద్హనూమంతులజూచి యిట్లనియెను. అమానుష సేతువునుగట్టి దానవులు తల్లడిల్లగా వానరులదానిపైని నడిపించి శాంతమున కార్యముబూనిశాంతమొనర్చుదము. ఇంకవిలంబము చేయకూడదు.

—◆ వారధిబంధనసుట్టము ◆—

పిమ్మట జాంబవంతుడు ఓ యనఘా! రఘురామా! గుణాభిరామా! పావనంబగు నీనామము ఇలలో భక్తులకెల్ల భవాబ్ధిసేతువయ్యెనని మునీంద్రులు పల్కుదురు. అదినిక్కవమే. ఓ వానరోత్తమా! స్వల్పమైన యివ్వననిధి దాటజాలరే, భగవద్భదభక్తులైన వానరోత్తములకు కష్టమా? అనిన హనుమంతుండువిని దరహాస మొనర్చి నమస్కరించి యిట్లనియెను. భవత్ప్రతాపబడబానలంబున కీవనధి నీరశించినది. రామా! యీపయోనిధిదాట అబ్రమా! రవికులాబ్ధిసోముడుయగు మీరు సంతసింప ఓ కపీంద్రా యని వానరులందరు చిరాగవృతో కనిపెట్టుచుండ రవిసూనుడు సేనజూచి ఓప్లవగసిలేఖ్యులారా! వంతెనగట్టుటకు వడిగా నుత్సహింపుడని యాజ్ఞాపించెను.

శైలంబులూ, లతాదికుజ సంచయమున్నా వెంటనే బయల్వెడలి కొనితెండు, మీశీలముభంగి వారధిపై సేతువును వేలుపులెల్ల బాగడగా నిర్మించి పృథ్విలో యశంబుబొందుడు. యుద్ధమునకు వెనుదీసినవారలు వారివారి యిండ్లకు వెంటనే చనుట మేలనెను. పనియెడల నోడలుదాచువాడును యుద్ధమున వీపుజూపుబలియుడును మాతో మనుటొప్పదు. అట్టివారు వెంటనే యిండ్లకుబోయి సుఖముగా బ్రతుకవచ్చును. పామరులకు, సోమరులకు, బందలకును కలసివర్తింపగా నిందు తావులేదు. శ్రద్ధాభక్తులుగల యోధులచరణధూళి శిరంబున ధరింతుము, సుగ్రీవునానతి విని జాంబవంతుడు గంభీర

ముగా నిర్మించెను. శ్రీరామునిదలంచి చేయుకార్యముల యందు విఘ్నములు కలుగనేరవు. వానర ప్రవరులారా యనెను. ఓ వానరులారా, వినుండు, జలధి వచించిన పలుకులు తలంచుకొని ప్రాణసమానుండగు రాముని స్మరించుచూ నలుడు శ్రీరామునకు సేతుబంధనంబు పూర్తిగావింపలెండనెను. శ్రీరామచంద్రుని సేవ చేయదలంచిన వారికి ఆటంకములు కలుగబోవు. ఘోరాటవులందు ఆరాటముండబోదు. క్రూరాత్ములైన దనుజుల కాలము వచ్చినది. అనవిని వానరులెల్ల నుత్సహించి మా విభుండగు ప్రాణనాథునకు శ్రీరామునకు వనజాక్షునకు జయము జయమని నిండుభక్తితో పల్కిరి. ఇట్లు ఆజ్ఞాపింప బడి కపులు పర్వతములను కదల్చి, వృక్షముల నవలీలబెగల్చి అవరోధముల నెల్ల దక్కి శీఘ్రముగా దెచ్చుచుండిరి. స్థాణువులను, దారువులను, పాషాణములను పృథ్వీధరములను కుజములను, పెకలించి ఎల్లవకదల్చి, విదళించి, పెల్లగించి, వానరులంతా రామభద్రుకు జేయనుచూ వచ్చుచుండిరి. వీర వానరులు తోడ్పడగా జయశీలురగు నలనీలులు ఐదుదినముల లోనే సేతువు పూర్తి జేసి ఘనత జెందిరి. రఘువరులు వారలం జూచి మెచ్చుకొనిరి. సేతుబంధనము బాగాయున్నది. ఇక రాళ్ళను రప్పలను తేవద్దు. మీరలమానుష కార్యమొనర్చి నారని వానరులను మెచ్చి శీఘ్రముగా వారధిదాటి కార్యాను రక్తులు కావలయునని హెచ్చరింపగా రఘువీరుల నానతిని, వానరులు జయరామభద్రాయనుచూ యరచి కేకసలజరిచి

కుప్పించి గెంతివెళ్లెడలెను. అంత హిమాలయశృంగము నొకటి హనుమంతుడు బూని వచ్చుచుండ, రాముని యాజ్ఞవిని గత్యంతరముతోచక, యూపర్వతశృంగ మచ్చట దబ్బునవిడిచి జానకీరమణుని జేరి భక్తితో తనకాళ్ళపైబడి మ్రొక్కి యిట్లనియెను. ఓ యనఘా! హిమశైలశృంగమునుగొని బిరాన వచ్చుచూ నీయాజ్ఞనువిని అచ్చట బడవైచి వచ్చితిని యనిన రామచంద్రుం డిట్లనియెను. ఓ వాయుపుత్రా! ఇది యొక పన్నాగము కాదు. నీగ్రావము (కొండ) ద్వాపర యుగమున గోవర్ధనగిరియనంగ కుదురుగ గ్రాలును. నీవు పడవైచినస్థలము పావనంబు. అవని బృందావనఖ్యాతి నతిశయించును. నీవు పండితుండవు కాగా భక్తవరుడవు. నీకార్యము వ్యర్థముకాదు. ఓకపీంద్రా! స్థిరతరఖ్యాతిదీపింప సేతువింత చక్కగా నిర్మించిరి.

—: శివలింగ ప్రతిష్ఠాఘట్టము :—

ఇంక శివలింగమును ప్రతిష్ఠించవలయుననెడు సంకల్పమాత్మయం దుదయించెనెను. శివలింగమును స్థాపించినచో సైన్యమునకు శివకరంబగును. భవహారంబగును అనిన రామాజ్ఞను రవిపుత్రునకు, యాతడు దెల్పెను. అంతసుగ్రీవుండు, మునుల దోడ్కొనిరండని ఇరువురవానరుల తక్షణమేపంపగా, మునులేతెంచి, రాముని మహిమను బొగడి, లింగప్రతిష్ఠ చేయించిరి. శివుని, షోడశోపచారంబులతోడ, రామచంద్రుండు పూజించి ప్రస్తుతించి, వానరసైన్యమునుగని. హిత

ముగా, మతిమయోక్షించెను హరిహరమాహాత్మ్యము, మహా మునివర్యులెందరో లేరు తెలిసి నామములెరుంగచేస్తురా?

—: శివకేశవుల ఐక్యఘట్టము :—

శివరాఘవుడు, రాఘవుడు, ఏకరీతిగా నరశినవాడే జ్ఞాని. అతికాంక్షనినంచె శివ్రియుంను నాకు లేడని బలికి, శ్రీహరునిమెదలభక్తి, విముక్తిహేతువగుననియెను. నాభక్తుండు అనవరతమూ శివునిధ్యానించి పూజింపవలయును. వైష్ణవుడనంచు, శివునిద్వేషించువారికి క్షేమముచేకూరదనెను. వీరశైవుండు, నిరతమూవిష్ణుభక్తిగలిగిన చాలును. వానికిమోక్షము లభించును. ఏవైష్ణవుడు, శివునిభక్తితో గొల్చునో, ఆమహాత్ముడు నాకు ప్రాణాధికుండగును. హరిహరద్రోహులు అతిఘోరనరకముస, నిస్సంశయముగా, శాశ్వతముగా పడియుందురు. రామలింగేశునిభజించి, ప్రాణములను బాయుజీవుడు, శాశ్వతకైవల్యపదవినుండును. ఆశలనువిడచి మునులు కాశికేగి, విశ్వేశునిగొల్చి, గంగాజలమిచ్చుటకుదెచ్చి, రామలింగేశు భజించునుత్తముడు భవాంబుధినుత్తరించి, లక్ష్మీశుని వైకుంఠంబునగొల్చి శాశ్వతసుఖంబనుభవించును.

—: కాశీరామేశ్వర క్షేత్రమహిమ :—

భువిలో, ముముక్షువులకు పుణ్యరాసి కాశీక్షేత్రము. కలుషులకది రాకాసి, ఎవ్వడు రామలింగేశుని, గంగాజలముతో భక్తిచే నభిషేకము జేయునో, వాడు పుణ్యాత్ముడు

మర్మములువిడిచి, [illegible] [illegible], నాంబమూర్తిని
భజించి, విష్ణు[illegible] [illegible] [illegible] సేయుచును,
భక్తిమై [illegible] [illegible] [illegible]. తీర్థ
రాజు లిపటికే [illegible], [illegible] పూజించి,
సేతువునుదర్శించిరి. [illegible] [illegible] నాలోకమున
జేసి, సకల[illegible] [illegible] అనురాగముతో
భక్తు[illegible] [illegible]. భక్తితో [illegible]విభజించి,
గంగాజలం[illegible]కొని, [illegible] రామలింగమును, సన్ను
తించి, యభిషేకమొనర్చి [illegible] నాహితుడు, పరమభక్తుడు
యని సంతసించెదను. రామలింగమహాత్మ్యమును రామచం
ద్రుడిట్లు బోధించగా. మునులు, కపులు సంతసించి కేలో్మ
డ్చి, భక్తితో ప్రస్తుతించుచుండగా. పుష్పవర్షము గురిసెను.
పిదప సేతువుదర్శించి ప్రణమిల్లి మునులెల్లరూ వారివారి
యాశ్రమములకుజనిరి అంత శ్రీరామునానతి పొదలందాల్చి
వానరసేనంతా క్రమముగా నడువసాగిరి సేతువమీదుగా,
రఘుశేఖరు నానతిని సర్వవానరసేన యేగుచుండగా, సుప
ర్వులు శ్రీరాముని సన్నుతించి, నిశ్చితితో నిట్లు వచించిరి.
రణాంగణంబున రామునకు జయముగలుగుగాక, దనుజ
సమూహామునకు, మరణంబు చేకూరుగాత.

కచ్ఛపములగుంపౌ లదరగా అద్భుతములు నిద్భుదములుగ
నానపులు నిర్గమించుచుండగా శ్రీరామునిదర్శింప నబ్ధిమీ
నను యఖిలజంతువులు తేలియాడుచుండెను. భువిని మూడు

మార్గములు అంతరిక్షమున మోక్షమార్గములు సంచరింపగల కపీంద్రులు మహోదధి సంసారమహోదధినిగడచి చింతను విడచిరి. కట్టపైనుండి కర్మపరులు నడచిరి. ఉపాసకులు జలధిపైనుండి చనిరి, జ్ఞానులు అంతరిక్షమార్గమున చనిరి. పిదప సతితోనివిజయంబు బడసిరి. అనఘులైన యోగీశ్వరులు మార్గత్రయంబుబట్టి కామక్రోధాదులనెడి రాక్షసులద్రుంచి, జానకీ మోక్షలక్ష్మిని వరించి పరమపదమునకు పాత్రులైరి.

—♦ శ్రీరాముండు వానరసేనతో లంకకు జేరుట ♦—

ఈరీతిగా శ్రీరాముండు వానరసేనతో నబ్ధినితరించినంత దావానలమో యనునట్లు లంకాపట్టణవాసులలో అలజడి గలుగొనెను. దైత్యసంచయము, ప్రళయగర్జాసంకాశంబని, బెదరిరి. అప్పుడు లంకాపట్నమున దండోరాభక్తులు దిక్తటంబులు మోగెను. వనంబులందు నొక్కింత విశ్రమించి, నిర్భయంబుగా సంచరించి ఫలంబుల దనివోవ నారగించి పురంబంతయూ వానరబృందము జూడసాగిరి. రోషావేశమున ద్వేషముజ్వలింప అసురవీరులు బెగడగా, వానరవీరులు ధర్షించుచూ, దూషించుచూ దానవులపైని పాషాణములను విసరిరి. తోవలో తారసిల్లిన దుష్టదైత్యులబిలచి, మీసాల గుంజించి, కేశమునుబట్టి గిరగిరజాడించి అవనిపై బడద్రోసి రామచంద్రుడే దైవమని యనువరకు చెంపలువాయించి రావణుని తోడ్కొనిరమ్మని వీపున కాలుతోదన్ని హుంకరించి యెదిరించి బెదరించి వెక్కిరించి మందిరంబులగాల్చి

మల్లచరించి వానరసంచయము సంచరించెను. ఒక దైత్యో త్తమునుజేరి వానికి నొక్కి నిశాచరయోధులలో ఉద్యోగులలో నీ ముఖారవిందమును జూడ సంప్రాప్తరాజకళలతో నొప్పుచున్నదని శ్లాఘించి మూచుటకిచ్చగించినటుల నటించి జుత్తు పట్టుకొని ఖండించుచును వికటంబులాడుచును భూమిపై వానిని పడద్రోసిరి. ఈరీతిగా పలుతావులను అసురవీరులనుపట్టి ఓ మామా! ఓ బావా! యనిపిలచుచును పరాభవించుచుండిరి. వానరులీవిధంబుగా రక్కసులదన్ని బాధల బెట్టుచుండగా, అడలిపోయి యేడ్చి రావణునితో శ్రీరామునిసేన పురిలో సేతువపైనివచ్చి ప్రవేశించి హింసించుచున్నారనిరి. బాలుర స్త్రీల, వృద్ధుల, ముందుపలుకరించి వెనుచరిచి మేనులనుజీల్చి వెక్కిరించి. గృహంబులజొచ్చి, కీడుపరచి ధ్వంసముచేయుచున్నారు ప్రభో యని మొరబెట్టిరి.

—: దానవులు రావణునితో వానరబాధలు దెల్పుట :—

ఆదనుజవిభుడు దానవుల మొరవిని వార్ధిని సీరధిగట్టి యెటుల దాటివచ్చిరోయని భీతిం జెందెను. ఒకపరి దశముఖములను నుచ్చరించి దశముఖంబులతో నొక్కమారు మాట్లాడిన హానివాటిల్లుననెడి శాపము జ్ఞప్తికిదెచ్చుకొని సంచలించి యొకించుక ధైర్యమును వహించి శాపంబులు పల్లరవులుగాక ఆయుధములై నాకు హానిచేయగలవాయని గర్వించి, ధైర్యమూని వ్యాకులచిత్తుండై వెంటనే అంతఃపురమునకు జనెను. మిన్నువిరిగి పైనిబడినటుల తెన్నుదప్పి, భీతితో నంతఃపురము

[illegible] జరిగెనా? నిస్సంశయ
[illegible] కొనెను. తననాథుని
[illegible] దించుకొందునా? హాటా
హాటిని [illegible] మనోనాథుండు
[illegible] మర్యాద నతిక్రమిం
చిన [illegible] యోచించి దనుజ
విభుని [illegible] చేకూరెకదా
[illegible] హితోపదేశము [illegible] మండోదరి భర్తను జేరి
[illegible] యిట్లని విన్నవించెను.

—: మండోదరి హితోపదేశము :—

ఓ నాథా! కోపమువిడచి నాహితోపమార్గమున జరించిన, శత్రుభయము మనకు చేకూరదు, నిస్సంశయముగా; అసురసామ్రాజ్యలక్ష్మి, శాశ్వతముగా ననుభవింతుము. భరింపరాని వేదన కల్పించుకొని కుందనేటికి? ఈ అక్కరలేని కార్యముతలబెట్టి, ఆపదనుకోరి తెచ్చుకొని, విచారింపనేటికి? నరకెక్కడ దేవలోకమెక్కడ, యన్నట్లు, ఆరామావిభుం డెక్కడ; దైత్యవిభుడెక్కడ? ఆతనితో, పోరుసల్పి జయించుట స్వప్నతుల్యము ధైర్యమునువీడి, ఆశ్యమున దీనతబొంది పాలుబోక, యేరీతిని ఆపదసముద్రమునుండి ఉత్తీర్ణుడవై సుఖింతువు? వైరులజంపి, యీజానకిని గూడెదనంచు ఊరకే, ఘోరవిచారభారమున కృంగనేటికి? నీనుడి కాదనరాదు, నీకు హానిలేదనరాదు, విరోధులు వార్ధి నవలీలదాటి వచ్చిరేగతి?

మనకు ప్రమోదముండదు, ప్రమాదమే లభ్యము. ఈ వేదన బాపుటెట్లు? వివేకముతో దలపోయవలదా? బుద్ధిబలంబున, దోర్బలంబున, ఆత్మబలంబున యాతడధికుండగుచుమా. ఎదిరి బలమును. తనస్వంతబలంబును, తెలుసుకోకుండా కదువడి పోరాడదగునా? పద్నాల్గుభువనంబులగెలచిన, మధుకైటభాదుల మహిమకంటెను. వేయిచేతులుగలవానిజంపిన భార్గవ రాముని బలముకంటెను, సరిలేని ఖరదూషణుల గరిమకంటెను, నిన్నేడు జలధుల ముంచి వచ్చిన వాలిపొగరుకంటెను నీబలము హెచ్చా? అవనిభారంబుబాప, యవతరించిన ఆదినారాయణుండు. ఓరాక్షసేంద్రా, ఆరాఘవుండు రాజమాత్రుండు కానేరడతండు. విక్రమముతో అక్రమముగా అన్యరాజ్యంబుల నాక్రమించి బలహీనులగు ప్రజలను బాధించి, అన్యాయముగ ధనమపహరించి కండక్రొవ్వున జనులెల్లరనొంచి సింహవిక్రమమున సంహరించి నిరతము కామించి సురతము గావించి అతివలవంచించి సంచరించి పాపమార్జించి పెద్దలపరిభవించి మానవావళిహింసించి మెలగు భూనాథునికెల్లు క్షేమమగునా. ఈలంక శంకలేక నేటికి క్షీణదశకొచ్చెననెను. శివధనుర్భంగమొనర్చెగదా, రాముండు సీతను పెండ్లాడెను. అనాడు పోరాడజాలక వెనుదిరిగివచ్చి ఓదనుజాధీశా! యిప్పుడేల యీవిక్రమము నీకు చెప్పవలయుననెను. దశదిశలగొల్చి దశశిరములుగల్గినట్టి దండిమగడును గనుక దశరథుజనకు జయింపలేనాయని

యెంచినావా? ఆతడు కృపాసముద్రుడు ఆహావరుద్రుడు రామభద్రుడు అచ్యుతుడని మాధవుడని భజించి మోక్షసతిని గ్రహింపక బెరచానలకిట్లు తపించవచ్చునా? మతి స్థిరముగా నిలిపి నావాక్యము లాలింపుమా నాథాయనెను. బాలాలీలా కేళీలోలాత్ముడవై, హేలాగతిబోనేలా? శ్రీలాలసుపాదముల భజింపుము. క్రూరతరాస్త్రశస్త్రములరోసి, ప్రేమతో సహింపారతి సంచరించు జనసత్తముండెందైన హానిపొందునా? మారణకర్మయం దభిమానముగలిగి, బలుండనంచు నిష్కారణవైరమూనిన, పరిజాతతికి సౌఖ్యముండునా? ఎంతచదివిన నేమి ఫలము. 'ఆత్మవత్సర్వభూతాని' యను మతమును మరచువానికి క్షేమమెందైనా కలదా? దైవసాక్షిగ జెప్పుమా, ధర్మసరణి, వివిధసైన్యములకై విత్తంబువెచ్చించి కనకముకో లేక కాంతకో. ఆ హావముల జేయునలవాటుపడినట్టి ధరణీశులకు ధర్మంబెక్కడిది? చెప్పినకోపగింతువని, చెప్పకుండిన ముప్పుఘటిల్లునని మదిని విచారించి, యథార్థమే చెప్పచుంటిని, ఆయొప్పులకుప్పను (సీతను)అప్పయనితలంచి రామునకప్పగించి, నాతప్పుసహింపుమంచు వాని భక్తిభజింపుము సత్వరముగ ఓయనఘా! భువిజరాచరకోటి లయాంతవేళ, యెవనియుదరమున భద్రముగా దహించునో యాజగన్నాథునికన్నుగప్పి జలజాతభవుండు సహితమూ నిల్వజాలడు. నీవనగా, నీబలంబనగా, ఆతనికొక లెక్కా? అగిపడ్వగ్నమహాగ్ని కీలలను శాంతాంభోధిచే చల్లార్చి గాజ్జ్వర[illegible]

కిచ్చి, నిశ్చలతపస్సంపద్విశేషార్థివై హరునో, శ్రీహరినో, సరోజభవునో, ధ్యానించి లోకభీకరవృత్తి త్యజింపుము. ఓలంకాధిపా! అహంకారంబువలదుసుమా. ధీరోదాత్తుడవు ఆత్మశత్రువుల భక్తిజ్ఞానవైరాగ్యములచే సంహరింపు మిప్పు డైనా వ్యామోహమును బాసి కాంతారవాసమొనర్చి సజ్జన మునీంద్రస్నేహలాభమున శ్రీరాముండనగ నెవ్వరో, రణో ద్రేకంబువదలి, యెరుగుమా, నాథా యనెను. ఈరణంబేల? పరసతులగూడి భోగింపవాంఛ లేల? ఇరువురముగూడి వనం బున కేగుదము, వార్ధకము సార్థకమగుమనకు ప్రాణనాథా యనెను. మించిన భోగకాంక్ష విరమింపుము. ఇది వేళ, యిది అవేళ యనక దర్పించి విలాసముతో యనుభవించితివెల్ల సుఖంబులను. అఖిలవీరుల జయించితివి. నీకెట్టికొరంతా లేదు. రాజ్యలక్ష్మి సుతునకిచ్చి మోక్షలక్ష్మికై తపింపుము. ఊరుపొమ్మనుచుండెను కాడు రమ్మనుచుండెను. కాలుండు కబళింప కాచియుండెను. వార్ధక్యమందు దివ్యతీర్థంబులకు పోక తుచ్ఛసౌఖ్యములకు దొడరదగునా? భోగంబులకు ఆశించి రోగములచేకృశించు, వ్యర్థజీవికి పరమార్థముండునా? ప్రజలనుస్వాధించి బాధించు భూనాథుడెప్పుడైనా చావకుం డునా? కాలముగడచెను. కాటికికాళ్లుచాచుకొనియున్నావు. అక్కటా! ఇట్లువర్తింపనర్హమా? ప్రాణనాథా! అరణ్యవాస మునకు పోదముర మ్మ. ఈరణము హానికి కారణము. గాన విరమించుము ఇట్టి తుచ్ఛపుప్రవర్తన భావ్యమా? జానకిని

రామునికిచ్చిరమ్మా. సజ్జనులు నిన్ను నుతింతురు. రాఘవుండు అచ్యుతుడు అవ్యయుడు. యదార్థమెరుంగక నాకు ఘోర వైధవ్యమును గూర్తువా? ఓయసురధర్మవిధాయకా! ప్రాణ నాయకా యని నుడివెను. ద్రోహము మేరమీరెను ప్రజను దు్రింప దుర్దాహము హెచ్చెను. క్రూరరాజులకెట్టి యధర్మ మన్నా సందేహములేదు. ఈదేహము శాశ్వతమా? ఈ శస్త్రములేల? యుద్ధసన్నాహములేల? సంతతమూ న్యాయ పథంబున రాజు ప్రవర్తింపవలయుగదా? యుద్ధము క్షేమము కాదు, క్షామహేతువు పలువురూ ఒక్కనికోడి పారవచ్చును. పలువురు ఒక్కనిబట్టి పరిభవింపవచ్చును లేక చావవచ్చును. శస్త్రాస్త్రసంచయముగూర్ప విత్తంబు హెచ్చుగా వెచ్చింప వచ్చును. వీరవిహారమని పెద్దపేరుబెట్టి కోటిజీవులనైనా కొల్లవచ్చును. జయము నిశ్చయముకాదు సందియంబే, పతి గతికి సతినేడ్వ, సుతులుగుంద క్లేశమున దేశమంతా నాశ మొంద ఏటికీగోల. బుద్ధిమంతులకు ఎవ్వనిమహిమ సృష్టించి పాలించి, సంవర్తవేళను సంహరించునో ఎవ్వని దర్శించుటకు యెల్లవేళలా మానివర్యులు మార్గాన్వేషణచేయుచుందురో, ఎవ్వనిసేవింప నృపులు విరాగులై నెగడుచుందురో ఎవ్వని నామంబు సద్భక్తులు పతితపావనంబనినెంతురో, అట్టి మహాత్ముండు ప్రణతార్తిహరుండై, పృథ్వినిబ్రోచు పర మాత్ముడై లంక కేతెంచెను. ఓయసురనాథా! నీవింక శంక విడచి ఆతని భజింపుము యనెను. ఓమహీకాంతా! ఎంతటి

భాగ్యవంతుడవో, యెంతటి పుణ్యాత్ముండవో నిన్నుజూడగా ఆజగద్గురుండు శ్రీకాంతుండు రామచంద్రుడిచటికే తెంచెను. ఇట్టి శుభసమయము మీకు తిరిగి లభింపదు. గాన పంతమును విడచి మ్రొక్కులిడి వాని పాదపద్మముల భజింపుమిప్పుడే యనెను. నింపుముకూర్మి పాడిగమనింపుము మూర్ఖమువిడచి నామాట మన్నింపుము. సాధుసజ్జనపద్ధతి గణింపుము, రామమూర్తిని దర్శింపుము, భోగేచ్ఛ నిరశింపుము. మోక్షలక్ష్మి నాశింపుము, కాననమున నశింపుము, నీకుశుభములుచేకూరు ననెను. నిన్ను తలదన్ను శూరవరులను బారిగొన్నవీరుండు నిన్నువధింపక వెడలడు. జనకపుత్రిని కొనిపోవక విడువడు. రాక్షసవరేణ్యా! యిది తథ్యముసుమా. నీయంతనీవే పృథ్వీతనూజను వేగమే శ్రీరామునకిచ్చి రమ్ము. సంగ్రామము మాటే తలంపకుము. మాటదక్కించుకొనుము. నా మాట వినుము; అసురనాథా! నాముద్దుచెల్లింపుముయనెను. అజ్ఞాన నరకమునకు ద్వారము యశంబునకు దుస్తరముకాదు. అరివర్గసన్నిహితము యగు పరకాంతాపవిత్రచౌర్యము, మిక్కుటమైనపాపము సందేహమేలేదు. ఓసురనరవైరీ! పరకాంతా కనకంబుల కాశించునట్టి యవసిధవుడు ధరలో సన్నగిల్లి నరకంబున గూలుసుమా! సంచితంబైన సుకృతము కృశించును. ఆయువు నశించును. ఐశ్వర్యమంతరించును. పాపము రహించును. నరకము నాపరించును. పరసతీగమనము తగదు, తగదు, దనుజనాథా! అన్యుల లక్ష్మిని అపహరించవచ్చును

గాక అనుభవించుట కష్టము. చిక్కిననేమి, తానుదక్కించు
కొనలేనితరి తిరిగి వారికొసంగుటుచితము. అట్లొసంగనిలోభి
యసురరాజు ఊర్ధ్వగతికిచెడును. తథ్యముగను కాగా అఖిల
లోకములందు ఖ్యాతిని గోల్పోవును. యశంబునకు మించిన
హానిలేదు. గాన బుద్ధిమంతుడవయి, పృథ్వీపుత్రిని దాశరధికి
నిచ్చి వానిమైత్రి జేకొమ్ము. దనుజనాథుడు ధర్మపరుండని
ప్రఖ్యాతి తెచ్చుకొనుము. నామాటవిని మాట దక్కించు
కొనుము. ఏమహాత్ముని పదాబ్జంబులు సద్వివేకులు దైవ
మనుచూ ప్రార్థించుచుందురో వానిని ఖలులున్నూ నమస్క
రింతురు. నీవు గర్వించి దోర్బలమునుజూపి వానివధింప నెంచి
తివి. నీప్రారబ్ధమెట్లున్నదో తెలియకున్నది. పలుకనేర్చినది
మొదలు కలనైనా యనృతమాడని సత్యవ్రతుండు కత్తిబూని
నది మొదలు ఖలులనైనా కోరిసంహరించని యహింసాపరుండు
ఆగర్భశత్రువునైనా శరణుగోరిన చంపక విడచిన సజ్జనుండు
రక్షింపమని ప్రార్థించుభక్తుని పాలించు భక్తవత్సలుండు
యావనాంకురమారిగా అన్యసతుల తేరిజూడని ఏకపత్నీ
వ్రతుండు, కోపమననెట్టిదో యెఱుగని లోకోపకారి; ఆ
రాముండు గుణాభిరాముడు సుమా రాక్షసేంద్రా యనెను.
పట్టిన మూర్ఖపుపట్టువిడచి యథార్థముబల్కినట్టి నన్నుతిట్టక
యుద్ధము దలబెట్టక ధర్మమార్గమున జరింపుమా, దనుజసం
తతి, భువినినిల్పునా, ఆయుధముల త్యజింపుమా, మదీయ
గళ మంగళసూత్రము ద్రెంపబోకుమా, యనిట యసురనాథా!

నీమంత్రులస్వతంత్రులు, విత్తపరతంత్రులు, నిర్భీతితో, నిక్కమును నీతోను పలుకనేరరు. నీకువెరచి యిచ్చకములే పలుకుచుందురు. బుద్ధిహీనుండవై నీవు వారల మెచ్చుచుందువు. ఇలగలబుద్ధిమంతులు మునీంద్రులు మెచ్చుకొనగా శ్రీరాముని గొల్వుము. సర్వదానవులగోత్రములూ, నాపవిత్రసూత్రమూ, నిలుపుము. భోగకాంక్ష నీచాతినీచమని, దలంపుము. దుష్టమంత్రులసలహాల వినకుము. సమస్తరాజ్యమూ తనూజునకిమ్ము. యోగ్యమగురీతిని వెంటనే వైరాగ్యము గైకొనుము. ఓదనుజనాథా! నాసౌభాగ్యమును నిలుపుము. సంపదలూ, సౌభాగ్యములూ, ఆరోగ్యములూ, అశాశ్వతములని వినలేదా? ఓప్రాణనాథా యని సంబోధించి, చుబుకమునుబట్టి నన్ను మన్నించి, సన్మార్గంబునచనుమనుచూ, మతిమాలి బ్రతిమాలి ఆదనుజరాణి. యేడ్చి బాష్పములవిడచి పాదములపైని వ్రాలెను.

## —॥ రావణుడు మండోదరి నోదార్చుట ॥—

అంత మండోదరింజూచి, అసురవిభుడు పకపకనవ్వి, మీసములదువ్వి, ఓలేమా! నీకు భయమెందుకనిచెప్పి, లేవనెత్తి, కౌగిటంజేర్చి యిట్లని వచించెను. ఔనౌను, మంచిదానవు, ఓయబలా! సుబలాఢ్యశిరోవతంసా! రాఘవుండెవడో, యెరింగెదనుగాక! సరోరుహాసంభవుండో, మాధవుడో, బలదర్పితదానవసేన తాకువేళ, విశదమగును. ఒక్కించుక కలతనువిడచి, ధైర్యముగానుండుమాయని, శాంతింపజేసెను.

ఓ నెలతా! నీవన్నదంతయూ నిక్కువమే, ఉన్నదా నితోన్నృపుడు, సంతృప్తి పొందడేని ఎన్నడయినా వృద్ధిపొంద గలడా? ఇంతేల, నిశ్చయము జెప్పెదవినుము, ఆతడు దేవుం డేయైనచో, నేనతనిచేతమడసి, మోక్షసామ్రాజ్యలక్ష్మిని తప్పకసాధింతును. అతడు సామాన్యమానవుండే యైనచో నేనతనినిజంపి జనకజనుగొందును. ఓ బేలా! కుందనేల? నే నెందరిసతులనో చెరచియుంటిని. రాఘవుడు నిజముగా దేవుడే అయినచో, నాడు రాకుండునా? ఓయిందువదనా, ఇపుడు తనయిల్లాలినిగైకొంటినని, గినిసి, యేతెంచినాడు. నీవు యేమందువు చెపుమా? వాలితో కాపురము జేసి, పుత్రుని గన్న నిన్నువరించి నేనుకీడునుపొందితినా? పరకీయులు నాకు స్వకీయులైరిగా. ఆనాడు, పరసతులగూడినదోసంబని వచింపనైతివిగా! ఓకృశోదరీ! నేను, నీతులుబాగా యెఱు గుదును. ఎందుకాలాగున పెక్కులాడెదవో భారతాదుల గెలచినబల్లిదుడనిః నన్ను జంకింపకుమా, ఓసన్నుతాంగీ, శునకమొకవేళ, సింహమునెదిరించవచ్చును. అంతమాత్రా న, శునకము అధికమగునా? భాగ్యముల నేవగించి వార్ధక్య మని, వైరాగ్యమనియెంచి, సామ్రాజ్యవైభవములు ననుభ వింపకవిడుతునా? ఓయంబుజాక్షీ, ప్రాణమున్నంతవరకు నే ననుభవింపకమానను. కామవాంఛకు లొంగి, కపటమున, తరుణిని తెచ్చితిని, ఆపని తప్పో, ఒప్పో బరీక్షిం చుటకు కాలమతిక్రమించెను. ఇప్పుడు శత్రువేతెంచి,

యుద్ధసన్నద్ధుడయి వేచియుండ, నేను జంకదగునా? ఓశీత
కరాననా, నేనొకమాటజెప్పెదనువినుము, మనుష్యమాత్రుని
రాముని, నేతప్పక వధింతును. కాలుండే నాశరంబుల దప్పిం
చుకొనజాలడు. మరెవ్వడైనా నన్నుయెదర్చగలడా? గాన,
నావిరోధుని మ్రొక్కకు, ముప్పువాటిల్లునని జంకకు; ఆదిన
నావంశజులను యెవ్వండు సంహరించెనో, ఆదయితుండే
రాముండనిచెప్పుదురు. అయ్యది నిక్కంబైనచో, నేను కా
దనువాడను కాను. ధనువును గైకొనియేగెదను. ఓరమణీ
మణీ, నావంశమర్యాద నతిక్రమించు, కలుషాత్ముడననుకొం
టివా? సోమకాసురుని చోరుండని వచించి, జలధిలోచొచ్చి
సంహరించెను. బ్రహ్మాండంబంతయూ, ఉద్భవించెదనని,
మాహిరణ్యాక్షుని మదమడంచెను. భక్తవత్సలుడన్న ప్రఖ్యా
తినార్జింప, కాంచనకశిపుని కసిమసంగెను. సురబృందమం
దారుండనటంచు, వంచించి బలిచక్రవర్తినణచ్చెను. మాకా
మాధవుండు, అగర్భశత్రువుండు అతడే శ్రీరాముడై భువిననవ
తరించి,నాలంక కేతెంచినపుడు బింకముడిగి పిరికిపందనౌదునా?
పొడువకవిడుతునా? ముల్లోకంబులగల వీరవరేణ్యులెల్లరనుదం
డాడినవానినిజలధిదుర్గనుగల దుర్గవేష్టితమహాసామ్రాజ్యధారే
యుని, బాణకృపాణజీవనుని, జగద్విద్రావణుని, రావణుని,
మర్త్యమాత్రుడు, హయగ్రీవుండు కాకుండిన నన్నుజయింప
గలడా? ఓసుందరాంగీ, బెగ్గలి, బెంగచేబెదరి, వేదురుపొంద
కుమా యని కాదగ్గదికాకమానదని, వచించి తాల్మింబూను

మంచూ, తాదిగ్గునలేచి, యారావణుండు త్వరగా కొలువు కూటమునకేగి, తనూజులను, వీరులనుగాంచి నిట్లనియెను. స్వర్ణాంబాదిగాగల, నుత్తమలోహములను, నవరత్నములను, ఉన్నతాంగనలను, జనపాలుండు గ్రహింపవచ్చుననిన, ధర్మ విరుద్ధంబగునా? ఈదనుజాధీశుడు, భూజాతనుగొనిన దోష మూ? తర్కించి యోచింపుడు. మనసామ్రాజ్యము గైకొనుటకై యీమనుజుండెవ్వడో యేగుదెంచెను. అటవికుడు రొుకండు, వానరులగొని దైత్యులు బలహీనులనియెంచి, ఆగ్రహించి, దండెత్తుటకు తగుదుననియెంచి అక్రమముగా దర్పుండయి యేతెంచెననెను.

—♦ రావణుడు దానవవీరుల నుత్సహించుట ♦—

రాజలాంఛనహీనుండై, నేను రాజుననుచూ యుద్ధమెరిగినయోధులనుచూ వానరులగూడి మానవుండేతెంచెను. ఓదానవనాథులారా! వసుధలో మీరిపుడు మీప్రతిష్ఠను నిలుపుడనెను. "చంకదుడ్డుబూని శరణార్థి" యన్నటుల ముని వేషమూని ధనువుగొనియెను. మనుజుడెవండో వచ్చి దనుజ వర్యుని జయింపనెంచెను. (మేకపోతువచ్చి పులిని నెదిర్చి నట్లున్నది) అనవిని వసురాధిపాయని, మంత్రిలు దానుల మనిపలికి, నీయానతినే దలదాల్చి వచించిన దదియెట్టికార్యమైనా, వెంటనే చేయకతప్పదని తప్పో, ఒప్పో; నెమ్మనంబున నిర్ణయించుకొని మాకానతిచ్చిన తక్షణమే చని, మావిధి మేమొనరింతుము యనిరి.ఓప్రభువర్యా, మేము నీసేవకులము

నీచిత్తంబరసి, కార్యమొనర్తుము, అదియే మాకుధర్మము. అనగా తక్కినఉద్యోగులు విని, మంత్రివర్యుల పలుకులకు ఔననిరి. వానరులతోడ నేతెంచెను. ఆమానవుండు, ఆనర వానరులుకలిసి దానవుల కొక్కకబళంబునరారు. ఓదానవ ప్రభో! యుద్ధమనిన భయపడగ నేల? అనుచూ దానవులు అసురపతితో ధైర్యముగ పలికినంతనే ప్రశస్తదానవుండగు ప్రహస్తుండులేచి, తండ్రితో నిర్భయముగా నిట్లనియెను.

—: రావణునికి ప్రహస్తుని సదుపదేశము :—

ఓ జనకా! మీరుపల్కిన ప్రగల్భములకు విశ్వసించి, సమరాగ్నిలోబడ జనకు, కారణములేని కలహంబు పూనకు వలదు. మంచిచెడ్డలు మది నిర్ణయించుకొనుమనెను, నిక్కమెరింగిన ధరణీపతి కెందుహాసంగుహాని నీమంత్రులు భీతచిత్తులై యదార్థము బలుకజాలరు. ఆమహాబలశాలి రాముని నీవెటుల జయించగల్గుదువు, అనిలాత్మజుని ఒక్కని పట్టగలిగిరా! గోపురంబుల మేడల గూల్చినాడు, నిల్చి మందిరముల గాల్చినాడు వీరలంతా యేమైరి. కపివరుని పొంక మణంప జాలిరా? సాహసించి అరికట్టగలిగిరా? గంధవహాజుండు రాజమార్గమున నిలచి, మగతనంబుగలదేని రండని మల్లచరచి, భీరమేపారబిలచినపుడు, వెరచి పారిరి మనదైత్యవీరులు. అక్షయకుమారుని వధించి యనిలసుతుడు చెలరేగెను. అక్కటా, ఒక్కదైత్యుడయినా వాని నెదిరింప జాలెనా? వీరలుసచివులా నీకు? ఇచ్చకములాడి నీమెప్పులగొనెడు నీచాత్ములు; మంత్రు

లని మంతనములాడి మాసిపోక, అరయగా మనవారే మన
వైరులు. ఉచితానుచితంబుల దలంపరు, ఆలినైనా నర్పిం
తురు, తల్లినైనా పరిభవింతురు. విత్తమొసంగిన పాపపుణ్యం
బులు నొకింతయైనా ఎంచరు. ఎంతటి నీచకార్యములైనా,
రాజసేవకులు వెనుదీయక చేతురు. రాజనీతినెరిగిన రాజ
వరుడు, తనసేవకులను నమ్మరాదు. ఉదరనిమిత్త మెంతేని
హీనులగుచూ గౌరవము వదలి కుటిలమతులయి యుందురు.
ప్రజలమేల్కొల్పి రాజ్యలోపాలదెల్పి నృపునివంచించి, ధన
మపహరించి, శాంతియనెడి దివ్యపుష్పవనమునకు యీరాజ
సేవకులు పావకులు సుమా, అధిపునిచిత్తమూ, విత్తమూ
నపహరించి, జనుల మెప్పులబడియు, ఘనులమని నెగడు
చుందు రీదానవులు. వేశ్యలకున్నూ వీరలకున్నూ భేదమే
మియూ లేదు, ప్రజకూ, రేనికీ మధ్య వైరమునుగూర్చి ధనాభి
లాషచే గొప్పమైత్రిని జూచుచూ తమ రేనికి విజయము
చేకూరునగాకయని సేవకులు కపటమతులై పల్కుచుందురు.
నీతిపరుండగు భూపతి నిజమునుగ్రహించి సంచరింపవల
యును. రాజసేవకులకు రాజభక్తిలేదు. వారిని నమ్మిన
ప్రభువు నశించును. కుక్కతోకనుబట్టి గోదావరీదువాని
చందమేయగును. అందుచేత నేకదా ఆర్యమతానుసరణిని
గాయకుడు, గ్రామణి, విటీనాయకుండు, స్త్రీద్రవిణి జీవ
కుండు, రాజసేవకుండు, పంక్తిబాహ్యులు అయిరి. ఓతండ్రీ!
ఆరఘురాముండు సనకసనందనాది మునిసన్నుతుండు, సురా

తులజయించ, శౌరి ధరిత్రిని బుట్టెనేమో! కాదనకుండా విరోధమును పొందక యాపదలోపడక వైరికి జనకజనిచ్చిన చో మనకన్నివిధాలా శుభముచేకూరును. పరకాంతా కనకాపహారము, అతిపాపంబనేధర్మములో నెరుగక పృథ్వీసుతను గొనితెస్తివా? రాముండు మానవుండై భార్యనువిసర్జించి, సంగరయత్నము త్యజించుననుకొంటివా? కర్తవ్యము మదినూహించి చేయుము. రాఘవుడు బలహీనుడో, బలవంతుడో తలపోయగా బలహీనునిభార్యను బలవంతుడు బలిమిచే పాలించుటయైనా భవ్యంబా? ప్రాణికోటులబాధించుట, పరసతులను బాధించుట పరధనకాంక్షచే నానాగతుల శోధించుట అల్పులతో విరోధించుట పాడియగునా? చెప్పుమా? నేచెప్పితినని కినుకచే నీనయనంబులు జేవురింపగా తప్పులెంచి నన్నుతన్నిన తన్నుము. ఓయజ్ఞా! నేను సహింతును. రణంబునందు బలాఢ్యులు మెచ్చునట్లు వైరుల గుప్పలుకుప్పలుగా వధించి హర్షవారిధిని తేలెదరు, నమ్ముమని పలికెను. సమరమొనరింపజంకి, యిట్లు పల్కుచుంటినని అలతిగా దలపవద్దు. నీయానతి తలదాల్చి నిమిషములో వైరులనువధించి స్వర్గమును జూరగొందును, రాయబారిని తోడిచ్చి రాఘవునకు సతిని నర్పింపుము. అంతతో శాంతించి ఆతడేగిన కడులెస్స. అటుగాక అలిగి చెలగినచో మనము ఆతనితో పోరాడవచ్చును.

—♦ ప్రహస్తుని రావణుడు దూషించుట ♦—

ఆమాటలువిని సుతునిపై కోపించి రాక్షసరాజు, ఒడలు కంపింప గర్జించి తిట్టుచూ నిట్లనియెను, కులశివన

మందు గంజాయిమొక్కవలెను, దనుజవంశమున బుట్టితివి తనయా! నీకీనీతి యెవరు బోధించిరి? తండ్రినే దండింప తల పెట్టితివా? నోరుమూయుము, హారుస నోరుకొలది కారు లను ప్రేలుచుంటివి. నీకు గౌరవంబా? తప్పొప్పులను అర యుటకు నీపాటిబుద్ధి మాకు లేకపోయెనా? కుమారా; నీవు నాకు దనూజుడవయియుండీ దనుజునివలెబలుకక యిట్లు భాషించుట నీకు తగునా? బాలుండవయి, పౌరుషునివలెనూ, గొప్పపండితునివలెనూ కొలువునందు పెద్దలుండగా పెక్కు మాటలాడుచున్నావు. భళిరా! సన్నుతింపదగు ప్రాజ్ఞుడ వయితివి. రాజసేవకులు పలువలటంచు బల్కుచుంటివి. బల వంతునిపోలిక యుద్ధమన్న భీతిల్లనని పల్కుచుంటివి. రాజసభాం తరమున వెనుదీయక వైరులను బాగడుపుత్రుడు శత్రువుగాక మిత్రుడా? వినుడు, రాముండు ఘనుడనుచూ వినుతించువారు లెవరైనా, శిక్షకుపాత్రులనుచూ పౌరులెరుంగునట్లు చాటింప వలయును. అనిన ప్రహస్తుడు లేచి యిట్లు వచించెనెలమి.

## —— ప్రహస్తుని ప్రత్యుత్తరము ——

ఓ దైత్యకులావతంసా! రాముండుసత్యపరాక్రముండు, అసాధ్యుడు, అవధ్యుడు, నిత్యుడు వేదవేద్యుడు అవనిధర్మం బు బాదుకొల్ప అసత్యకులాబ్ధిచంద్రుడయి తేజరిల్లెను, గాన మతిదప్పిచరింపకు, అధోగతి పాలగుదువు. సత్యమెరుగనిసభ ఒక రాజసభయగునా? ఓ దనుజరాజా! రాముడెవ్వడో రణ మునం దెరుగుటకు తప్పుదిద్దుకొన తెలుపియుండదపుడు అని వచించి సభ బాసి నాతడు చనియెను.సిద్ధముగా యుద్ధమునకు

తయారగుమని, యెల్లెడల చాటింపుడని వచించి, రావణుండు వెంటనే అంతఃపురంబునకు జనెను పదిశిరంబులుగల దండి వాగని నెవ్వడోడింపగలడని నవ్వుకొనుచూ అంతఃపురమున ప్రియరాంద్రు సంతసింప, నాటపాటల, తనివోవ నలరుచుండెను. గరుడ గంధర్వ కిన్నెర సుర నరాదులెల్లరూ పాట పాడి, యాటలాడంగ నెంతయో నలరుచుండె. నా దేవేంద్రుని మాడ్కి, రావణుండు అమరవిభుండైన ఇంద్రునికైనా, ఆది విష్ణునివద్ద భయముకలదుగాని, రావణునకేవిధమైన భయము లేక, దిట్టయై, మహావైభవముగా నుండెను.

## లంకాతీరమున శ్రీరాముడు తన భక్తసైన్యముతో
## —• ప్రసంగించుట •—

వాడైన ధనుర్బాణములబూని వీరులచుట్టూనిలచి చూచుచుండ, కరముల జోడించి, దనుజేశ్వరుడు మంతనములాడ (విభీషణుడు) చలిముఖ, జాంబవత్ప్రముఖ వీరు లదృష్టవంతులమని పదాబ్జములుగొలువ అనిలాత్మజుడు అంగదుడు భక్తితో నాజ్ఞకై ఉభయపార్శ్వములందు నొరిగి నిలువ, శరధిదీపింప, ధనువుహస్తమునగ్రాల, సౌమిత్రి వీరాసనమున దనర, శిరము సుగ్రీవు తొడమీద జెలువొసంగ, సువేలాచలమందు శ్రీరాము డలరెను:—

స్నేహితుని విశ్వసింపవలెనని తన తలను సూర్యనందనునకొసగెను. ఆగర్భరిపునైనా ఆదరింతునని, దనుజనాయకుని మంతనముగొనియెను. ఎటకైనా మీతో వత్తుమన్న

భక్తులకు, తనపదాబ్జముల నొసగెను. ధర్మద్వేషుల దండింపు మన్నట్లు తమ్ముండైన లక్ష్మణునకు ధర్మువొసగెను. సుర నరులు ప్రస్తుతించగా, రామచంద్రుడు కరకుటమ్ములు దువ్వుచూ మెరుగుపెట్టెను. ఉదయగిరిగుహాంతరమునసదయ హృదయుడైన రామచంద్రున కంధకారమదగజబృందకంఠీ రవంబు, భావిశుభసూచకముగ గన్పట్టెను. మదపుటేనుగు యొక్క-కుంభమును సింహము పగల్చగా రాలిన మంచిముత్య ములురీతిగా దారకులు రహించగా, భావిశుభంబు కన్పడు చుండెను. యామినియనుకామిని, సామజముక్తాఫలములు దాల్చి, తత్సీమనురాజిల్లగా, సుధాధాముండు విబుధసంచ యము సంతసింప, రహించెను, అదిగో, కంటిరా చంద్రుని యందుమచ్చ, ఓయాప్తులారా! ఆమచ్చయెట్టిదో మీకు తెలిసినట్లుగా జెప్పవచ్చుననగా, అర్కజుండు రామునితో నిట్లనియెను. ప్రకాశమానమైనచంద్రునియందుగల మచ్చను జూచి, విబుధులు పలువిధంబుల వర్ణింతురు. ఆమచ్చ నేల యను అద్దమందు, భూచ్ఛాయగా ప్రతిఫలించును. అనినవిని వాలిసుతు డిట్లనియెను. తనజనకుండౌ వాలికికలిగినభంగ మునుదలంచి, దుఃఖంపగా అంకముగా గాంచెననెను. వేరొం డువానరుండులేచి, అంగదుని కల్లమాటలకేమిగాని, నేను నిక్క-మువచింతునని, కట్టా! కోపమున రాహువుకొట్టినంత చంద్రునకు తట్టుదేరి, మచ్చయయ్యెననెను. అనిన దరహాస మొనర్చి విభీషణుడు కరంబులజోడించి, ఇట్లనియెను, దేవా!

నీవెఱుంగనిభావంబెంద్రైనాగలదా? అయినా, నాభావంబు కూడా, యెరిగింతును వినుము యనెను.

కపటవేషియై, కాషాయకాంతిని దాల్చెను. తమ్మ్రలకు కీడువాటించెను. సకలసత్సంతతి నణంచెను. గాన, వీడు రేద్రిమ్మరియై జడుండయ్యెను. ధీవటుండు కానేరడనెను. అనిన హనుమలేచి, నవ్వి, సర్వజ్ఞా చూడామణి ప్రసిద్ధిగన్న క్రొన్నెల దూషింపతగునాయనుచూ రఘూద్వహునిజూచి, యిట్లువచించెను. ఓ శ్రీరామచంద్రా! చంద్రు డెవ్వడు? ఆతండు నీపదాంభోజభక్తుండు. సతతమూ నిక్కముగా, నిన్నె స్మరింపంగ స్వాంతముననుు నీరూపుచిత్రితంబాయె ననెను. ఇట్లనిలాత్మజుండు దరహాసమొనర్పగా రాముండునవ్వి యిట్లనియెను, తనతోసహా అంబుధిని హాలాహలంబు పుట్టిన దంచూ కూర్మిదాభరింపనది మచ్చవలెగన్పట్టెను. కానిచో, అనిశమూ విక్రమించి విప్రయోగులను, అమృతాంశుడు వంచునా? అని విభీషణుని వీక్షించి ఓదనుజనాథా! ఆదక్షిణ దిక్కుజూడుము. మేఘములు విజృంభించి గర్జించుట విన బడుచున్నది. ఇప్పుడు వర్షించునా, యేమొచెప్పుమా యనిన శుభంబలర లంకాపురమధ్యశిఖరస్థమండపభాగము అంబరము గాగ, తనసిరస్సులపైనున్న ఛత్రపంక్తి, మేఘపంక్తిగాగ, తైతకధిమ్మని యాడుమెలతలపై, కాంతిమెరుపుగాగ, చిత్తముద్రేకింపజేయు తాళమృదంగ గంభీరనాదములు గర్జనలుగాగ రావణుండు భోగములనుభవించుచూ మురిసి,

యానందాబ్ధిని తేలుచూ, ప్రక్కబల్లెమై వైరిలంకనున్ననూ,
స్వప్నమందైనా భయముజెందకయుండెను, యనిన-

—♦ శ్రీ రాముని ప్రతాపము ♦—

శ్రీరాముండాగ్రహించి లేచి వానిదురభిమానమును మాన్పవలెననుచూ తమ్ముడాయనుచూ, వడిగాధనువుతీసిదిశలు కంపించునట్లుశరమును సంధించివిడచెను రామునిదివ్యబాణము అమోఘముగా, రావణుని కిరీటములను ఛత్రములనుద్రుంచి మండోదరియొక్క కర్ణభూషణముల వజ్రములను నేలకు రాల్చివేసెను. ఇట్లు రాఘవుని ప్రతిభచెలంగి రావణుని సభలో గగ్గోలుసంభవింపజేయగా యెల్లరూ బెదరి, చేదరి, వెరచి, వెన్నిచ్చి, వివిధగతుల పారిపోయిరి. అద్దిరా, అయ్యో యిదేమివింత యాపదసంభవించెరా, యనుచూ మార్ధంగికులు, అడవిపారిపోగా ఉల్లములుక్రుంగ కాళ్లుతల్లడిల్లగ, నాట్యకత్తెలు, వారివెంటబడగా బ్రతికియుండిన బలుసాకుదిని మనవచ్చునని ఉద్యోగులు అదిరి పారగా సరససంగీతము విరసమై తుదకిట్లు విషమించెనని విటులుబెగ్గడిల్లగా భళీ, బాగాయున్నదిరా యనుచూ భటులు దీపంబులార్పి పిక్కబలముజూప, రావణుండు తెల్లబోయి, దిగ్భ్రమజెంది నలుగడలు పరికించి, తలలూచి, నిశ్చేష్టుండై నిలచెను. తాళములు మృదంగములు, సన్నగిల్లగా మేళముబాసి నర్తకులు భయంబునొంది పంచబంగాళముగాగ రావణునిజూచి, రాక్షసకులమునకు కాలమాసన్నమైనదంచు, మండోదరి యెంతయోవిల

పించెను. నీవైధవ్యమును నేహరింతునని దెలుపుచుంటివి. గాని శ్రీరాముడాగ్రహించి, తనకోలచే నాకర్ణభూషణము లను నేలరాల్చెను. ఓనాథా! చూడుముయని మనకింక, కీడుమూడకతప్పదు. అతనిపాదాబ్జములగొల్చి యిహపరసౌ ఖ్యంబులు బడయవచ్చును, గ్లానియును, హానియును లేనిగతి వచింతును. శ్రీరామచంద్రుని శేవింపుము.

మండోదరి శ్రీరామమహిమను రావణునికి
—దెల్పి త్తి కి దెచ్చుట—

ఓ దనుజనాయకా! బ్రహ్మనుసృష్టించిన పరమాత్ముడు మానవుండనుకొంటివా? ఆజగన్నాటకసూత్రధారియైనరఘు నందనుడిచ్చటికేగుదెంచెను. నీయాటలికసాగిరావు. ఏనాటి కైనా యపాయము తథ్యము, గాన నామాటవినుము. శ్రీవారిపాదపద్మయుగ్మము, పాతాళలోకము, శిరము బ్రహ్మ లోకము; కేశములు మేఘములు, నేత్రంబులు ఋక్షములు, భూవిలాసము, కాలంబు యశ్వనీసుతులు ఉచ్ఛ్వాసనిశ్వా సములు, వాయువు, అధరబింబంబు, లోభము; ఉదరము, అబ్ధి; వననము, సప్తార్చి; వాక్కు, వేదములు; దశదిశలు, చెవులు; దంతములు, యముడు; బాహువులు, దిక్పాలురు; జిహ్వ; వరుణుడు: ఉద్యమంబు, ఉత్పత్తిలయములు, మాయ మందహాసము, అస్థులు; శైలంబు అఖిలనదులు, నాడులు, ఇవన్నియూ ఎవనికిచెల్లునో, జ్ఞానివయ్యా, నెరుగవా? శివుండు అహంకారము; అబ్జసంభవుండు బుద్ధి; చంద్రుండు

మనస్సు; భువి చరాచరహృదంతరాళము: ఓ రాక్షసరాజా ఇట్టినివాసమెవనిదో ఎరుగుదువు. అయిననూ రాము నెదిరింప నేగుచుంటివి. నాకవాసులకు వ్యాకులముగూర్చినాననుచూ, నరుల కిన్నరుల జయించితివనుచు బల్కుదువు. కాని దైవ మునుమీరి బ్రదుకవశమా? ఓలోకైకవీరా! నీకుమతిపోయి నది. పంతంబువిడువుము. గర్వింపక సీతాకాంతామణిని యిచ్చిరమ్ము. ఓయమరకులాంతకా! నామాటవినుము. ఆతండు నీతుదనుజూచే లయకాలాంతకుడుసుమా. అనిన మండోదరినిజూచి యసురవిభుడు పక్కుననవ్వి యిట్లనియెను. అక్కటా! అబలవని యిప్పుడెరింగితిని. ఓయంబుజాక్షీ! తల్ల డిల్లి భీతిల్లకుము యనెను.

—: రావణుడు తన ప్రతాపమును చెప్పుకొనుట :—

నేను పాతాళమునకు యేగి బలిచక్రవర్తిని ఊరడించి తిని. బ్రహ్మ నాకు వరంబునొసంగియుండెను. దిక్పాలురను తన్ని, తేజంబు చూపితిని, దేవేంద్రుని బంధించితిని. వాయు దేవుని నావద్ద బంటుగా జేసితిని, పావకుండు నావంటవా డయ్యెను. వరుణుని కలయంపి జల్లఘునునిగా యేర్పరిచితిని, తానే నీవనపాలకుండు, పుష్పవంతులు మనయింట సతతమూ తైలహీనదీపంబులై వెలయుచుందురు. ఓ సఖియూ! మండో దరీ, ఖేచరులంతా మనకు అనుచరులై యున్నారు. మనకు ఒదుగేల? నీకేమి కొదువగలదే యనెను. ఓ వనరుహానేత్రా! అన్ృతము, చంచలత్వము, భయము, అపవిత్రత, సాహసము

మోహము, తెలివితక్కువచే కోపము, నిర్దయ, ఇవన్నియూ వనితల సహజలక్షణములని పెద్దలు వచింపగా వింటిని. నీకిప్పు డవన్నియూ ధృవంబుగా పట్టియున్నవి. ఓ మగువా, నన్నెరుంగవా? నానామమంత్రము యమ, దూత, భూత, పిశాచాదులకు భీతావహము. ఓనాతీ! నీకెందుకు భీతి? నాకు కోపమువచ్చినచో భూపాలురకు సంతాపకరము. ఓ యతివా! అజ్ఞానమేటికే? నా తేజము మానవలోక దావానలంబు, ఓ మానినీమణీ! నా ప్రతాపము మధ్యాహ్నమార్తాండ మండలంబు. ఇంతకూ ఓ యబలా! నిరంతరమూ నాభుజపరాక్రమము, విజయదేవత విహరించు శైలంబు నాలావు చేవలు తెలుసుకొనలేక, మాటిమాటికీ భీతిజెందుచుంటివనెను.

నేను చాపమునుబూని కోపించిన సూర్యుండు సంచరించ వెరచును. ఓర్పునువిడచి, నిట్టూర్పువిడిచితినేని గాలి వీవ వెరచును. నాప్రతాపముగాంచి, సప్తార్చి వెలుగవెరచును. నేను ఆనతిచ్చినవరకూ యిందు్రిండు తనశిరంబెత్త వెరచును. శత్రునాశనమైన నాశాసనమునకు అడలి మృదుండైనా గడగడవడకుగాదె. ఓ సరసిజాక్షీ! నరులు, కిన్నరులు, అమరులు, అసురులు, యిత్యాదులు నాకొకలెక్కలోనివారా? యక్షులను, పక్షులుగాజూచి తన్ని రమ్మందువా సన్నుతాంగీ! నరులు, కిన్నరులు, వానరులు, పామరులంచూ వధియించి వత్తునా! పద్మనయనా, సాధ్యులు, సిద్ధులు అసాధ్యులుకదా? వారల సాధింపవలయునా? చంద్రవదనా?

దేవేంద్రుని నిందించి గుందించి బంధించి శిక్షింపవలెనటే? సింహామధ్యా వక్కలువలే ఏడుకొండలు వ్రక్కలొనర్చి సప్తా ర్చివలె అగ్నిగాల్చి పేల్చి, ఇప్పుడే మరలివత్తునా? నాఖ్యా తిని నీవు వినలేదా? ఓనాతీ! ఎందులకిట్లు భీతిబొందవలెననెను. నాబాణాజ్వాలములచే సమస్తవైరులు భస్మీభూతులగుదురు. అపుడు నాప్రతాపము నలుదిక్కులా కీర్తితో వ్యాపించును. ఓ చంద్రాశ్యా యింతేటికి అపుడు నన్ను మనసారా నుతిం చెదవు. నేను రాముని జయింతునంచూ నీవెరిగియూ అతనిని లోకైకవీరుండని నుతించుచుంటివి. నాయశంబు పదునాల్గు భువనములలో కరండమున కర్పూరంబయి గ్రాలగలదు సుమా! ఓనారీ! నీవాక్యములు నారికేళములువలే కఠోర ములుగానున్నవి. కాని సమ్మోదమొసగుచూ రసవంతములై యున్నవి. నీభావము అతినిగూఢమనుచూ వెడలెను. ఊసర క్షేత్రమందు పీయూషమెంత వెదజల్లినా యెటులఫలింపదో, అటులే ఆతలోదరియొక్క ధర్మవాక్యములు రోదకాని పీనుల జొనిపిననూ ప్రయోజనము లేకపోయెను. జలధరుడు, అవని యంతట అమృతరసమును కురిపించిననూ, కరీరము (వెదురు) పుష్పించునా, ఫలించునా! అటులే విరించనుడు, యెంత బోధించిననేమి? వినడు, అసురనాయకుండు నగరమధ్యమం దున్న శైలశిఖరమునగల భవనమునకు యెల్లరు జూచుచుం డగా నెక్కి సారణునిజూచి యిట్లనియెను.

—: రావణునకు వానరసైన్యమును తిలకించుట :—

ఓ సారణా! రిపుమారణా! సామాన్యమానవులను గనిన దానవవీరులకు భయము కలుగునా? అందరికిని వినిపించు నటుల మరల పరిశీలనను హెచ్చరింపుము. అనినసారణుడు యసు రవిభుని యెదుటనిలచి కేలుమోడ్చి శత్రుసేనగల నివేశమును జూపి, ఇతరదానవులాలింప నిట్లనియెను. అసురనాయకా! మనసువేలాద్రిలోనున్న మానవులను వానరులను, వారివారి వైభవములను జూడుడు. మనవైరులు అలతులనుచూ, దలంతు వేని దానవవంశమునకు హానివాటిల్లుట నిశ్చయము. వారు దర్పించి దాడిలో తలదన్ను పోడువరులు. ఒకకోటి వానరు లున్నవారు తోకచుక్కలువలే తోకలుగలవారు అతిబలాఢ్యు లెందరో కలరు. అరులను, లానరులను, ధీవరులను గెలువ గల్గెడువారు సింహము లడలగా గర్జించువారెందరో యున్నారు. సతము గోదావరీజలమును త్రావువారు, తామ్రా ద్రిగుహాలలో దనరువారు విశ్వకర్మకుమారులు, వీరులు, జలముపై శిలలదేలించువారు అంబుతతుల్యరూపములు గల వారు నలనీలులనెడివారు వారలను తిలకింపుడని పలికెను. లక్షతాటిచెట్లుయెత్తున లంఘించి ఒకచేతితో పర్వతముల నందుకొనుచూ రక్తవర్షము రాణింపగా పులిందానదీతీరం బున నున్నవిధానయుండి పుడమిని గడగడ వణికించుచూ, వాలమెత్తి, దిక్కులను పిక్కటించునటులజేయచూ, దశ కోటి వానరుల సేనలంగొను అంగదుడు, బల్లిదుండు, ఈతడు

రామునకూ, యింద్రునకూ ప్రియుండు. మధ్యాహ్నమా
ర్తాండ సఖుండు, ఇతడే సేనాధిపతి, వీనికి యీడైనవాడు
లేడు. ఓ యసురనాథా, అంగదుండు దోర్బలాంగదుడు యని
యెను- శైశవంబున పూర్ణశశిని మ్రింగగాబోయెను. వీడు
బహుచతురుడు, సాహసికుడు. జలతీరంబున సంచరించుచూ
గోమతీజలములు త్రాగువాడు, యుద్ధమునందు మహోవ్యూహ
ములనుపన్ని జయము చేయుచున్నట్టి సమరసింహుడు. అతి
కుశాగ్రబుద్ధిగల ధీమంతుడు, ధీరవరుడు. వెండికొండ సదృ
శుడు, పెద్దజుత్తుగలవాడు, సురలు వినుతించునట్టి వానరవి
భుండు. యీతడే సుగ్రీవుడనెడు వానరరాజు. నాల్గుకోట్లవానర
నాయకులకు ప్రభువు, యమునితోనైనా పోరాడగలవాడు
యీకుముదుండు, అధికబలుండు. ఈమహానీయునిజూడు వెం
తటివాడో మదించిన యేనుగులగుంపును ఒక్కచేతితో నేల
బడద్రోయగల బలాఢ్యుడు. సంగ్రామమందు పాలాక్షున
నైనా కంపింపజేయును. వీనిపేరు ధూమకేతువు. వీడొక
వానరనాయకుడు. వీడు జాంబవంతున కనుంగుతమ్ముడు.
భూమిని పద్మమువలే నొకచేతినియెత్తి విలాసముగా నాడు
కొనును. వీడు నర్మదానదీతీరవాసుడు. వాసికెక్కినవాడు,
నిర్భయుడు, వజ్రకాయుడు, ఈతడొక్కడే ఈకార్యమునకు
చాలు వీడికి జ్యేష్ఠుండయిన బిరుదుమగడు జాంబవంతుడెం
తటివాడో బ్రహ్మతలేందాని, చెప్పజాలను. జాంబవంతుడు
సుగ్రీవుని సచివుడు వానిశిష్యుడు రాముని సేవకుండు, ఇతనితో

బోరుపీరుం డీక్షితిలోలేడు. పలుపలుకు లింకేల రాక్షసేంద్రా! కింకరులు, కేసరులు వీనికి సరిరారు. హరికిసరి నెరసరిజుడీహరి వరుండు. గెలుపుసిరికి తగినవరుడు, అలఘుబలుండు, ఈతడే హన్మంతుడు. అసురేంద్రా! వీనిని యిదివరకేయెరుగుదువు. హాటకపుంజమై మేరువువంటి దేహముగల్గి యేడుకోట్లవానరులు గొల్వగా, వీనితో సరాసరి, బరాబరి పోరొనరింప మేలోప్పటరి, ఈజగంబున మరిపుట్ట డింతటివాడు. దానవనాయకా! యని ఇతడు సంకల్పసిద్ధుడు, అతిబలుండు, పావనుడు వాయుసుతుడు బ్రహ్మచారి, విష్ణుపాదోదకమును గ్రోలు. విబుధవరుడు, నిర్జితయముండు శతసింహగర్జనుండు యనెను. శత సహస్రకుంజరయూధబలుండు, ఉదయభాస్కర మండలవదనుండు, అఖిల వానరపూజితుండు, ఆర్యుడు, పండితుండు, సద్గుణరత్నమండితుండు, వానినేత్రములు బాలభానుబింబ ప్రభాభాసురములు, సంపెంగపూవురంగుగల గొప్పశరీరము గలవాడు, సకలసురలు కొనియాడునట్టివాడు, అమరాదులకు యమదండము వంటివాడు, కాళికాదేవియొక్క కరవాల తుల్యమగు భీకరవాలము గలవాడు, కాలపాశము వంటివాడు, అనిలసుతుడు, అడుగిడిన భూమి గడగడవడకును. ఇతడు కోపించెనేని చుక్కలు తలలోని పువ్వులువలెనే రాలిపోవును. కమలాప్తనిబింబము, కమలాఫలంబని ఎవ్వడు శైశవముననే మ్రింగజనెనో, తనతోడను మారొడ్డనిల్చి; యింద్రునిజయించెనో కడలిని రివ్వుమనిదాటి బింకంబుజూపి మనదైత్యుల

బరిమార్చి వెడలెనో, బాహుబలంబు ప్రకటించి వీరులతో పోరు ధీవరుండెవడో ఆతడు హస్తాంతుడు, అతిశాంతుడు, అరి కృతాంతుడు, మతిమంతుడు, ఆశ్రితతతి నిశాంతుడు, కృపా స్వాంతుడు గాన యివన్నియూ ఆలోచించకుండా పోరాటము పెట్టుకుందువా కీడు వాటిల్లక మానదు. అవయవసత్వ సంపదగల మహామహామాత్యులు, ఆహవమున పేర్గొన్న యసురాంతకులు ఆయువకులను జూడు, నగమహోన్నతగాత్రులు, రక్తనేత్రులు, ఆగవయగవాక్షులను జూచినమాత్రాన కాళ్లు వడంకమానవు దానవేశ్వరా! యనెను. డెబ్బది వేలయేనుగులను ఢీకొనజాలిన వీరశింహులు శౌర్యమున నేర్పుతో పర వీరసైన్యమును ద్రొబ్బి జయేందిరనుగొనెడు దోర్బలశాలురు. అట్టివీరిని యెన్న మనయబ్బతరంబుకాదు. ఓభూవరా! వీరి గురించి తలచినమాత్రాన గుండెలు విచ్చిపోవును. కపి రూపులై, కలుషాత్ములకాల్చి అరినేర్చిన సప్తార్చులేమో, కత్తితో నెత్తినిమొత్తి జొత్తిల్లు నసహాయశూరులేమో, శూలలంబూని కాలాంతకుని గ్లానిబొందించు పురుషులేమో! కార్తికేయునిమించు సమవర్తి మూర్తులేమో! వానరాధిపతి కులాధ్యక్షులై యాహవనిటలాక్షులనెడి గవయగవాక్షుల యభినుతింప యానలువకైన నలవికాదు.

వీరు, తుంగభద్రానదీవారి గ్రోలి, పర్వతగుహావాసులై సింహనాదంబుజేసి, వ్యాఘ్రసింహాదిమృగముల దోలుచుందురు. వనములందు ఓభూవరా! యెడనెడ, నుత్తరపుటెల్లను

జూడు, వీరలగొల్పుచు సైన్యము మిడుతలదండుపోలి, అమేయ గతిని చనుదెంచి, యెల్లెడలా సముద్రమువలె కాన్పించి, చెలరేగుచున్న వీరలను గెలువనగునో, లేదో, దేముడే యెరుగును. సకలవానరోదధిపూర్ణచంద్రసుతుడు, వీనిని పన సుడందురు. వీనినిచూచిన, మనసుభీతిజెందును, వీడుసంవర్త భానునివంటివాడని, ఓప్రభూ! వైరులునుతించగావింటిని. వీడు, సుషేణుడాత్మవిజితేషణుండు,రిపుభీషణుండు,దుష్కృత వనశోషణుండు, సద్గుణభూషణుండు, ఉమాపతిచరణారవింద మధుపానరతుండు, దృఢవ్రతుండు, సన్నుతచరితుండు, ఉదా రుండు ఘనుడు, ఓప్రభూత్తమా, వానిం గనుగొనుము. కుముదసందోహసందేహ మమరజేయు, వీనిదేహమును జూడుడు. తనప్రభువునకుతోడ్పడి, ఆహవమున గెల్పించినం దుకు, యతనివలన కామరూపవరంబునుపొందెనితడు, దర్దు రాద్రిని, వసించు దుర్దముండు, శ్వేత, నీల, పింగళవర్ణవాన రుల సేనకు ప్రభుండీతడు. రెండవవాలి యనంబడును. ఈశుండని, విశ్వేశుండని, యనెదరు. నిక్కమెట్టిదో, సుర థిని ధీశరథిని వరశరధిని,దాశరథిని జూచితివా? దానవనాథా యని శ్రీరమ్యవరుండు, సుమగాత్రుడు, సురారిశత్రుడు, సం సారలతాలవిత్రుడు విశాలనేత్రుడు, విస్తారబలపరితాపుడు, శత్రుచమూవనప్లితిహోత్రుడు, బృందారక మిత్రుడు దశరథప్రియపుత్రుడు ఆపవిత్రుని చూడుము. మదించిన యేనుగుతుండములపోలు, బాహుదండములజూడు

దుష్టులశిక్షింప శిష్టులరక్షింపజాలు అక్షయతూణీరవముల జూడు, రిపుభీకరంబై దంబాసుకంబుకంఠంబుజూడు సుప్రసన్నంబై శోభిల్లు రాకేందుబింబమూముఖమునుజూడు, మునులు వినుతించు కరుణదీపింపగ్రాలు యాకనులజూడు. అవని భారంబువారింప, నవతరించిన ఆదినారాయణుండు, ఆరాముండే, శ్రద్ధాభక్తులజూడు, పర్వతపంక్తులశిఖరములపై వశించువానరకోటులనాథుండునూ, భూమిసుతాధవుండునుయగు రామునిజూచితివా? తాను శ్రీధరుడో, సురశేఖరుడో; నరుడో, యెరుంగుమా, దానవేశ్వరా! అలికాంచితకస్తూరీతిలకము నుదుట దీపింపగా ఇలను ఇనకులతిలకాయని; పెక్కురు కీర్తించునట్టి రామభద్రుండితడేసుమా! దంతితుండంబును బోలు తనబాహుదండములచే నెక్కుబెట్టి, యలికాక్షునివిల్లు విరచిన కోదండరాముడనువాడతడేసుమా. ముక్తికాంతానురక్తులైనభక్తవరులు ఓరవికులాంబుధిసోమా! సంగ్రామభీమా, తారకనామా, కోదండరామా, యనుచూ ప్రార్థింప సంతసించెడు. అలఘుండాతండే; వర్ణమున స్వర్ణమునుబోలి సద్గుణసాంప్రదాయముల రామునిబోలి, అన్నసమీపమున వీరాసనుండై, శోభిల్లెడువాని సౌమిత్రునిజూచితివా? అసురకులతిలకుండని పిలవబడుచూ ముఖమున రాజతిలకంబు,పొందుబరచి, రామునకు వామభాగంబునగ్రాలు నీసోదరుని విభీషణునిజూచినావా?

భాద్రపదమాసములో మేఘసంచయమువలె అఖిల వానరసమూహామువచ్చెను. అద్భుదములకొలదిగావచ్చిరని,

బుద్బుదములని తలపోయకుడు. నేనెరింగినంతవరకు నిర్భయముగాను, నిక్కముగాను చెప్పితిని. చెప్పకపోతినా నాకు పాపము, చెప్పితినా, నీకుకోపము, ఓ తూర్మాతలేంద్రా మన్నింపుమనెను. క్రుద్ధుండగు విభీషణుడు నీగుట్టూమట్టూ చెప్పకుండునా? ఇంక యేమికర్తవ్యమో తెలిసికొనుము యని సారణుండు, విరమించె నాక్షణంబు ఇదేతరియని, ఒకసచివుండు అదవదదొలగింప నిట్లుపలికెను

—( రావణుని సచివుడు ధైర్యముజెప్పుట )—

దోమలు పదికోట్లువచ్చినా, ఓయసుర శ్రేష్ఠా, మదగజంబులకేమిబాధ? రాముండు అమరనుతసమరభీముండగుగాక, మనకేమిభయం "యశోనా, మృత్యుర్వా" యని సంగ్రామంబుగావించుటే అస్మాకాస్యమనుచనెను. శైలములు నావలవలె, సముద్రములో తేలుట, మనుజులు వానరులు కలసి దనుజులపురంబు ముట్టడించుట, చూడగా విపరీతములు మట్టుమీరినట్లున్నవిసుమా యనియెను, అని సదైత్యనాథుడు ఆహా, కడులెస్సగా చెప్పితివోయి. ఔనని. రణకార్యలాలసులై, రాక్షసులు యెనుకొకనజంకుమరా, యని నవ్వుచూ, మెల్లగా లేచినంతనే, యినుండు అపరాబ్ధిగ్రుంకెను. దనుజేశునిపురి చీకట్లుక్రమ్మెను, సప్తపాథోనిధులు సంచలింపగా, ధరణిఘూర్ణిల్లగా, ప్రళయరూపమున దుర్గాదేవి సన్నిధిని సమరదుందుభులు, మ్రోగెను. ప్రాతఃకాలమునే దశముఖుండునులేచి. వానర శ్రేణిని బిల్వబంచి, సభలో కర్త

వ్యంబు తర్కింపగా, జాంబవంతుండు చేదోయి సంధించి ఓసీతానాయకా! తొలుత సామముగా, నుపాయము చింతిం పగా నర్థమగునని సలహానొసంగెను.

— ౭ అంగదుని రాయబారమంపుటకు —

యుద్ధమువలన ప్రమాదములు సంభవించునని పెద్ద లందురు. సామోపాయమొనరింప సత్వరముగా, అంగదుని రాయబారిగా పంపవలయునని విభీషణుడు వచించెను. అనిన విని, యంగదునిగని, యినకులచంద్రుండు వెంటనేవెళ్ళి రాయ బారం జరిపి అంగదం బాహగలదోర్బలాంగదుడవుగనుక కార్యమనుకూలింపజేసి తిరిగిరమ్మనెను. అంగదుడు ప్రణమిల్లి వినయంబున ఓదాశరథీ, భవదీయసేవకుండును రిపునిజేరివెను దీయక సముచితముగాబలికి యిష్టాదేశమునిడివచ్చెదనని శెలవు గైకొని మహోద్ధతిని జనెను. చనిచని రాజమార్గమున సురా రులవేషభాషలను కనివిని, సంతసించి, లేనగవుతో రాజనగరు జొచ్చి. రాజశేఖరుని శౌర్యసమన్వితబలోపేతములజూచి, దనుజభటు లభినందించుచుండ వినెను మున్ను మనపురం బును గాల్చినవానిపగిది నీతడు కన్పడుచున్నాడు. వీడెవ్వడో యని వానినివీక్షించి రాక్షసు లావెంటనే వెరచి, వెన్నిచ్చి పరచిరి వివిధగతుల. అపుడు రావణసుతుండు అంగదుని జూచి భయపడవద్దని దానవులను ఓదార్చి నీవెవ్వడవని దరి జేరి, లంకను దహించిన కోతికి యీతడేమగునోయని యిట్లు నియెను. నీవెవ్వండవు మాపూరి కేలవచ్చితివి? నీకెవ్వరనుమతి

తిచ్చిరి! యనిన నేను రఘురాముని రాయబారిని. కపీశ్వ రులు నన్ను అంగదుడందురు. మీయువ్వకు క్షేమమా? యనిన యాతడు యాగ్రహించుచూ భళిరా! రఘురాము డేపాటివాడనిన అంగదుడునవ్వి రాముండనగ నెవ్వడో నీమేన త్తయెరుగును ఆమెనడగి రమ్మనగా వానికికోపమువచ్చి ఏమిరా నేనెవ్వడనో నెత్తిని కన్నులున్నవా? బాగా ఊహిం చుకో. ధీరునివలే నాయెదుటనిల్చి నిర్భీతితో హుంకరించి కారులు ప్రేలుచుంటివి.

నీవు సేవకుండవుకదా నీకింత గర్వమెందుకురా? పోరా యనిన కపిసోముండు (అంగదుడు) ఉగ్రుడై, దనుజుని ముఖపద్మమందు కరంబునగొట్టి క్షితిపై బడద్రోసిన ఆదను జుడు మూర్ఛిల్లెను తక్కినరక్కసులు నుక్కుదక్కి జెదరి చెదరి, నక్కుచూ బెగ్గడిలిరి. దనుజేంద్రునిజూడ నిద్దేతరుణ మని రాముని మదినిస్మరించి, నిరుపమానబలంబుతో ద్వార పాలకు లడ్డగించినా అపారజవంబుతో ధిక్కరించి యంగ దుడు సభాంతరంబునకు గ్రక్కున యేగెను. ఇరువదిబాహు వులూ, ఎత్తయిన వృక్షశాఖలుగానూ పదితలలూ, పర్వత శిఖరములుగాను, శారీరము లతాపుంజముతోగూడిన మహా వృక్షముగాను, కన్నులు, ముఖములు, నాసికలూ గహ్వార ములుగాను, రావణుడు కాటుకకొండవలె భాసిల్లెను. జంకు జెందక హృదయమందు యదిలము దోపనియ్యక ధృతిమీ రగా ఒక్కుమ్మడి నంగదుండు రావణునిదరికేగి నిలచి, యభి

వాదమనెను. ఇట్లుపలికిన వానరుని వరుసఁజూచి, ఔరా! నీవా హరివర్యున కేమగుదువని యడిగి సురారి కోపముతో నిట్లు పలికెను. కోలిమివలే నీముఖం బెర్రగానున్నది. నీవెవడవురా! దానవులను, మాకులనాయకుడెవ్వఁడో మున్నుగా సిలిబెట్టెను. దగ్గరచుట్టమువలె మాపురిని అడఁకువదక్క చొచ్చితివిరా! యుద్ధవీరునివలె పోరొనర్పగలవసి నెంచి, నిను పంపెనా? అసురనాథపురంబులోగల గుట్టుమట్లుకనుగొన, రాయబారినని పేరుపెట్టుకొని వచ్చినావురా? నిన్నిపుడుచంపిన నిను బ్రోచువాడెవడు? చయ్యన ఓవానరాధమా! పల్కుమురా యనెను.

మును మావాడు దహించివేయగా మిగిలిసభాగాలు మంటపెట్టుటకు వచ్చితివా? నిక్కము చెప్పవేని యిపుడే చంపించెదననిన దానవవిభునిజూచి కన్నులుజేవురింపగా, దేహము కంపింపగా యంగదు డిట్లనియెను. శౌరి! రఘూధ్వహుంఁడు నినుజంపగ వచ్చినాడు. వైరముకుమాను; నాపేరంగదుడు. నీవద్దకు రాయబారిగా వచ్చినాను. నీదారాపుత్రాదులతో, హితులతో సేనాసమేతుండవై పోరుసలిపి జత్తురో, జనకపుత్రిక నిత్తురో నిశ్చయించి చెప్పుమనెను. దాశ్యమణంచి కాశ్యపిని ధర్మమునిల్పగా బుట్టినట్టి శంకరునిచే స్తుతింపబడు నారఘురాముని వనితను దొంగలించిన పదితలలవానిని జూడగవచ్చినాను యనుచూ నయసుమీరిన బ్రాహ్మణుడవు చదువుకొన్న పండితుడవు; సత్పథంబువిడచి

యీవిధాన చెలరేగినావు. ఓదనుజాధిపా! యిదినీకుధర్మమా చెప్పుము. అక్కటా! దిక్కులేని ఒంటరిగానున్న లతాంగిని, జానకిని దొంగలించి యిచ్చటి కేగుదెంచితివి. కాననంబున దొరకినదని సంతసించుచుంటివి. రాఘవుండనబడు సింహ రాజు పాలిసొమ్ము పెనురక్కసి నక్కపోతునుగొనిన అయ్యది మరణింపకయుండునా? నీవును నన్ను కన్నతండ్రియున్న (వాలి) స్నేహితులని నీతి, నియతులు నిన్ను బోధింపవస్తిని, ఓ దానవాధీశ్వరా! సావధానుండవై మనంబు స్థిరముగానిల్పి నామనవిని వినుమనెను. పులస్త్యబ్రహ్మకులంబున మునులు పొగడంగ ముక్తాఫలంబువై జన్మించితివి. భవసరోజాత సంభవుల పూజించి సద్వరముల సాధించితివి. గర్వమేపార సర్వ కార్యములు నిపుణమతితో నీవు నిర్వహించితివి, బృందారకుల వంచించి, ఇంద్రునిజయించి ముల్లోకముల ఖ్యాతిబొందితివి. శాస్త్రములు నాగమములు చదివిన పండితుడవు. ఓ యసురనాథా! నీవిట్లు పాడిదప్పి చరించిన నీకులంబు అంతరించి నామావశిష్టమౌను. అజగదేకమాత, అచలాత్మజ, సీతనుహరించి లంకలో నేరీతి సుఖంపనెంచితివో, రఘూద్వహుడెవ్వ డనుకొంటివి. మానవుడా! ఆతడు అంభోజదళాక్షుడు, ఆతని పొందుగోరి భజింతువేని ఓరావణా! యాతడు అవ్యాజకృపాకటాక్షమున నిన్ను క్షమించును. వెక్కుపలుకులేల పృథ్వీతనూజను త్రాహి త్రాహి యనుచూ నొసంగి రాముని గొలిచి బ్రతుకుమనగా దనుజాధిపుడువిని కినుకతో నిట్లనియెను.

—: రావణుండు అంగదునిపై కోపగించుట :—

ఓ యంగదా! పెక్కునీతులు నేర్చితివి. నేను ఓర్చి సంతసించితిని, నిన్ను కనిన ధన్యులైన తలిదండ్రు లెవ్వరు? నీజాతికే వన్నెదెచ్చితివి, నీజన్మ సార్థకంబాను, ఇకచాలు ఆధాత నిన్ను సృజించుటచేత నేకాబోలు చతురాననుం డాయెను! దేవతుల శత్రువుసభ జొచ్చి దిగులుజెందక మంచి చెడ్డలరయక మాట్లాడినంతమాత్రాన నీవొక వీరుడవౌదువా అక్కటా నాగరికతయెరుగని అడవిజాతివానిని యేమందును?

నీతండ్రి మాకుసఖుడంటివి వానిపేరేమి? మాకుఅను కూలసఖుండు యేతనామ్నాత్రుడగునా? ఆతనితనయుండు ఆకార ణమున మాకు అన్యుండుకాడు. అనవిని అంగదుడు ఓదనుజ నాథా! వాలి నెరుగుదువుకదా? ఆతని తనూజుడను రాముని పాదసేవకుండను, నీకు నయము భయము దెల్పుటకై నిచ టికి వచ్చినాను, వినుమా యదార్థమును గనుమా, వెంగలి వియ్యై యెదిరింపబోకుమా, పిమ్మట దనుజేంద్రుడు ఔరా! యనినవ్వి వాలికి తనూజుడవయ్యూ, దనుజులకు మిత్రుడ వయ్యూ, మనుజులసేవించుట నీకేలాగు సమ్మతంబాయెనో తెలియదు. ఏమీ! వాలిసుతుండవా? అక్కటా! మున్నే నా కెరిగింపక యేమేమో పల్కితివి. నాఆసనముపై కూర్చొ నుము. హీనాత్ముండైన రాముని నరునిగొల్చుటయేమి? వానర కులప్రఖ్యాతి వ్యర్థమొనర్చితివి. నీమర్యాదెక్కడ, నరుని యొద్ద దాస్యమెక్కడ, నిక్కమును యోచింపుమా? నరుడో

వానరుడో మరెవండో ఆతని దైవంబుగా నెంచి, వానర నాథుండగు వాలినందనుండవా? నా కేశునకు పౌత్రుండవయి నీప్రారబ్ధకర్మముచే సేవకుడవైతివి. ఇదియా పరమార్థము. ఓ వానరా! వనీవైశ్వానరా? నీజనకుని జంపినవానికి సేవకుండవై, శౌర్యమువర్జించి యీదనుజాధీశుని చూడవచ్చితివా? నీధైర్యంబు సామాన్యమా? నీప్రతాపము దోర్వీర్యము వినుతింపదగును. ఓయంగదా! నీమర్యాదా, కీర్తి, యీభూతలమున అంతరించెనుసుమా! యెంతపని చేసితివి?

భూజంబుపొంతను దాగుకొని, నీజనకుని చంపినట్టి నీచుని, హీనుండవై గొల్చితివి. నీజన్మముకాల్చనా రోషము లేదు, నిజమా, కాదా?

## —♦ అంగదుడు రావణుని చీవాట్లుపెట్టుట ♦—

అనినవిని అంగదుడునవ్వి, ధర్మసంస్థాపనక్రియాతత్పరుడవు సకలవిబుధులు వినుతింప చదువుకొంటివి, రాక్షసకులేంద్రా! నీచదువు సార్థకమైనది, రామునితోడిమైత్రిచే, కపిరాజకులంబు ఉద్ధరించితిని. రామునితోడి వైరమున రాక్షసవంశము కాచుకొనలేవు. సంగ్రామమందు భీతిల్లక ప్రాణముల నిలిపికొమ్ము. ఆసుత్రాముని గెల్చినట్టి భుజదర్పము జూపుము. జయముపొందుము; లోకులు ఛీయన లోకకంటకుడవై, లోలాక్షుల దొంగలించి మహాప్రాజ్ఞుండవనుకొని యీ పల్కులు ప్రేలుచున్నావు. నీకాంతను పరుడొక్కడు గొంపోయెనేని, నీవేమందువో? నీకాజ్ఞానము లేకపోయెను. నీచా

త్మకా! రావణా! యనెను. మద్యమునుద్రావి, మత్స్యమాం సములమెసఁగి, మైథునమందాసక్తుడవై యన్యకాంతల బలిమి మైలాగి, యెన్నాళ్లు యీసాహసపుబ్రతుకుబ్రతికెదవీవు? ధర్మ మనునది కలనైనా దలంపవా? పదిదినాలులో నీపదితలలూ, తెగినపిదప, పరలోకమందు వానినిగని రాముండెంతటివాడో వానివాలన తెలుసుకోగలవు. ఆతనిబాణములకు నీతలలు యిల రాలకుంకునా? నీతాతలు ముత్తాతలు, మును ప్రేతలు గాలేరా? నీకు వివేకములేదా? నీచూపులు కుటిలమును, నీ చేతలు కపటవిష ఘనీభూతంబులు, మరియు దూషితంబులు ఓసీచా! కోచా, నిన్నెవండు వినుతించునురా? అగ్నినితెచ్చి మీయింటిలో బెట్టుకొంటివి. కులంబును బుగ్గిచేసుకుంటివి. అక్కటా! ప్రజ్ఞలు పల్కుచుంటివి పెక్కులు. ఓరి చెనటీ ఛీఛీ నీకు సిగ్గన్నది లేనేలేదు.

లోకములంగెల్చినట్టి లోకైకబలుండవు, నన్నుజయింపనోపుదువా? మారుపలుకక నిజముగా బ్రాహ్మణుడవైతే జన్నిదముపట్టి పందెముపలుకుమా? నిన్నుచంపాలంటెరామునకదెంతపని ఓరాక్షసేంద్రా! రాము నెరుగక ప్రజ్ఞలిట్లు పల్కుచున్నావు. బ్రహ్మరుద్రాదిదేవతలంతా నెవరిని సేవింతురో ఆతని నెరుగుటకు ప్రయత్నింపవు, నీజన్మమెందుకురా? అగ్రహాముగల శత్రువుల నిగ్రహించుటలో శ్రీరాముండు సమవర్తి వంటివాడు; ముని సాధుసజ్జన, సన్నుత సద్వర్తి శ్రీరామచంద్రుడను వాడు; నిరుపమఘోరసంసరణార్తి శ్రీరామచంద్ర

మూర్తి పార్వతీపతినుత దివ్యతేజస్ఫూర్తి శ్రీరామచంద్ర మూర్తి శక్రపూజితదేవతాచక్రవర్తి! శ్రీరామచంద్ర మూర్తి ప్రణతబలిచక్రవర్తి శ్రీరామ చంద్రమూర్తి, సకల దేశదిశాంతవిశ్రాంతసాంద్ర చంద్రికాకీర్తి శ్రీరామచంద్రమూర్తి, అఖిలజీవుల భక్షించునట్టియూ యర ణ్యముల సంచరించి మానవాళిని సాధించు తాటకిని గీటడ గించి; సంగరోత్సాహు, నాజానుబాహు సుబాహునొక్క బాణముచే పరిమార్చి మండలాధిప పద్మఖండవేదండంబు అయిన మృడునికోదండంబు తునియలొనర్చి దుర్జయసంగ్రా మభీము, భార్గవరాము పెంపణంచి, ఖలుడయిన ఖరదూష ణాదిరాక్షసుల ద్రుంచి శౌర్యనిధియైన నాతండ్రి వాలిని సం హరించి, విక్రమించి లంకాపురినాక్రమించి రావణుని నిను వధింప నారాఘవుండే తెంచినపుడు, లంకాపురంబు ప్రణుతి కావించిన విలుకాడు. భక్తవరులబ్రోచువాడు సంతతము మమ్మేలువాడు గొల్లగొని నీవీడు వల్లకాడుచేయువాడు మిమ్ము దునుమాడక వెడలడు. ఓదానవేంద్రా యనుచూ గంభీరవీర వాక్యములంబలికి చురచురా యరగ్రాజూచి కొలువున నిలిచి నంత అసురవిభుడంగదునితో నిట్లనియెను.

—◆ రావణుండు అంగదుని దూషించుట ◆—

నీకు కాలమాసన్నమాయె కాబోలు, వివిధాలాపము లాడుచుంటివి. ఓకీశపుంగవా, చూపుంగవ గెంపుదోప నన్ను కింకతోజూచుచున్నావు. రాఘవునితో చెప్పుకుందువో మ

రేమి జేయుదువో, నీయిష్టమువచ్చినట్లొనర్చుము. చేతులకు గాజులుతొడిగిన. రాజన్యునికి గతిచెడిపుట్టితినా? నేను భీతి జెంది సీతనొసంగుదునా కోతీ! నీవు యవినీతివై బుద్ధిగోల్పో యితివి యని పోషొమ్మనెను. అష్టదిక్పాలుర భ్రష్టుల గావించి చెలంగిన అస్త్రజీవనుండు బహుతపంబొనర్చి బ్రహ్మ నుమెప్పించి వరములబడసిన వంశపావనుండు కమలసంభవుని వేదములకు భాష్యము రచించిన విబుధసంభావనుండు మతి లేనిభూమిని గడగడలాడించు నసురలోకనాథుండు ధణధణా రావభేరీమృదంగభీతశత్రుకామినీగర్భనిస్రావనుండు రావణుడు ముష్టితాడితైరావణుండు సర్వలోక విద్రావణుండు మంత్రిపర తంత్రుడు స్వతంత్ర తంత్రియంత్రివిజితభూపాలుడు అరిలోక విలయకాలుడు అమితరణలోలుడు అసురపాలుడే తెంచినిన్ను హింసించును; కాచుకొమ్మనియని, ఆడుదియని అయినా యోచింపక తాటకిని దునుమాడిన దుండగీడు ఖరదూషణుల వంచించినమాయలమారి గారడీడు పోటరిననిబల్కి చేటరివలె పొంచి వాలినిపోకార్చిన మోసగాడు అన్ననుజంపించి యతని రాజ్యమునుగొన్న దొంగకోతికి అనుంగుసంగడీడు వీరవరు ల్పనమ్మి కోతులనుజేర్చి లంకకేతెంచి నిర్భయంబున ఢంక గొట్టి బింకములబల్కుచున్నట్టి వెంగలీడు ఆరాముడు యీరాక్షసేంద్రుని జయింపనోపునా? ఆహవమున నాబాహుబలంబునకు సకలదిక్పాలురయశంబు చంద్రబింబ మయ్యెనని (సున్న) వినలేదా? ఓహరికుమారా (కోతీ) కండకావరముతో

కారులను బ్రేలుచుందువేల? భార్యావియోగముచే పలుకష్ట ములజెంది, మీాప్రభుండు బడుగయ్యెనుకదా! అగ్రజుని సేవించి, ఆధిబాధితుడై లావరియెట్లవును. మీాలక్ష్మణుండు నాధాటికోర్వలేక, నరునిగొల్చి జీవించుటకై, పిరికిపందయై నాతమ్ముడు వానిజేరెను. అతివయోవృద్ధుడైమతిచెడివచ్చిన జాంబవంతుడు, నన్ను జంపగలడా? రాజ్యకాంక్షచే నన్యో న్యవైరముగల నీవున్ను, నీపినతండ్రియున్నూ (సుగ్రీవుడు) నాయెదుట నిలువగలరా? లంకలోజొచ్చి మాపురంబును గాల్చినవాని, విడచి, నన్నుగెలువగల వీరుని మీాసైన్యంబున నొక్కనినైనా పేర్కొనుము యనెను; —

ఆతడు అనిలతనూజుండగుటచే మహాబలవంతుడు: అ టులకానిచో మాదనుజులగాసిబెట్టి, పురినిధ్వంసముచేయు సమర్థుండు ఇంకెవ్వడూలేడు. అయినా మాతనయుండు మే ఘనాథునిమాత్రం జయింపలేడు. మీాసేనవిషయమై సర్వ మునూ తెలిసికొన్నాను. మేము నిర్భయముగానుండవచ్చును. అనవిని, వాలిపుత్రుడు సభప్రతిధ్వనింపగా. అట్టహాసముచేసి, ఆహా వానరసేనలో మాహనుమయొక్కడే అల్పబలుడు, ఆతడే మీాకుబలాఢ్యుడైనచో మీాదనుజవీరులు తక్కినవానర కోటికి, నిల్వనోపుదురా? చెల్లరేరావణా! దనుజులబలము,జల ము, యిప్పుడుతెలిసినదిగనుక, యుద్ధయత్నంబుమాని శ్రీరా మునియాశ్రయించి దనుజకులము నుద్ధరింపుమనెను. ఎవ్వని పాదపద్మంబులకు, బ్రహ్మరుద్రాదులు వినతులగుదురో అ

హంభావముచే యెరుగజాలవు, రాక్షసేంద్రా శ్రీరాముని యెదిరించి నిలువగలవా? దురభిమానమువదలి ఆశనుత్యజించి నరకకూపమున బడబోకుము. ఆతడురాముండు గుణధాముం డు, అఘవిరాముండు, ఆతని సేవించి, ధ్యానించి, యన్వయం బుస్థిరముగా నిల్పుకొంటివి కాని నీవు అపరంధాముని దూషిం చుచుంటివి. నీకు పోగాలమాసన్నమాయెను. ఇరువది నేత్ర ములు. ఇరువదివీనులు గలవు నీకు. అవియెందుకుచెప్పుమా, అరయగా అంధుడు బధిరుడువలే సంచరించుచుంటివి. ఎంత చెప్పినా ప్రయోజనమేమున్నది? నీవన్నట్లు మావీరులలో నొక్కడు నిన్నుమార్కొనగలడు. తప్పకుండా ఆవాక్యమే నిక్కంబగునని నాకువ్యక్తమగుచున్నది. నెయ్యము, కయ్య ము, వియ్యము, త్సమత దీపించినచో తియ్యగానుండును. వేయేల? మావానరులలో నొక్కొక్కడు వెయ్యియేనుగుల జంపగలడు; అట్టివానరులకు, ప్రభువైనరాముండు అత్యల్పుం డవగునిన్ను దాకనెట్లిచ్ఛగించగలడు? ఆకారణముననే దౌ త్యంబుబంపెను. ఓదైత్యాధీశ్వరా! సత్యమునరసి బ్రదుకుము. ఎరగొని పూర్వమొకశునకము అరచుచు మృగరాజు నెద ర్చగా యాహరి దానింగని, మనకీశునకము సమంబాయని దానినెదిరింపజాలనట్లు నటించినదని కోవిదులుపల్కగా విం టిని, భద్రేభములజంపి బ్రతికెడుసింహము కుక్కనెదిరింప బూనుకొనునా? బలసంపదనుగన్న భద్రజాతిమదేభంబు, ఊరపందినెదిర్చి పోరజనునా? వసుధాతలంబంత భరించు

నాదిశేషుండు, వానపామునుమ్రింగ, పూనుకొనునా? జగన్నాథునికి వాహనంబైన ఖగనాథుఁడు కలవింకమును జంప దలపుకొనునా? (పిచ్చుక) ఆసద్భక్తరక్షాపరాయణుండు ఆది నారాయణుండు రామాధిపుండు రక్కసుని, గసిబూని కసిమ సంగబాలుపడునొక్కో ఓ ధనుజనాథా! బ్రహ్మబంధుండవై బ్రహ్మభూతుడవుకావు. కలుషితస్వాంతుండవు. జగత్కంటకుడవు. బ్రిహ్మనెరుగని బ్రిహ్మవాదివి, నిన్నుజంపినబ్రిహ్మ హత్యయగునా? రాఘవుండు బ్రాహ్మణునిజంపడని మది నెంచి, లేనిధైర్యమువహించి, పల్కుచున్నావిట్లు. కాని నిన్ను బిలుకుమార్చి, చనుటయే ఉత్తమంబని క్షత్రియధర్మము దెలుపుచున్నది,

అంత దానవనాథుడు అత్యంతకోపావేశుడై కన్గవ కెంపుదోప వెంటనే ఖడ్గముగైకొని వాలినందనుని దునుమ దలచి వెండియూ తొందరపడకూడదనుచూ దలచి యిట్లని యెను. తన మోమున కుటిలపునవ్వు కాన్పడగా పతికిహితమునుదోప ప్రివర్తిలి, సుంతయినా సిగ్గులేక వానరులునటింతురు. దొరపల్కినరీతి యానతితలదాల్చి ప్రిజావినోదులై బ్రతుకుదురు, వానరుల సహజగుణమునే నెరుగనిదా? వాలినందనా యని ఆకతంబునేకదాకొండంతవాడవయ్యూ రాముండినునరునివద్ద దేహీ యని పెక్కువిధాల ప్రస్తుతించుచుంటివి. ఇట్టి పలుకులు నీవెన్నాళ్ళుపలికినా దానవప్రిభువరుండు భయము పడునా? రాముంఁడు ధర్మపరుడనుచూ దైవమనుచూ యీ

ఆటవికుడు పలుకుచున్నాడు. గండుమగడైన పండితాఖండలుండు అణువులో వీసమయినా యిట్టిమాటలు నమ్మగలడా? దైవంబు మానవాకృతి దాల్చుటేమి? దాల్చినాడేయనుకో కాంతనుగూర్చి యిట్లు తలరుటేమి? కామక్రోధములతో తాదాత్మ్యంచెందిన ఖలుండొకడు దైవమేఅయినచో దనుజవిభుడుమాత్రం దైవమా కాడా? దనుజాధీశుని బాహుదర్పమెరుగగా ఆదక్షుడు పుచ్చి కోదండముద్రుంచి వృద్ధరక్కసిని చెండాడి, నీజనకుని వంచనచేజంపి, నేను బలుండనని పృథ్విలో చాటించుకొన్నట్టి యీమనుజుడెంత రణంబున తెలియగలవు నాశక్తిసామర్థ్యములు యనియెను.

దురహంకారము చంపుకొమ్మనుము. నాతోబోరి మీరాముడు యేవిధమున తనకాంతను పరిగ్రహింపగలడు? వాడు, కాలుండా! చండీశుడా! సురనాథుడా! రాముడెవడు? ఈరక్షఃకులేశు డల్పుడా? చౌదంతిదంతములను వ్రేళ్ళతో విరిచివేశిన యోధుడనుసుమా! దోసమో, మోసమో వాని సతిని దోడ్కొనివచ్చితిని. పెక్కులేల? విశ్వాసము ముక్కనంగలుగ, వీసమైనా సంధిపొసంగదు. నేను మీసము దువ్వి పల్కితిని. అమేయగతింజని చెప్పకొమ్ము. తనకుకోపము వచ్చినచో రఘువరుని యుద్ధమునకు రమ్మనిచెప్పుము. ఈక్ష్మామండలంబెల్ల మత్ప్రదరాభీల లయాగ్నికీలలకు జూర్ణంబయ్యెను. సంపూర్ణ సంపదలగాంచిన యీరావణుడు, త్రిజగన్మాన్యుండు సామాన్యుడనుకొంటివికాబోలు. ఆమాటలు

అంగదుడు విని రోషవహ్ని తాండవింపగా దనుజేంద్రు నెదుటనిలచి పకపకనవ్వి దర్పించి సభనుజూచి భళిరా! ఓ రావణా! నీవు బలే మొండికట్టెవురా! మహాప్రజ్ఞా ధురీణుండవు, నీపలుకులు పెక్కులువింటిని. నీసమరసంరంభము తెలియక వచ్చితినా! సభలో సిగ్గులేక బలే బలవంతుడననుచూ డాబులు కొట్టుచుంటివి. అవిచెల్లునా! రామభటుడు నీపురము జొచ్చి కాల్చినపుడు, నీపుత్రుని దనుజసేననూ పరిమార్చినపుడు యేమని మిన్నకుంటివి? ఇపుడేమని సిగ్గులేక పేలుచుంటివి? దీనినిబట్టి నీభీమపరాక్రమంబు అఖిలవీరులకు ఓరావణా! విదితమగుచున్నది.

శివునికోదండమును కదల్పలేక పుడమిపై తిరుగబడినవాడొకడు బలిచక్రవర్తినిజయింప పాతాళమునకేగి బాలురచే కట్టబడెనొకడు,తనలావులణంగ కార్తవీర్యార్జుని ఘోరకారాగారమున గందెనొకడు, తొల్లిబింకముపోయి నాతండ్రి చంకలో పిల్లికూనవలె నలిగెనొకడు. ఈనలువురు రావణులు చాలాఖ్యాతిగనిరి. వీరు నీకేమవుదురు? ఇపుడు శ్రీరామ శరముల కీల్గనున్న రాక్షసేశ్వరుడు ఐదవరావణుడా? నీపలుకులకేమి? రాఘవుండెవడో యెరుగక మంచిచెడ్డలను దలంపవు. సరే! మీక్రూరదైత్యులనెందరిని తానుజంపలేదు? అపుడు నీవు జనింపలేదా? ఒకవేళజనించియున్నా నీశౌర్యము సన్నగిల్లెనా? బలము నశించిపోయెనా? ఓ దైత్యాధమా! ఇపుడేటికీప్రగల్భములనెను. ముక్కుచెవులనుకోల్పోయి పొక్కి

వెక్కి వెక్కి మొరబెట్టుకొను నెలత నీచెంత ఆమెయేమగును?
నీకు శౌర్యమువహించి రామునిజయించ నెడలలేదేమి నీవు?
రాక్షసా! స్వర్ణమృగంబైన మారీచుని జంపువేళ దొంగ
సన్యాసివై సతిని దొంగలింప నరిగితివిగాని మారీచునికాపాడ
లేవైతివి. ఆనాడు నీశౌర్యధైర్యములు పాకుపడినవా? రఘు
కులనాయకుని యెరుగవా? మైమరచియో మరుపుచేతనో
దురభిమానవశముననో మదించియో, పల్లరపుల బ్రేలుచుం
టివి, దనుజుడా! శ్రీరాముడు చాపమూని నిన్ను అరమురి
జంపువేళ ఒక్కడైౖ నాఆజలో నిన్నుకాపాడగలడా? ఇంతటి
శౌర్యశాలివి సురేంద్రునిజయించిన దిట్టవు, అత్యంతబలుం
డయ్యూ ఆకాంతారత్నమును రహస్యముగా దొంగలించడ
మేమి? రాముడున్నతరిజూచి జయించి సతిని గ్రహింతువేని
బాగుండును. సుంతయు సిగ్గులేక పలుకుచున్నావు.

శ్రీరాముని గొలువజాలిన ఘోరాములు కలగబోవు.
పోరాడమనుచూ ఊరక నారాటము పొందనేటికి యనెను.
రఘురాముని పాదసరోజధూళి, రాతిని నాతిగాజేసెను. ఆ
ఖ్యాతి జగంబులో దిగంతములందు ప్రతిధ్వనించెను, ఆధాత
నీకు వరంబులిచ్చెగదా యని గర్వపడకుము. చెడుదువు, నీ
పాతకముల నశింప నిరపాయముగా రఘురాముని గొల్వుము
యనెను. కాలము నీకు చెల్లెనా? మదిగానక యున్నావు.
వివేకహీనుండవై దుశ్శీలమున కులము నశింపజేయదలంచి
తివా? యుద్ధమందు రాముని జయించగలవా? పలువా?

పెక్కుమాటలేలరా? పోగాలము చేకూరినపుడు శృగాలము, సింహమును ధిక్కరించినట్లు యగును. నీవనగా నెంతరా నీ బలమనగా నెంతరా? ఒకింతదలంచుకొనుము. ఆశ్రీవరు, రామచంద్రునెదిరింతువా? సీతలదన్నిన దానవులు, వారిచే చావకుండిరా? ఆతనిసత్య మెరుంగకయే "వినాశకాలే విపరీతబుద్ధి" యనులీలచరింతువా? నీకుక్షేమముండునా? ఓరి దురభిమానీ నీవు శత్రుండవా? నాజనకునిమిత్రుడవని యింత దూరముచెప్పితిని. వినవేని తప్పక చెడిపోదువు. సీతాకాంతామతల్లని నర్పించి హాయిగా బ్రతుకరాదా? దురితంబు మానరాదా? అనిన యంగదుని కఠినవాక్కు లాలకించి, పట్టుకొనిబంధింపుడన్నట్లు భటులజూచి ఉత్తరవొసగుటకు జంకి ధైర్యముచాలక చిత్తరువటుల బ్రమాన్పడియుండెను.

-॥ రావణుని యాగ్రహము, పరితాపము ॥-

ఉల్లమున తల్లడిల్లుచూ తెల్లబోయి దిగులుపడ మేను కంపింప, తెలివిలేనిచూపులతో కొలువునుపరికించి యెట్లో తుదకు ధైర్యమునుజిక్కబెట్టి యిట్లనియె. దనుజవిభుడు ఓర్చి, ఊరకుంటినని ఊరక నోర్కొలది ఏమనివలె కారులపేలుచుంటివి. జగంబులో నాతీరున ఖ్యాతిజెందిన రణధీరులుపోల్కిబెనంగజాలెదవా? ఓయంగదా! మారువచింపక జనుమా, అవివేకివై శిక్షననుభవింపకుమా, యనెను. బంతివలె కైలాస పర్వతమును, విలాసమునకై చేబూనియెత్తిన ఘనబలుండు తననేత్రపద్మంబులనుత్పంచి, పూజించి శివునియారాధించిన,

భక్తశేఖరుండు, ముల్లంగిదుంపలుపోలిక సురదంతిదంతములు విరచినదండిమగడు వక్షస్థలంబుపై వజ్రములుపిండిగా జేసిన వీరసింహుడు. అట్టినన్ను సామాన్యునిగాతలంచితివా? భీత సర్వామరవ్రాతవినుతకీర్తిని, రుద్రసన్నుతసంగరరౌద్రమూర్తిని, దశశీర్షమూర్తిని దానవచక్రవర్తినని తెలియుము. కాలుండు కాలదండమును గైకొనినా, నేను జంకులేక ఆలమొనర్చినా డను. అమరాదులు మేలనిసన్నుతింప దిక్పాలురు పాదసేవకు లనుజేసితి. ఓయంగదా! ఒకభూపాలునికుమారుడు, నన్ను జయింపగలబలవంతుడా? చెప్పుమా, ఓరీయంగదా! వీరుం డైనవాలిని మోసగించి చంపెనని మోహించి, శ్రీరాముం డొకగొప్పదైవమనుచూ, యోచించి యాతీరున కారులు బల్కుచుంటివి, ముల్లోకములజయించిన, యావీరాగ్రేసరుడింత మాత్రమునకే, ఓడింభకా, భీతిజెందనా? నీవు పిల్లకోతివి పిల్ల కాకికి ఉండదెబ్బసంగతి తెలియదనిన ఆమాటదబ్బరయగు నా? కారులరచి నాగోలువు గర్జోలు గావించితివి. సురలే మయినా మెచ్చుకున్నారా? అనిన యంగదు డిట్లనియె.

—॥ అంగదునివిమర్శ ॥—

భువిలో నినుమించు సజ్జనుకలడా? ఓదనుజేశ్వరా! మనంబున యనుమానముబాయవు. నీ కాపదలెట్లు గడచును? వీరవరేణ్యుడయిన కృతవీర్యతనూజు హస్తబాహుకాంతార ముచ్ఛిన్నించి తద్రుధిరధారలగైకొని ధారబో సిపత్రితజ్జయీ డేరె నంచు, పితృరుణముదీర్చిన భార్గవుండు నిన్నుమించిన మహా

భక్తశేఖరుండు, ముల్లంగిదుంపలుపోలిక సురదంతిదంతములు విరచినదండిమగండు వక్షస్థలంబుపై వజ్రములుపిండిగాజేసిన వీరసింహుడు. అట్టినన్ను సామాన్యునిగాతలంచితివా? భీత సర్వామరవ్రాతవినుతకీర్తిని,రుద్రసన్నుతసంగరరౌద్రమూర్తిని, దృశస్ఫూర్తిని దానవచక్రవర్తినని తెలియుము. కాలుండు కాలదండమును గైకొనినా, నేను జంకులేక ఆలమొనర్చినా డను. అమరాదులు మేలనిసన్నుతింప దిక్పాలుర పాదసేవకు లనుజేసితి. ఓయంగదా! ఒకభూపాలునికుమారుడు, నన్ను జయింపగల బలవంతుడా? చెపుమా, ఓరీయంగదా! వీరుం డైనవాలిని మోసగించి చంపెనని మోహించి, శ్రీరాముం డొకగొప్పదైవమనుచూ, యోచించి యీతీరున కారులు బల్కుచుంటివి,ముల్లోకములజయించిన, యీవీరాగ్రేసరుడింత మాత్రమునకే, ఓడింభకా, భీతిజెందనా?నీవు పిల్లకోతివి పిల్ల కాకికి ఉండదెబ్బసంగతి తెలియదనిన ఆమాటదబ్బరయగు నా? కారులరచి నాగోలువు గగ్గోలు గావించితివి. సురలే మయినా మెచ్చుకున్నారా? అనిన యంగదు డిట్లనియె.

—అంగదుని విమర్శ—

భువిలో నినుమించు సజ్జనుఁ గలడా? ఓదనుజేశ్వరా! మనంబున యనుమానముబాయవు. నీకాపదలెట్లు గడచును? వీరవరేణ్యుడయిన కృతవీర్యతనూజు సహస్రబాహుకాంతార ముద్రించి తద్రుధిరధారలఁగైకొని ధారబోసి ప్రతిజ్ఞయీడేర నంచు, పితృరుణముదీర్చిన భార్గవుండు నిన్నుమించిన మహా

బలవంతుడుకాడా, ఓరావణా చెప్పుమా! కైలాసమును కేల కదిలించినాడవా, నీకృతఘ్నత మర్త్యలోకమెరుగును. దిక్పాలురజయించి తేజంబుచూపితివా, సాధుసజ్జనహింస జనమెరుంగును. అగ్రజన్మునిదన్ని (కుబేరుని) ఐశ్వర్యమొందితివా! భవదీయవృత్తి బాంధవులెరుగును. సన్యాసివేషివై సతిని దొంగిలించితివా. నీధైర్యగరిమను నృపులెరుగుదురు, కష్టములదెచ్చిపెట్టు దుశ్చేష్టలెల్ల సేయుటయేగాక, సిగ్గులేక గొప్పచెప్పుకొననౌనా, కొలువులోన ఓయసురవర్యా! నీచర్య, ఆర్యులెరుగరా? చెల్లెలిపెనిమిటి బూరిగొని, మెల్లగజేకొంటివి. యతనిమేదినిలో, పిదప చెల్లెలికి స్వేచ్ఛనొసగితివి, ఉల్లంబున తల్లడిల్ల వొకనాడైనాయనెను.

వీరవర్యులలో విఖ్యాతిగన్న మనోభవుండు ఎట్టిధనుర్ధరుడు? నదులలో నతిపావనఖ్యాతిగ్రైకొన్న ఆగంగ వట్టి దివ్యనదియో? భూమండలధూర్వహుండయిన యాదిశేషుండెట్టియహివరుండు? ఆదివిష్ణునకు వాహనంబైన వైనతేయుండు ఎట్టిపక్షివరుడు? కల్పకంబు, చింతామణి, కామధేనువు, అమృతము యియ్యవి యీభూమండలములో సాధారణమైనవా? అటులనే, ఓదనుజా! రామచంద్రుడు సామాన్యరాజతనుడా? ఓదైత్యా, ఇంతేటికి మొన్నమొన్ననే యీపురమునుగాల్చి, వీరులనుజంపి కాడుగావించిన వాయుపుత్రుండు సామాన్యవానరుండనుకొంటివా? సత్యమును గ్రహించి బ్రతుకు కొనుము. తీక్ష్ణమగు రామునిబాణములు నీగుండెలపై తాకి

కున్నంతవరకూ, నీక్ప్రలాపములుకట్టవు. అతడు కోపించెనేని ఆహవంబున, నిన్నాబ్రహ్మరుద్రాదులయినా బ్రోవజాలరు. ఖేచరులనుజయించి, పరాక్రమముతో భూచరులనువధించి భువినిభయపెట్టిన వీరుండననుచూ, యెట్టిపాపభీతిజెందక, సీతనుగైకొన్న శుభంబులు బొందగల్గుదువా? దోషాచరసార్వభౌముండవగునీకు, చావుతప్ప దియ్యేడననెను. ఆరఘుపుంగవుండు భూతహృదాలయుండు, ఆదిదేవుండు ఆసీత జగత్స్వరూపిణియూ చిత్కళయూ నైన జగదేకమాత; ఇక నీవాక్చాతురిగట్టిపెట్టి శ్యామలకోమలదేహుండైన రామునిచేతమునుస్మరింపుము; నీపాతకములంద్రోవ వానిభక్తిచే భజింపుము. మలమూత్రచర్మఅస్థిమాంససంభూతమై, కామాదివికారసంకలితమై, దుర్గంధభూయిష్టమై జన్మించి జడుండవై, నిందాస్వరూపమున పాపుండవై నీభువిని శరీరధారివై మరియుచున్నావా? సృష్టిగల జీవరాసుల హృదయములలోరామచంద్రుడు అంతరాత్మయై వెలుగుచుండును. ఈప్రపంచకమును కాపాడ నప్పుడప్పుడు అవతారమెత్తుచుండును. ఆతనియవతారమహిమ నెన్నవశముకాదు. రాముడు, మానవుడో, ఆదినారాయణుడో ఇప్పుడే నీధీశక్తి వలన తెలుసుకొనుట మంచిది. ఆజియందే తెలిసుకొనుననెదవా! నీముప్పుతప్పించుకొనుటకు అపుడు వెరవుదొరకదనెను. శ్రీరాముండు భువినవతరించిన యాదిపురుషుడు, ఆతనిచిచ్ఛక్తియే, యవనిజాత. ఓరాక్షసా! వినుము, అహంకారమను దనుజుండు దాం

గమై చిచ్ఛక్తిని శీఘ్రముగాగొనిపోయెను. చిచ్ఛక్తి లేకున్కి-చేతమున సాత్వికమణంగి క్షాద్రము అందుబుట్టును పురుషుండును తదాద్రిద్రముచే యహంకారదానవుని వధించి తన దుశక్తి, వడిగాగ్రైకొని యథాప్రకారంగా త్రిగుణాత్మకుండయి వెలుగును. ఓయసురనాథా, ఇది దేవరహస్యమైననూ నీకీడును బాపుటకై నీకెరింగించినాను. ఓరాక్షసా! శ్రీరామచంద్రుండు విల్లుబూని నిన్నూ నీపరివారమును చెండాడి విక్రమించువేళ అఖిలవానరులుసహితము నీసేనను పరిమార్తురు. గనుక నాసలహానువిని వేగమే వానితో సంధొనర్చుకొనుము.

## —: దైత్యనాథుని ఆవేశము :—

అనిన దైత్యేంద్రుడు ఆగ్రహించి, ఆహుడని బ్రజ్వరిల్లు హుతాశనువిధాన మండిపడి, ఈమ్మోతలంబున నన్నుదండించు దండిమగ డెవడనిపలికి అవని యబ్బురపాటుజెందవీరవరులు సంచలింప నిబ్బరమైన బీరమున నిర్జరులను నరులను నే వధింప నేను బెబ్బులినై తినిగదరా, అట్టి దానవనాథుసభాంతరమందు నన్నెరుంగక దబ్బరలాడుచున్నావురా అంగదా యనుచూ మేదినీమండలంబుల బ్రమింగజాలునా తమ్ముండు కుంభకర్ణుండుండజంభవైరి పెంపణంచిన నాప్రియపుత్రుడుండ, ఒకానొకనరుడు నన్ను జయింపగల్గునా? వట్టిభ్రమ— కడలిదాటుటకు సేతువునుకట్టినంతమాత్రాన, నరవానరులు మహిని జయించగల వీరులౌదురా? ఈదానవ

ప్రభువు నీమాటలువిని వానిని స్తుతించునా? వట్టికల్ల. ప్రతీ దినము పక్షులు వారధి దాటుటలేదా? అంతమాత్రానదార్ఢ్యుని గెలువజాలునా? ఇంతమాత్రము దెలియకయేలయిట్లు కారుల ప్రేలుచుంటివిరా. నీవళ్ళుకావరము తీర్చవలెనా? వింశతి బాహువులచే వీరుల నెందరినో సముద్రములో ముంచివేసిన నన్నెరుంగవా? సంశయాత్ముండవై రామునే ప్రశంసిస్తూ యున్నావు. వానిని విష్ణుఅంశభవుండంచు ఓపలువా పల్కు చున్నావు. దైత్యరాడ్వంశసింహుని సంహరింపగలవీరుని, ఆవిరించి, సృజింపగల్గునా? చాలురా! ఈగాంభీర్యమేలరా! నా శౌర్యధైర్యసాహస కల్లోలసమరవార్ధి దాటజాలినవేటి యీ ధరణికలడా? ఈ వృథాదంబరమువలన సంబరమానా? విబుధులు కొనియాడుచుండగా నాప్రతాపమనెడి జలధిలో కైలాసనామమంధరముబెట్టి నావింశతిభుజంబుల మథించి, విజయలక్ష్మిని బడసితినిగాదె తెలియదా! ఔరాయని దైత్యనాథుని పరాక్రమ బలోపేతముల యెల్లరూవినుతింప జేయనిపింతును, చూడు రాముడెంతటివాడో ఆదినారాయణుడో లేక సురావనపరాయణుడో రణరంగమందు మాదానవమాయకు జిక్కనేని హరిమాయ వ్యర్థమగునుగాక నాకోరిక తీరుటెట్లని మాగుహాంతరసీమను దలచుచున్న సింగముకోర్కె తీర నతిశీఘ్రముగా మృగమేగుదెంచినట్లు(లేడి), ఓయంగదా నాలంకాపట్టణమునకు రఘురాముండు తనంతదా వచ్చెనుగదా గెల్పొలచ్చి నన్ను వలచెనుగదా యనుకొనుచున్నాను.

విచారమేటికి యనెను. మీదెరుంగక కడుమేటినంచు యహంకరించి, ఉన్మాదుండై హుటాహుటిని మాపురికి చనుదెంచెను కాని, మాక్రవ్యాదులజూచి భయమును జెంది, నిన్నుసంధికి బంపినాడు. నీవు యీదనుజేశునిముందర ఎన్నెన్నోప్రగల్భముల బల్కుచున్నావు. వానరా పొమ్ము యనుచూ దనుజాలు మానరమాంస భుక్కులని తర్కించి భీతింజెంది, మనుజులు స్వప్నమందైనా, ఒకప్పుడైనా దనుజసీమను త్రొక్కరు.

అట్టితరి యినవంశీయుడు నన్నెదిర్చి నిల్వగలడా? ఇంద్రాదుల సంచలింపజేసిన అసాధారణప్రజ్ఞాధురంధరుడనని తెలియదు కాబోలు. ఒకనరునిచేతిలో నామరణము ఆబ్రహ్మ నాలలాటమునందు వ్రాసియుండుగాక, అతనివ్రాతలకు జంకువాడనుకాను; నేను వృద్ధుడగుటచేగదా తనగోలుపోయెను. ఓఅంగదా సంగరమునగదా నాప్రతాపము జగద్వితంబగుట ఆతడు నీవుచెప్పినంత బలాఢ్యుడే. నిజముగా అయివుంటె నిన్ను నాచోటికి రాయబారమనే నెపముతో సంధికొరకుపంపనేటికి? అట్టివానిని సిగ్గులేక వినుతింతువా? ఉమ్మలికంబున, ఒంటరిగా వనమందునుండగా ఆవనితను చేరదీసి గైకొంటిని రాముని భార్యాయని బ్రహ్మ ఆమెముఖంబున లిఖించియుండెనా? ఆతడు మహానుభావుడే అయినచో ధర్మాధర్మములు తెలుసుకోనరాదా? తెలియక దిక్కులేనిసతిని తెచ్చితిననుకో. తానువచ్చి నాభార్యయని చెప్పియుండరాదా? కుదించిన

ఆతతాయిని బలుండనిపంపి నాపురము ధ్వంసముచేయుట ధర్మమా? మాబలము ఘోరరణంబున తానెరుంగవచ్చు ననెను. హాహాకారి పోట్లాడగల దనుజవాహినితో కూడిన లంకారాజ్యంబను దైత్యసింహాగుహకు గర్వముచే పారావారము దాటివచ్చెనుగదా! మీ శ్రీరాముండిక వంటింటి కుందేలు” అయ్యెనుగదా! ఇక నెందుబోగలడు- వాని శిక్షించిభక్షించెదను.

## —♦ అంగదుడు రావణుని నిష్ఠురవాక్కుల దూషించుట ♦—

అనిన వాలినందను డపహసించి ఎల్లరూవిని మేలన నిట్లనియెను. సిగ్గు అపకీర్తి భయము విడచి తుదకు ముల్లోకముల జయించినావురా. పౌలతుల తిట్లువల్ల సగముపోంక మణంగియూ ‘చింతచచ్చినా పులుసుచావదు’ అన్నరీతిని మొండివాడవురా, నీపలుకులనువిని నీతికోవిదులు మెత్తురా? శలభంబు వహ్నిపైబడుమికి దానవా చావకుండునా? వేల్పులను జయించితిననియూ కుబేరునిదన్ని లంకనుగైకొంటిననియూ కోటిసార్లువర్ణించుకొనుచున్నావు. ఆత్మస్తుతి పరనింద. నీస్వభావదుర్గుణములు నెత్తికోతలవాడు ఒడనినెత్తురుధారబోసి విత్తమార్జించురీతిని గళరక్తముధారబోసి యాచిత్తజువైరిచే వరములొందివచ్చినంతమాత్రమున లోకోత్తర వీరపుంగవులయున్నతి నీకు లభింపగలదా? వరంబుల బడయదలంచి నీవు ఈశుని కొసంగినట్టితలలు పాపపంకకళంకితము లగుటవలన తానునిరాకరించివేసి, రామేశ్వరుడు, యుద్ధదేవ

తకు బలియొసంగుగాతయని సచించెను. ఆదశరథసుతవర్యు నకు, దశకంఠ, కంఠలుంఠనుండని అజ్జులు పొగడగా తనకీర్తి దశదిశలు వ్యాపింపనున్నది. ఓదశకంధరా, రాఘవునకు దశ యేర్పడబోవును, చతుస్సముద్రిముద్రితంబైన భూభాగంబున ప్రసిద్ధిగన్న వీరాగ్రేసరా, చక్రివర్తినని బీరంబులు పల్కు చుంటివి. సజ్జనులు ఛీ-ఛీయనుచూ, నిందింపగా ఓరిచోరాగ్రే సరా! శుద్ధాంతకాంతామణిని తస్కరింపవచ్చునురా? అటు లపహరించి, పెక్కుయబద్ధముల పల్కుచుంటివి. యుద్ధాంత మున నాజ్యోతిషము నీకు లెస్సగా తెలియునురా యనెను.

ఓ రాక్షసప్రభో! మోహావశంబున శలభసందోహము అగ్నిగిజ్వాలలంబడి నశించువిధాన నీదైత్యకులంబు సంగ్రామ వహ్నిలోబడి మడయును. ఈప్రల్లదముల కట్టిపెట్టుము. ఓరీ యల్లుడా! నక్కనుజంపిన సింహామునకుయశంబు చేకూరునా యని మాప్రభుండు యోచించి నీకు నీతులుగరప నన్నుపంపిం చెను కానీ, నీకువెరచి సంధికై నన్నుబంపెననుకొంటివా యేమి? శ్రీవరుని రాఘవుని సేవకుడను, వానరనాథుండైన సుగ్రీవునిదూతను, ఇచటికియేతెంచి నిన్నుతన్ని సీతావనితా శిరోమణిని వెంటనేగైకొనజాలుదును. ఓదశగ్రీవా! ప్రభువు కీర్తికి శపథమునకు భంగముచేకూరునని వెనుదీయుచుంటిని. ఓలంకాధీశ్వరా! జీవన్మృతులనుజంపిన లావరికి కీర్తి వచ్చునా? భావింపగా యీభువియందు నీవు జీవన్మృతుండవే నిజముగా బల్కుచున్నానననెను. కృపణుండు జాతిహీనుడు దరిద్రుడు

రోగి అపయశముగలవాడు ఖలుడు అజ్ఞుడు క్రోధి పరార హరుడు ఉపకృతినిస్పృహుడు నిజోదరపోషణుండు కామాతురుడు; వీరలు జీవించియున్ననూ చచ్చినవారిలోజమ. యనిన అసురాన్వయుం డంగదునిగని కోపముతో తల లుయూచి 'కొంచపుపిట్టకు కూతఘనంబ'నినట్లు బెట్టిదపు కూతలు పేలెదవేమెరుంగమ! మనుజుల లావుచేవలు మే మెరుంగనివికావు, ఓరికుర్రా! ఆ కూతలిక కూయకుమనెను. రాముడు మానవహీనుడు, వానిని దైవమని పలుకదగునా? స్త్రీవియోగమున తేజంబుగోల్పోయి, వానరాధముల నాతడాశ్రయించెను, తనసుతుం డెంతటివాడో యెరిగియే, దశరథుండు, రాముని యిల్లువెడలగొట్టెను, సింహాసనచ్యుతుండు అచ్యుతుండగునా? వానరులు వీరులగునా? మీరామభద్రుడు భద్రమెరుగడు, వాని సోదరుడు సౌమిత్రి క్షుద్రహితుడు, వానరులు క్షుద్రమతులు మాదానవులదాకి మరణించుటకై నిశ్చయముగావచ్చిరి. అనిన విని వాలినందనుడు, ఆగ్రహించి మీరామభద్రుని ఆరుద్రుడెరుగును. వానిసోదరుండు (లక్ష్మణుడు) నిరశనవ్రతుండు ఉత్తములహితుడు— మా వానరుల బాహుబలవైభవము, ముందుగా మాహనుమ అసురవరులకు యెరిగించి యరిగెను నేనుకూడా ఒక్కింత నా చేవ నీకుమచ్చుజూపి వెడలదలచితిని. ఏమందువురా? అంగదుని రాయబారమున ఆపదను బాపుకొనలేకపోతివికదా! [illegible] ఓ రావణా,

నీతికోవిదులు చెప్పుకొనునట్లుగా సంగ్రామంబున కులసంతతి పూర్తిగా నశింపజేయ నెంచితివా? ఆపెద్దరాచపులితో యెందుకువిరోధమును తెచ్చికుందువు? అధర్మంబని యెరిగియూ కీడునులక్షింపవా? రాక్షసకులమును, విత్తనంబునకైనా ఉంచ దలచుకోలేదా? నీదశగ్రీవసంతతి దుల్లునపుడయినా రాముని గీర్తింపకపోదువా? జన్మసంచితపాపసంతాపములబాప రామ పాదభక్తియే శీతాంశురసము, నిరుపమఅజ్ఞాన నేత్రరోగము అణంప అబ్జాక్షునిసేవయే సిద్ధాంజనము; అరిషడ్వర్గబాధలాం దకుండ యుండుటకు వనమాలికధనమే, వజ్రకవచము.ఘోర సంసారహర్యక్షము యేనుగను జయింప, శౌరివృత్తాంతమే శరభమృగము, ఆశ్రితాళికి అఖిలకామ్యములొసంగ రామ సంకీర్తనమే సురద్రుమము; కలుషసందోహగాఢాంధకార మణగ శ్రీదయితుపాదపూజయే సూర్యకాంతి యనియెను.

అన్నృతములాడక పదార్థచింతగలిగి, తనవలెనే సర్వ భూతములనెంచుచూ, రామచంద్రునే దైవముగా ననుమా నములేక భజించువాడు, పావనుండై మోక్షరాజ్యంబున, సర్వప్రపంచమూ మెచ్చునట్లు భాసిల్లునుసుమా? జాత్యంధు నకు, పూర్ణచంద్రోదయంబట్లు, ఊరపందికి ఘనసారమట్లు, మూగవానికి వేదాధ్యనమట్లు పుంస్త్వహీనునకు పూబోణి యబ్బినట్లు బధిరునకుముందు సంగీతము పాడినట్లు పెద్దపులికి అహింసాతత్వము బోధించినట్లు, ధనహీనునకు దానధర్మచిం తయన్నట్లు లుబ్ధునకు ధనమబ్బినట్లు, భోగంవాళ్ళకు పతివ

తాధర్మము తెలుపునట్లు, అన్యకాంతాకనకముల నపహరించి కడుపే కైలాసమని తలచుకలుషునకు హరికథా ప్రబోధము పనికివచ్చునా? పరులహింసింపకుండ దాబ్రతుకవలయును. కాని పరుల సాధించి బాధించి నీవు జీవించుచుంటివి. ధరణి యందు ధర్మమనగనేమో యెరుగనిమూఢుఁడవు; నీకళేబ రము లేబరముకదా? కారణములేని కలహమునుకల్పించి సౌఖ్యమనుభవింపశక్యమా? "పోరులేనిగంజి పుడిసెడైనను చాలు" ననెడుపేదవానిని అడిగితెలుసుకొనరాదా? ఓదాన వనాథా, వినుము. యీరహస్యము పెక్కుమాటలెందుకు? ధర్మమెందుండునో అచ్చట దైవముండును. దైవకృపనుగన్న ధన్యాత్ముని వరింప ఆవిజయలక్ష్మి తనంతతానే వెడలును. "సత్యంవద, ధర్మంచర" యను, నీతి దెలపెడు వేదవాక్య నియతిదలంప దైత్యులకు వ్యర్థమాయెను. ఇక దాత్యంబున లాభమేమున్నది? జ్ఞానులమని యెల్లెడలా జాటుచూ, మాం సము మెక్కుచూ, సురాపానముచేయుచూ, పరులభాగ్యము లపహరించుచూ, స్వప్రయోజన మనస్కులై సతులబలాత్క రించుచూ, స్వేచ్ఛగా సిగ్గునుబాసి సంచరింతురు మీదాన వులు. మీనాగరికతా గరిమంబు నుతింప నెవరిశక్యము. అనవిని, దైత్యాధీశుం డాగ్రహించి ఈ కోతి మహిమగల భాగవతా శిరోమణివలే నున్నాఁడు, యని అపహసించి, వీనినిపట్టుడు కొట్టుడు యని విష్ణుండైన రాముఁడేతెంచునేమో చూతము యని భటుల నాజ్ఞాపింపగా, కొలువు గడగడవడ కి

గగ్గోలెత్తగా దానవభటులులేచి, వాలినందనుని వశిగాసమీ పించగా, ఆయంగదుడు పవిత్రభగవత్కథాసుధాస్వాదన వ్రతులు, భాగవతులు, సజ్జనసన్నుత సుజ్ఞానభాగ్యమతులు, భాగవతులు, బహుజన్మసంచిత భవపాపవర్జితులు, భాగ వతులు, శ్రీరామపాదాబ్జ సేవాపరిపాకమతులు భాగవతులు సద్గుణానుమతులు, భాగవతులు ప్రకృతిసుకృతులు, భాగ వతులు, అట్టిభాగవతుల నీవు నిందింప బంధింప, క్షేమమే యగునుగాని, క్షేమమగునా? శ్రీవరుడైన రాఘవుని జేరు జయేందిర హీరహారసుగ్రీవ, మదేభరాడ్గమన, కేసరిమధ్య అంగదుడు సురసేవితమై దానవనాథునిహసించి అట్టహాసము జేసి దనుజవరులజూచి బంధింపవచ్చిన శూరులనుతన్ని చెం గునదాటి ఆదనుజవిభుని కిరీటములు తనపాదములదన్ని దివికి మీటెను.

అంగదుడుఅట్లుమీటినదానవాధిపతికిరీటములు,త్వరితగ తినియెగిరి ఆజగన్నాటకసూత్రధారి రఘునందనుని పాదంబుల పైనిబడెను. ఆపాటునుజూచి వానరులు దివంబుననే ఉల్కలు రాలుచున్నవని భీతిజెంది వారంతాఒకచోట జేరిరి. అంతట అంగదుండు పలలాశనులగనీ ఓదైత్యులారా! మీరింతటితో శాంతివహించినమేలు అటులకానిచో, నాపరాక్రమాటోప మున. మీపురమును ధ్వంసమొనర్తును, యీయంగదుడు దైత్యాంతకుడో పురాంతకుడో అపుడు మీకుబోధపడు ననెను. ఓరావణా, కరంబులనుబట్టి బలాత్కరింప నేను

రంభనుకాను, నాయమోఘవిక్రమపరాక్రమములు జూడద లంతువేని, రామరాజ్ఞయస్థంభముబోలు నాపాదంబిదిగో నిల్పితిని, మీదైత్యులెల్లరూ ఒక్కపెట్టునవచ్చి దీనిని కద ల్పుడు నేనుమెచ్చెదను.

—• అంగదుడు తన బలపరాక్రమము జూపుట •—

తన కాలుమున్నిడి నిలచినంతనే దైత్యవీ రులు, చెలగి కదలింపలేక తెల్లబోయి, మొదలవంచి మెల్లగ అందరూ వెడలిరి. ఇంద్రజిత్తుండు దైత్యకులేంద్రునిజూచి, తగుదునని లేచి తదుపరి, తనకది తగనిపనియనియెంచి మగ టిమిలోపముయనుచూ మానసమున నెంచి సంశయమున మి న్నకుండెను. అంతటదానవేంద్రుడు లేచి, యాడుగరచి జా గ్రదుగ్రవిగ్రహుండయి, యాగ్రహించి, వడిగా సమీపించి నంత ఆవాలిసుతుండట్టహాసమును జేయుచూ నిట్లనియెను.

జనకునివంటివాడవు, ప్రజాపతిసంతతివాడవు అక్క టా! కినుకచే, నాపాదములంబట్టుచున్నారు. మీకేమిలా భము జనకజను అప్పగించి మాధవా! రామా! యనుచూ మాదోషముల సైపుమటంచు ఆజగజ్జనకుని పాదపద్మంబులం బట్టి చయ్యనతరింపుము దానవా యనుచూ చెంగునలంఘిం చి యంగదుండుచెలగి చిరునవ్వుయంకురింపగా అసురవిభుని యంగదంబులదన్ని యెల్లరూ తల్లడిల్లునట్లుగా ధరణిపైబడ ద్రోసెను. దానవభటులంత, పట్టుడూ కొట్టుడనుచూ, పైకొన గా యంగదుడు సౌధోపరిభాగంబెక్కి దానవులందరినీ అట్ట

హాసంబున జూచుచూ, ఏదీ, మీసాహసబలంబులజూచెదను నన్ను పట్టుకొనుడీ యని పిలచెను. కాగా, నాదరిజేరినవారికి చావుతథ్యమనెను. ఓయసురనాథా! తొలుతనీకిరీటపూజచేసి కిరీటములన్నీ తూలదన్నితిని, నీయంగదంబుల నిపుడు మెగుర గొట్టితిని. ఆహా! దూతాంగదము, ధూతాంగదంబనుచూ, సంతసించెదను. ఓమూర్ఖశ్రేష్టా! క్షణకాలము ఓపికపట్టుము. సుమనస్సంతానసంత్రాణమై, కపీంద్రవిక్రమపాణీరమై ప్రళయగర్జానాదసంధానమై రణధ్వని సర్వదైత్యకులనిష్ప్రాణంబువలే మ్రోగగలదు. జాగ్రత అనుచూ అంగదుండుపలికి దనుజులంజూచి నవ్వి రావణుడుచూచుచుండగా అంతఃపుర గోపురములదన్ని విరుగద్రోసి, నంతకొందరుదనుజులు వెంబడించి విసరుచున్నసిలలను కుప్పించి తప్పించుకొనుచూ సన్నుతవీరపుంగవుడసాధ్యబలాఢ్యుడు, వాలిపుత్రుడు అత్యున్నత సౌధోపరిభాగములదాటి అమోఘసత్వసంపన్నుల రామ లక్ష్మణులపజ్జకు నేగినయంత లంకాపట్నములో సత్పథము నుండితప్పింప సజ్జనులకు కుటిలమతులు కోటివిఘ్నంబుల గూర్చి విఫలులయినట్లు అంగదునివెంబడించి దానవవీరులు విసిగితిరిగివచ్చిరి. మునుపొకవానరుడు నన్నుఫలమనుచూ భ్రమించి మ్రింగవచ్చెను. నేడు అనుపమవీరవానరచయం బెంతయో యీలంకకువచ్చిరి, యిచ్చటనేను మసలదగ దటంచు భయముపెంపున అవనరుహబాంధవుడు (సూర్యుడు) చీకట్లుక్రమ్మినట్లు అపరవారిధిగుంకెను. అంగదుడువచ్చి

వంచించిపోయెననుచూ, అసురవిభునకు శోకమాక్రమించి నట్లు లంకలో జీకువాలుకలిగెను. అంతలో నాసురాంతకుడు అంతఃపురంబునజొచ్చెను.

—♦ మండోదరి తనభర్తకు జరిగిన పరాభవమునకు వగచుట ♦—

అంగదుని దౌత్యంబును విని అతులచింతాభరంబున అసురరాజ్ఞి (మండోదరి) దుఃఖించుచుండ నాయసురవిభుండు వచ్చినంతలేచి యాసనంబొసంగి ఆదిని వాయుసుతుడువచ్చి పురంబంతయూ తగులబెట్టి యథేచ్ఛగానేగెను. ఇపుడు అంగదుండు నీతో సంవాదమొనర్చి నిన్నవమానించి క్రివ్యాదులపింఛమడంచి యేగెను. ఓమనోహరా! నీపరాక్రమముచూడగా నిష్ఫలంబాయెను. గాన నామనవాలకించి లలనామణినిచ్చి శ్రీరామునిప్పుడే భక్తిచే భజింపుము. నీకోపమును సంహరింపుము. ఓదానవేశ్వరా! రఘునాథుని సేవాపరులైన వానరులువచ్చి వధించియేగిరి. నీవు రామునిజయింపగా శక్యమా యనెను.

గాఢగర్వాంధకారము కనులగప్పెను, ఆత్మవిశ్వాసముమరచి వ్యవహరించిన మనవంశమంతరించును. రాజ్యమునశించునుగాన, సమరసన్నాహమువలదు. పారము జూడజాలని మనవారిధిదాటిన సేనలోన, సాధారణవీరులిపుడు మనపురంబు ధ్వంసముజేసి, స్వేచ్ఛగానెల్లెడల విరవిహారము సల్పి పెక్కుర దైత్యుల జంపిరి.

ఇంతమందిలోన నొక్కదైత్యుడైనా వారల బట్టగలిగిరా? మన యపాయమునకు అడ్డుపడగలిగిరా? ప్రాణ

నాయకా! శలవిమ్ము యనెను. లీలగా అనేకనిలింపులగెల్చి, విరాధ ఖరదూషణులను దైత్యసింహములను, నిన్నుగెల్చిన వాలిని సంహరించిన అనివార్యబలాఢ్యుడారామచంద్రుడు ఈపోలుజయించి దానవుల పొంకమును బింకమును అణంచకయుండునా? రఘుకులతిలకుండెవ్వడో నీవెరుంగవా? మందబుద్ధివై అక్కటా మరచితివి.

సీతను శ్రీరామున కప్పగించుమని

—; మండోదరి భర్తను ప్రార్థించుట :—

దురభిమానము బాసి రణప్రయత్నమును దొరగి, సతీశిరోమణిందోడ్కొని రామునకిచ్చి వేగరమ్ము. నీవేటికీగతి పరాంగనగోరి కృశింతువు? నన్ను మన్నించి, నామాట వినుము. రామచంద్రుని బలపరాక్రమములు యెరిగి తిరిగి వచ్చిన మారీచుడేమిచెప్పెనో మరచితివా? ఇంచుకంతైనా తలపోయకున్నావు.ఏమినాధా! రాముని గెలుచుట యికనీచేత కాదు. చాలును; శౌర్యమును విడచి, సీతామతల్లిని నీతల్లిగా నెంచి, నమస్కరించి మదంబణచుకొని శ్రీరామపాదసరోవరంబు లాశ్రయించి ఓదానవేశ్వరా! ఎదబోరుదలంపక నీపోలు సముద్ధరింపుకొనుము. రాణిని నన్నువిడచి పరరామలజూడకు: ఇంద్రునిగెల్చి యింద్రాణిని తస్కరించితివా? నీకు వరంబులిచ్చిన రుద్రాణిని బలాత్కరించితివా? దురమ్మున రాముని జయింపబోమ్ము. కాని కల్యాణియగుసీతను, జగంబు శబాసనంగ రామునికిచ్చివేయుము. బలముగలవాడు

వైరుల గెలువవచ్చును కాని కులకాంతలపహరింప న్యాయమగునా? శీఘ్రముగా సీతను రామునకొసంగి, లోకమాతను తల్లిగాభావించి, పిమ్మట రాముని శౌర్యము రహింపగా జయింపబొమ్ము. ధనదునిగెల్చుటచేత ధనమదాంధుడవైతివి. మనమున నెంతయో దురభిమానము హెచ్చినచేతను ఘనంబగు ధర్మమార్గమును కానజాలకున్నావు. నీకుపోగాలము దాపరించినది. ఎంతచెప్పిననూ మతిదప్పి చరించుచున్నావు. కాలపురుషుండు, జీవులగడవుజూచి మతిమనోబలంబుల నపహరించును. అహితుండగు కాలుడు, ఇపుడు నీకుసన్నిహితుండాయెను. మృత్యుదేవత నిన్నావహించెనుసుమా! వినుడు. రాముండు పరమాత్ముడు, అనఘుడు, ఆతనిభక్తుడు మహాత్ముడు, అతనినీ, ఆతనిభక్తునీ, గాసిపెట్టెడు దురాత్ములు తప్పక నశింతురు. పెక్కుపలుకులేల దానవప్రభువరేణ్యా! బాణంబుసంధించి వారాశిబంధించియేగుదెంచినవాని యెఱుగనవా? కోతులబంపించినీకొడుకులచంపినట్టివానిఖ్యాతినెఱుగనవా? క్షితిగూల నొకకోల వాలిగూల్చినవానిబలమెరుగవా? భృగుకులాంబుధిసోముడు పరశునిగెల్చినవాని ప్రతిభ వినవా? రాముని ప్రతాపబాణవహ్నికి నీప్రాణము శలభంబువిధమున నర్పింపతలచినావా? చాలు చాలు. నీవు సత్తువింతయునకాక, జీవింపవీలులేక పొలియుదువుగాక అన పకపకనవ్వి దనుజాధింపుడు మండోదరినిజూచి తలలూచీ ఓసఖీ! పనివినియెదనని వేచని వినయానతుండైనవానినివిద్యుజ్జిహ్వుని కనిదరహాసము

జేయుచూ కనుసన్నచే జేరబిలచి కడు[ప్రే]మతో బలుకరించి మనంబున యనుమానము లేకుండా ప్రీతితో నిట్లనియెను. విద్యుజ్జిహ్వా! నా సేవకుడవై విశ్వాసముగలిగి నీవు ఉద్యోగము చేయుచుంటివి. ఔరా! మాయామహావిద్యాశాఖకు, మూలకందమవు. నిర్విఘ్నముగాను, సద్యోవేగముగాను, నీ చతురతకొలదీ కార్యము నొనర్పవలెను. సంగరమున రామలక్ష్మణుల దాకి అప్పుడే వధించి తెచ్చినట్లుదోప, గళముల నుండి నూతనరక్తము స్రవించుచున్న రీతిగా కృత్రిమశిరంబుల సృజించి వేగమే తెమ్ము, అంత విద్యుజ్జిహ్వుడుఉప్పొంగి ఓ దేవా! నేను మాయావిద్యలకు ఘనుడను ఖ్యాతి జెందితిని, నీయాజ్ఞను శిరసావహించి వెంటనే పాలించెదను. నేను హృద్యానవద్యమాయా విద్యాసాగరుండను. నన్ను విద్యాధరాదిసాధ్యులు అసాధ్యుండని పల్కగా సద్యశంబుగంటిని.

రావణుడు రామలక్ష్మణుల కృత్రిమ శిరస్సులను
—; గొంపోయి సీతను భయపెట్టుట. :—

సమరవీరులగు రామలక్ష్మణుల నిజలక్షణములు రహింప శీర్షద్వయంబును తయారుజేసి, రక్తరంజిత మండలాగ్రింబుతోడ, ఇక్కడున్నట్లు యిప్పుడేవస్తును యనుచూ జోహారులొనర్చి యాక్షణమున తననేర్పుకూర్పులు ఘనత యొందగా కపట రామలక్ష్మణుల శిరంబులతోను, ఖడ్గము

తోను రావణుండు సంతసించునట్లుగా యేతెంచేను. ఓవిద్యు జ్జిహ్వా! నేను చాలా సంతసించితిననుచూ వీక్షింపగా సందేహాముండునా? నిజముగా రామలక్ష్మణుల శిరంబులుగానే యున్నవా? హాహాకారము జేసి, తనలోతను సంతసించి, వ్యామోహామునువీడి నన్నుతుదకు ఆపూబోడి వాంఛించునను కొని భళిరా! యనిలేచి దిక్కుల కలయబారిజూచి తలలను గనినవ్వి, తన గుబురుమీాసములనుదువ్వి రిపుభీకరాసిబూని సీతను జూడబోయెను. కాని తనహాని తలంపడాయె. రామలక్ష్మణులు సమరమున నీల్గిరంచూ, దానవులు పరాక్రమమున కపిసేనను దునుమాడి జయంబొందిరని వచించుచూ రావణుడశోకవనమున కేగగా ఆసీతాసాధ్వి ఆభయంకరదృశ్యమును గాంచి భీతిల్లి అనిమిషనేత్రియైభయంకర దృశ్యమును గాంచి యక్కటా! అనఘులకిట్టియాపద తగునాయని నావల్లఘటిల్లెనదాయని వదనంబుద్రిప్పి నిజహస్తయుగంబుజూచి పోపొమ్మని దనుజేశ్వరుని గసరి హా! యని జానకి విహ్వాలాంగియై స్థైమంబుడిగి మైమరచి యరచి, బోరుమనియేడ్చి యాజానకి బాష్పవర్షమును కురిపించి పల్లటిల్లెను. అపుడశోకవనము శోకవనమయ్యెను, అపుడు దానవకాంతుడు సీతాకాంతనజూచి నవ్వి ఓకాంతా! నీకాంతుడు శ్రీకాంతుడా? దేవాంతకుండైన నన్నుగెల్వలేక యమపురి కరిగెను. ఇదిగో కనుగొనుమనెను. ఇదిగో రామలక్ష్మణ్ల తే

రీతినున్నారో వీక్షింపుము, నీయెదుట నిలబెట్టితిని నమ్ముము. ఇంద్రాదు లాశ్చర్యపడగా వారితలల దుంచితిని. ఇవిగో నారి కేశములవలేనున్న వారిశిరంబుల దెచ్చితిని. ఓ సుదతీ! రాముడు రాముడంచూ ఇంకెందుకు శోకించెదవు. మరు వుము. వైరుల దృంచివచ్చితిని, ధృవంబుగా వచించు చున్నాను. నన్నిక మెచ్చుకొమ్ము. ఇచ్చట దిక్కు లేక యెం దుకు కృశించెదవు. ఎంతయేడ్చినా చచ్చినవారు తిరిగిరారు కదా! నిశాచరనాథుండనైన నన్ను వరింతువేని హెచ్చుగ సతతమూ దానవరాజ్యలక్ష్మివై సుఖింతువనెను. ఓమానినీ, నన్నుమాని ఒకమానవునిగోరి యెందుకుతపింతువు? అజ్ఞానివై కలహంబునజచ్చినవాడు లేచివచ్చునా యని యేడ్వక నా నుడి యాలకించి ఘనంబుగానన్ను వరింతువేని సుఖాంభోనిధి నీదులాడెదవు. పుణ్యాజనులు వినుతింపగా యనెను. తప్పనుచూ, ఒప్పనుచూ, నెంచి, ముప్పు జెందక రామునకు బాష్పతర్పణమువిడచి వానిమరచిపొమ్ము. ఇంక నాపట్ట మహిషివై నాయంతిపురిలో హాయిగా సకలసుఖంబు లనుభ వింపుము. నీకు వాడా మగడు? నృపులెల్లరూజూడ నిన్ను పెండ్లాడి వనంబులో విడిచిపెట్టుటకా? అందుచేతనే, వానిని వధించివచ్చితిని, నన్ను మెచ్చి నావాడిమిబోడిమి దలంచు కొని, బ్రహ్మకులంబునబుట్టిన నన్ను జూడవేమి? అసురాధిప్ర గూడిన్ల కీడుమూడునని చేల్పులుబలికిన వారినికొండాడి వధిం చెదను, దానవులచే పరివృతంబైనవనమున నిన్నాతడువిడ

నాడను. అట్టివానిని పతియనిభ్రమించుచున్నావు. కనికరించి నిన్నువలచితిని. అట్టినన్ను ఓజానకీ, కన్నెత్తి జూడవేమి? నీకిదిన్యాయమా? ఈరీతిని యెంతో ప్రేమజూచి, దానవేం ద్రుడుపలికిన సీతామతల్లి ఓనాథా! శ్రీరామచంద్రా యను చూ తెలివితప్పిపడిపోయెను. నగరాడ్పుత్రియని శంభుండు శాంభవితో జెప్పెను, వానిని కనజాలక వానిపలుకులువిన జాలక పృథ్వీపుత్రి నేలంబడియున్న యాదనుజాధీశుండు, ఉద్విగ్నుండయి మాన్పడినిలచిపోయెను, రాతిప్రతిమవలె నున్న నాతిముందర, ఖలుకు బల్కినపలుకులు వనరోదనంబై వ్యర్థమాయెను. వంచకులకార్యక్రమము యిటుల నిష్ఫలంబే యగును.

—♦ కపిసేన, లంకాపట్నంబున ప్రవేశించుట ♦—

జే! రామచంద్రాయనుచూ కపిసేన రయంబున పుర మున జొచ్చెను. రాక్షసరాజుకు యీవార్తదెలసి, సతినిబాసి అంతఃపురంబునకు, హాయగతి చనియెను.

సద్గుణారామయగు విభీషణుగృహారమ సరమ పరమ పాపాత్ముడగు దైత్యవల్లభుండు, సత్వరమే యేగుటనుగాంచి సంతసించి మేలుమేలని జానకిని మేల్కొల్పి, ఓతల్లీ! దానవ మాయ నీవెరుగవా? నీయుల్లంబుతల్లడిల్లగా అసత్యంబు పలి కెను. ముల్లోకములూ సంతసించగా రాముండుపట్టణమున

కేగుదెంచెను, దైత్యభూవిభునకు కాలమాసన్నమయ్యెను మరిచింతించనేటికియనెను. ఓజనకపుత్రీ! వైనతేయుని నొక యీగకూన జెనకతగునా? ఆభార్గవరాముండు మానవుండా? ఈదానవుండాతనిచంపగలడా? నమ్మవద్దని ఓదార్చెను. ఓ సీతామతల్లీ జయ రామభద్రాయని వానరవీరులు విజృంభించి, లంకాపట్టణమును చొచ్చిరి. ఆవార్త వినలేదా? ఆకారణమునసే రావణుండు యిచ్చటనుండి భయపడి దానవశ్రేణి యేమగునోయని మనస్థయిర్యముగోల్పోయి వేగముగా చనియెను. ఓశాతోదరి రాముని రావణుండు గెలువజాలడు, నమ్మము. కృత్రిమకార్యమంచు నే గ్రహించితిని చిత్కళానేత్రుని పవిత్రుని ఒకనీచుడు దాకగశక్తుడౌనా? వానికి ప్రళయకాలమువచ్చినా వచ్చుగాక: మహాత్ములయిన పుణ్యచరిత్రులకు భువిలో యెగ్గుకలుగునా? ఓతల్లీ! రామచంద్రవిభుండొక మానవుండా? జనకునితనుజా! నీవు జగజ్జననివి, నీవు బుడిబుడి, యేడ్పుమాని నన్నుబ్రోవుమమ్మా కాంతామతల్లియనెను. అనిన అభినుతించి ధైర్యము వహించితినని బల్కి శ్రీరాముని దలంచి యాజనకపుత్రి సంతాపంబుడిగి తాల్మిబూనెను.

## అంగదుండు శ్రీరాముని దర్శించి రాయబారఫలితంబు విన్నవించుట

అచట శ్రీరాముం డంగదుని యాదరించి కౌగిటంజేర్చినంత, అంగదుడువంగి, పాదపద్మములకెరంగి అఖిల

కేగుదెంచెను, దైత్యభూవిభునకు కాలమాసన్నమయ్యెను మరిచింతించనేటికియనెను. ఓజనకపుత్రీ! వైనతేయుని నొక యీగకూన జెనకతగునా? ఆభార్గవరాముండు మానవుండా? ఈదానవుండాతనిచంపగలడా? నమ్మవద్దని ఓదార్చెను. ఓ సీతామతల్లీ జయ రామభద్రాయని వానరవీరులు విజృంభించి, లంకాపట్టణమును చొచ్చిరి. ఆవార్త వినలేదా? ఆకారణముననే రావణుండు యిచ్చటనుండి భయపడి దానవశ్రేణి యేమగునోయని మనస్థైర్యముగోల్పోయి వేగముగా చనియెను. ఓశాతోదరి రాముని రావణుండు గెలువజాలడు, నమ్ముము. కృత్రిమకార్యమంచు నే గ్రహించితిని చిత్కళానేత్రుని పవిత్రుని ఒకనీచుడు దాకగశక్తుడౌనా? వానికి ప్రళయకాలమువచ్చినా వచ్చుగాక: మహాత్ములయిన పుణ్యచరిత్రులకు భువిలో యెగ్గుకలుగునా? ఓతల్లీ! రామచంద్రవిభుండొక మానవుండా? జనకునితనుజా! నీవు జగజ్జననివి. నీవు బుడిబుడి, యేడ్పుమాని నన్నుబ్రోవుమమ్మా కాంతామతల్లియనెను. అనిన అభినుతించి ధైర్యము వహించితినని బల్కి శ్రీరాముని దలంచి యాజనకపుత్రి సంతాపంబుడిగి తాల్మిబూనెను.

## అంగదుండు శ్రీరాముని దర్శించి రాయబార ఫలితంబు విన్నవించుట

అచట శ్రీరాముం డంగదుని యాదరించి కౌగిటం జేర్చినంత, అంగదుడువంగి, పాదపద్మములకెరంగి అఖిల

వానరులు వినుచుండగా, నిట్లనిపలికెను, మేటియగువాని నాల్గుకిరీటములూ, మహిమగల నాల్గురాజధర్మములు, వాటిని నీపాదపద్మములవద్దకు పంపియుంటిని, గాన దానవాగ్రిండు యిపుడు పదచ్యుతుండాయెను. వాడు ధర్మహీనుండు; పరమ మూర్ఖుండు, అమరులనుజయించి, గర్వాంధకారమున మునిగి యున్నవాడు, పలుకులకులొంగని బలుండు, ఓరామప్రభో, నిశాచరతిమిరహరణా, వినుము. చెప్పదగినంత వాదించి, చెప్పిచూచినాను, నాబలముచూపించి తిరిగివచ్చినాను, శ్రీరామచంద్రా! పలుపలుకులేల? ఆదనుజవిభుడు జానకిని, మాటలచే విడువడు. ఏగతినైనా, వానిని వధింపకతప్పదు. వాడు బ్రాహ్మణుడూ, ఆగమములు పఠించినమహామహుడూ యని దలంచి ఆహవముమానుట, వీలుపడదు. ఓరఘూద్వహా, జానకినుద్ధరింప, వేగమే కపివీరుల ప్రోత్సహింపుమూ సమ్మతింపుమూ యనియెను,

—♦ శ్రీరాముండు, సంధిచేయరాదని నిశ్చయించుట ♦—

అనవుడు రామచంద్రుడంగదునిబిలచి సంధిపొసగదింక, నీవన్నది నిక్కంబే; ఆహవమున దనుజనాథుని క్షణంబులోవధించి భువిలో ధర్మమును పునఃప్రతిష్ఠించెదను. విబుధసంఘము సన్నుతించునటుల జనకజను బ్రోచెదను. ఓయంగదా! నీవొనర్చు కార్యసరణికి సంతసించితిని, నీవేమికోరెదవో చెప్పుము. నేనొసంగెదననిన తాను శిరంబువంచి వందనమొనర్చె.

కోరినవరంబులిచ్చి బ్రోచెదవీవు, రావణుండు భువినిగూలి నశింపగా గోరెదను. మరియు లోకమాత నిన్ను సత్వరము జేరగా గోరెదను. విబుధలోక మేలనంగ జేకూరెద, నావాంఛితంబు నిన్నుకోరిభజించిన భక్తకోటి సంతసించెదను. నీ పాదసేవజేయుచూ, యేపాపము జెందకుండ నిలజీవింతును. ఓరామా! కరుణాధామా, నాతాపాగ్నుల జల్లార్చుము, నన్ను కాపాడుము. ఆరోగ్యము, భాగ్యము, సకలసౌభాగ్యము ప్రసాదించి సంసారోగ్రానలతాపము కరుణతో చల్లార్చి ధీరమతులయిన సద్భక్తులబోలివ శ్రీరామపాదసరోజయుగ్మమునకు నాచిత్తంబు హత్తించెదను, అనిన యట్లగుగాక యని రాముండు వచించి సంగరంబున దనుజుల సంహరింప సాహసింపుడు, అదను చేకూరెనని యానతిచ్చెను.

## యుద్ధారంభము

శ్రీరాము నానతి విని వానరవ్రజంబు భేరిమ్రోగించి రసురులు బెగ్గడిలగ, రావణుండంత ప్రత్యుత్తరంబుగా, భయదభేరీమృదంగంబుల వాయించ, నియమించెను. ప్రళయ కాలసంరంభములవలే భేరీధ్వనులు దిగంతములందు ధణధణ ధాణంబుగా మ్రోగెను. దశదిశలు మారుమ్రోగుచుండగా పృధ్వీతలంబు గడగడవడంకుచుండగా సముద్రము ఘూర్ణిల్లగా సకలజీవరాసులు భీతిజెందినట్లు వానరబలంబంతయూ

ఆగ్రహించినంత, చల్లనిగాలి వీచె నరవానరముఖస్వేదంబు చల్లారెను. వాయుసుతుండు నల్లడలజూచి, లంకారాజమార్గమున భీకరదుర్నిమిత్తములుదోచగా, దైత్యులు భీతిచే నల్లాడగా, ఆసుగ్రీవుడు, దైత్యసమూహమును జూచెను. లగ్గము దాపరించెను, రఘూద్వహుని జయలక్ష్మి వరించెను. వానర సైన్యము లావుచేవల నుగ్గడించెను. లంకంగల దైత్యులు తల్లడిల్లెను. రవితేజంబున భీకరాననము లుగ్రస్ఫూర్తిదీపింపగా వేల్పులయూహాకారము యేపారగా, దైత్యవీరవరులు రణప్రారంభసంరంభులై, విజృంభించిరి.

ఇది శ్రీలసీరామాయణము, లంకాకాండమందలి
దూతాంగదము సమాప్తము.

శ్రీ రామచంద్రపరబ్రహ్మణే నమః.

# లంకా కాండము

## కుంభకర్ణవధ

—: ప్రార్థన :—

శ్లో॥ సేవ్యంశ్రీరామమంత్రంశ్రవణశుభకరంశ్రేష్ఠసుజ్ఞానిమంత్రం
స్తవ్యంశ్రీరామమంత్రంనరకదురితదుర్వారనిర్ఘాతమంత్రం
భవ్యం శ్రీరామమంత్రం భజతుభజతు సంసారనిస్తారమంత్రం
దివ్యం శ్రీరామమంత్రందివిభువివిలసన్మోక్షరత్నైకమంత్రం.

### రామచంద్రుడు తన వానరసైన్యమును
### —: నాల్గుదిక్కులు ముట్టడించుమని ఆజ్ఞ నొసంగుట. :—

శ్రీరామచంద్రుడు దనుజుల సంరంభమునుజూచి తనసైన్యమును నాలుగుభాగములొనర్చి లంకాపుర నాల్గు ద్వారముల ముట్టడింపుమని, అమరులు సంతసించునట్లుగా, ధైర్యస్థయిర్యములతో, యుద్ధముచేయండనీ ఆజ్ఞాపించెను. మీలో యూధపతులు, నాయకులు కూడా వెడలి దానవ వీరుల మొక్కలబెట్టుడని వచించెను అనవిని సూర్యనంద నుండు హుంకరించి, ఆదనుజుల యేపుగాంచి వానరనాథులను గనుంగొని, రామునానతిగైకొని పావనులయి కార్యమొన ర్చెదము, కీర్తి నార్జింతుము [illegible]. [illegible] దశముఖా

ద్వహుండు అభయంబిచ్చి మాంసాశను ప్రభుండైన రావణుని యాటోపమునుగాంచి భీతిం జెందక హాహాహారిబోరాడుటకు వెనుదీయక ధృతింగోల్పోక స్థయిర్యముతో మీామీా సైన్యములను నాల్గుభాగములుగా విభజింపవలయును. అనిన సుగ్రీవుండు శ్రీరాముని స్మరించి, లక్ష్మణుని బ్రస్తుతించి, సైన్యములను నాల్గుభాగములోనచ్చి నాయకులూ, యోధులు యుద్ధమునకు వెడలిరి. సాహోయనుచూ చెలంగి, శత్రువుల సాధింపగా ఆహావోత్సాహము మేరమీారగా కపులూ, దైత్యులూ, విజృంభించి వారివారి సందేహముల విడచి, తరణవ్యాపార మేపారగా బాహాబాహి బెనంగిరి.

శ్లో. జయత్యతిబలోరామో, లక్ష్మణశ్చమహాబలః,
రాజాజయతిసుగ్రీవో, రాఘవేణాను పాలితః.

అని పల్కుచూ నొక్కుమ్మడి దనుజుల నెదిరించి, నిలచి తర్జించినయంతనే లంకాపురంబంతయూ ననదగతిని కపులధాటి కల్లలనాడెను. దుర్గమంబయి సర్వామరవర్గమునకు భీకరంబయి వరలిన లంకాదుర్గము నిర్భయవానరదోర్గర్వమునకు సడలి తొట్రిల్లెను. ఓియని ముమ్మడీకొని కడింది మగంటిమి జూపలేమి దైతేయులు వానరవిధేయులరై బ్రతుకదలచినారా? అమరాదిసురల జయించినాడట మీా రావణుండు. వాడు మాయెదుటపడక మాపోట్లకుతాళక దాగియుండెనా యని యడిగిరి.

అపుడు విలయకాలుండైననీలుండు వడిగాహుంకరించి యుహంకారావేశుండై దుర్గపూర్వభాగంబును రక్షింపపూనిన

బలుని అతికాయుని వ్యాఘ్రమువలె పైబడిపట్లెను. తక్షణమే దుర్గము దక్షిణద్వారపాలుండగు మహోదరుని, అంగదుండెదిరించిపశ్చిమద్వారపాలుండగు మేఘనాధుని(ఇంద్రజిత్తు)మీారి సామీారిదాకెను. ఉత్తరద్వారముననిల్చి, యహంకృతితో మెలంగులంకానాథునిపీక్షించి, కోపంబెసగ పరితాపమొప్ప సగ రాముండు చాపమునుబూని యేనుగునుగనినసింగంబు చాడ్పున శీఘ్రముగా దాఁకెను.

## —◆ రామరావణసంవాదము ◆—

రమ్మని కాచుకొమ్మని, దురమ్మున మమ్మెదిరించి, స్థయిర్యమును బోరుమాయని రాముండు బల్కిన రావణుడొకింతజంకి ధైర్యమును తెచ్చుకొని అలమునందు, మమ్ము రెండు కండ్లుగలవాడు జయింపగలడాయనెను. పొల్లుపడి పుచ్చి చివికిన విల్లువిరిచి శివునివిల్లువిరచితినని సిగ్గులేక చాటుకొందువు; నాతోడ బోరాడదలంతువేని ఒకమారు కైలాసమెత్తి రమ్ము. పడతినిజంపుటో బడుగుబాపని నొక్కనిధిక్కరించుటో అడగి మడంగి పొంచి వానరునివధించుటో యనుకొంటివికాబోలు. ఓనరవానరోత్తమా! సతినియేలుకొనలేక గోల్పడి ఇపుడేటికిటువచ్చితివియనెను. ఏలుకొనలేక యడవినిగోల్పడినవనితను కనికరించి జేకొంటిని. పంజరమందున్న రామచిలుకవలెనున్న సీతకై సిగ్గులేకవస్తివా రామా? ఊరిపొలిమేర దొరకిన యువిదను తెచ్చి కూతురనుకొని పెంచి జడదారులకూత లాలకించి ఆజనకుండు తనకీడుబాపుకొనుటకై నీకిచ్చెను. నీవు

యేలుకోలేక అడవిలో విడిచితివి. నీవు వెంగలీడగు సుగ్రీవు నాశ్రయించి వీరవరులనుకొని వానరమూకతోడ యుద్ధమునకు తగుదుననుచూవచ్చితివి. సరే యుద్ధమునకై నిలువుమనిన ఆయినకులాధీశుండునవ్వి యిట్లనెను. తగవుపరిష్కరింపగల ధర్మపరుండవు దిక్కుమాలిన మగువల నేలుకొమ్మని ఆబ్రహ్మ త్వాన్మద్ధలిని నిన్ను సృజించెనుకాబోలు నీమగతనం బెట్టిదో యిపుడు మాకొకింత నెరింగింపుము నీబలముజూపుము కాని మాటలు పెక్కులాడిన లాభమేమి? ప్రాతచదువులజదివిన బలేపండితుడవు, నీకు ప్రత్యుత్తరంబీయ నేరను యనుచూ ఇనకులదీపకుండు యలిగి విల్లెక్కువెట్టి శరమును సంధించగా నారాక్షసవిభుండు ఓరీ నరుడా! పోపోరా! ఒక్కమ్మడి విల్లెక్కుబెట్టి నిల్చినంతమాత్రాన భీతిల్లుదుననుకొంటివా? నాయెక్కువ నీవేమెరుంగుదువు? ఆముక్కంటే యెరుంగుగాక! మాట్లాడనేర్చిన మర్కటంబులతో మానవుండువచ్చి మమ్ము దాకడమా? తగనివాళ్లతో మాకు యీజగడంబు ప్రాప్తించినది. నృపులు నరులు వానరులు మాతోసాటియైన రిపులా? అనుచూ తన మీసములు దువ్వి యాగ్రహించి దానవులంజూచి పురిగొల్పి మానవులను శిక్షించి యెలమిభక్షింపుడనిన వెంటనే దైత్యాంతకుడైన శ్రీరాముడు శరంబు విడచెను. అంతతో చాలించక అయోధ్యనాథుండు ఆక్షణముననే శరపరంపర గురిపించె శక్తికొలది, రక్కసులంత గగ్గోలుపెట్టుచూ గోలుగోలునయేడ్చి ఉక్కుదక్కి దిక్కులకు పారిపోవసాగిరి.

శ్లో. జయత్యతిబలోరామో, లక్ష్మణశ్చ మహాబలః
రాజాజయతి సుగ్రీవో, రాఘవేణానుపాలితః.

అనుచూ, వానరులెల్లరూ నాక్రమించి చెలగి గర్జించి పాషాణములను విసరి రక్కసులమీరి లగ్గలకెక్కినంత కోలాహలంబు లంకలోబుట్టించిరి. అంతనాయసురవిభుడు దురభిమానంబున అమితకోలాహలంబువిని శత్రువులదౌర్జన్యమును గాంచి యాగ్రహించి ఔడుగరచి యసురులంజూచి యిట్లనియెను. పోగరుపోతులై మానవులు నగంబును దాకినటుల మమ్ము దుర్మదంబుచే దాకెను. ఓ దానవులారా! మీప్రతిష్ఠ వసుంధరలో శాశ్వితముగా నిలుచునట్లు వానరభల్లూకముల జంపి మెసంగుడనెను. ఆధాత వానరభల్లూకములను దానవులకు భోజనముగా సృజించెను. మానవునిధర్మమంటూ మన దానవులకు గొప్పవిందు చేకూరినదియనెను. అనుచూ దైత్యులను పురిగొల్పి, యసురనాథుడు లావుమెరయ భూరిశరంబులను పుంఖానుపుంఖములుగా కపిసేనతడబడగా సంధించెను జ్యానాదంబు నబోంతరాళములవ్యాపించి ఘూర్నెల్లగా కపిసేనంగాంచి గర్వించి రక్షోనాథుండు అమరులు భయమొందునట్లు దైత్యులను ప్రేరేపించుచూ ఆరఘురామచంద్రుని దార్కొనియెను. శరాసనప్రయోగమున కలిగిన అపారమైన ధ్వనికి యడలి సడలి యుద్ధమున నాటుంపాకకోటినిలువ నిలింపారి నిలుంపులు సంచలింప నిట్లువచించెను. మూషికము వేదండంబునెదిర్చెను. (ఏనుగును) అన్నట్లు నిష్కారణ

ముగా కాలదండంబును వ్యర్థంబుగానేశితిని. ఓరామా! నా దండను సురాదులకైనా నిలువశక్యమా? నాకోదండప్రవిముక్తబాణవేడిమికి ముల్లోకంబులలో నెవ్వరయినా ప్రాణములను గోల్పోవరా? బడవా ఒక్కదెబ్బకు తడబడవా? మతిచెడికపులూ భల్లూకములూ వీరులనుచూ నమ్మిన చెడిపోవా? బ్రతికిపొమ్ము, నేనొకచేడియ నీకులభించును యనెను. హైసరే యనుచూ వానరులందరిని దోడ్కొనివస్తివా? నీవు నాసరి వాడవా? రణభీముండని నుతికెక్కినన్ను దైత్యకేసరిని ఆ శివుడైనా జయింపగలడా? నీవు నన్నుదాకినచో డింభకా సొమ్మసిల్లి పృథివిపైబడి చచ్చెదవుసుమా; బలుండగు వానరలకు నేను తలమానికనని తలపోయక నన్ను తాకదలబెట్టితివా? నీతల నిలుపుకొన్నచో యడవులందు బలుసాకులదినియైనా బ్రతుకుదువుగదా? పరునియింటనున్న పద్మాక్షి నాసించి ఓరిబుద్ధిహీనా పోరుసల్పిచావనేల? నీకుకావలసినేని వెదకి మంచిపడతినొకదానిని తెచ్చి నీకు ధారపోతును గాన వేగమే వెడలిపొమ్ము.

పడుచుదనంపు తెంపున పాడిదలంపక పోతరించి, గడిమీరి పోరగవచ్చుటేగాక ఒక్కబాణమును తూణమునుండి తీసి దొడగితివి. నెవ్వడి గలవాడవేని పారిపోకు; నినుమోహరించెదను. అగుమా యనెను.

—: సుగ్రీవుడు రావణుని దూరుట :—

అనిన సుగ్రీవుడాగ్రహించి కనులగెంజాయ దీపింప గనలి నిలువగా వెరపుగొల్పెడు మెరుపుబోలు మందహాసంబు

జేసె సమర్థవుండు. అంత సుగ్రీవుడు అధికాట్టహాసము జేసి అసురవిభుని ధిక్కరించి యిట్లనియెను. సగము చచ్చిన వాడవు, నీకు సన్నిపాత మావటిల్లెకాబోలు, కానిలెందుకర చెదవు? పులికిదెబ్బకు బెబ్బులి బొబ్బరించునటుల రాముని బాణమునకు అడలి సడలి తల్లడిల్లుచు ప్రేలెదవు ప్రల్లదము లను. నీ ప్రల్లదనము చెల్లదికను. లోకకంటకు లిరువురిలో నొకడు వాలి హతమాయె నొక్కబాణమునను, రెండవపాపా త్ముడవు లేదిమ్మరి చావనున్నాడవు నేడు, నిస్సంశయమనెను. తెగువగల్గి పోరుసల్పుగల వానరధీరులు వెంటరాగా గుణ ధాముడు, సంగరభీముడు, రాముడు సీతామతల్లిని గ్రహింప వచ్చెను. అమరసంఘము సంతసింపగా, జగము నుతింపగా, నీదురభిమానము అణంపగా నిన్నువధింపగా నాతడు ఇపుడు విజృంభించును. వజ్రి వజ్రంబు పశుపతిశూలనయనవహ్ని, కాలదండంబు బ్రహ్మనాత్రి. చక్రిచక్రంబు వ్యర్థమైతే అగునుగాక. ఓ దానవనాథా! రామబాణము అమోఘమని తెలిసికొనుము. అది వ్యర్థముగాపోదు సుమా. కరవాల భిండి వాలాది భీకరాయుధముల గలవారమని గర్వించి ఈకపులు ఆయుధవిహీనులని యెంచి అతిశయింపకురా దానవాధమా! నీకు కాలమాసన్నమాయెరా, దశకంధరా, మీదానవకుల మంతయూ మంటగలపవచ్చిన వానరవీరబృందము మాది. మీభిండివాల కరవాలముల గడ్డిపోచకంటే హీనముగాజూచు వారము. ఆజిలో మాపరాక్రమము మీకు తెలియగలదు

అనుచూ తనవాలంబుద్రిప్పి ఆవనుజవీరులపైఁబడి రావణా
సురుని దన్నినంత యారాక్షసనాధునానతిని అసురవరులు,
కపివరేణ్యుని కట్టలుక ముట్టడించిరి. అగ్రజన్ముని చంపించు
నట్టి ఖలుడు మానవునిగొల్చిన బానిసీడు, సుగ్రీవుడనుపేరిట
గోతి వీడు అనుచూ శరంబుసంధించి, విడువకుడంచుహెచ్చ
రించె నారాక్షవిభుడు. శూలము ద్రిప్పి, శూలివలె శూర
వరుడు కపీంద్రుడంతట తనవాలము ద్రిప్పిత్రిప్పి, దానవుల
గొట్టినంతనే రావణుడు కాలునివలేమండిపడి వానరులు తల్ల
డిల్లునట్లు తూపులను వదలెను. రాముడు వాలితమ్ముని పరా
క్రమము కనుగొననెంచి సంగ్రామమును చూచుచుండగా
కపికాంతుడు రాముని యుద్దేశమును గ్రహించి తాను వీర
విహారమొనర్చుచూ దానవస్తోమమును సంహరించి, "రిపు
దుర్జయుండు" అనుబిరుదు సంపాదించెను.

అతడు శూలాయుధుండు; ఇతడు వాలాయుధుండు
అతనికంటే యీతనే అధికబలుండు. అతండు కాలగ్రీవుండు
ఇతడు సుగ్రీవుండు, అతనికంటె ఈతనే అధికతముడు అతడు
శంకరు డీతడహితనాశంకరుడు; అతనికంటె ఈతనేఆగ్రహో
గ్రుడు అతడు పంచాస్యుండు, ఇతడాజిపంచాస్యుడు అతని
కంటె ఈతనే అతులవీరుడు; అతడు ముక్కంటియగుగాక
ఇతనికంటె యెంతఘనుడు? శ్రీవరుడై సమస్తసురశేఖరుడై
నుతిగొన్న యాహయగ్రీవుడు రాఘవుండఖిలకేశకులాధిపు
డైనహా సుగ్రీవుడు శాపదగ్ధుడయి శాపగొనున్న యీదశ

గ్రీవుడుపోరి యేకరణి శూలముబూనిగెల్చునో వ్యాళరాడ్గ్రి
వుడువచ్చినిల్చినను విరించి యెన్నివరంబులిచ్చిననూ గెల్వజా
లడనెను.

—• రావణసుగ్రీవులయుద్ధము. •—

అనుచూ నమరులుకొనియాడ, విని ఆగ్రహచిత్తుడై అమోఘసాయకము వింటసంధించి, రక్కసులరేడు సరభసముతో కపివరేణ్యునిడార్కొనియెను. ఆవెంటనే కపివతంసుడు స్వీయకులప్రతాపమును బేర్కొని నన్నుజయింపగలవీరుడవ్వరాయని మల్లచరచుచూ దైత్యనాయకునిసేనను తృణీకరించుచూ, రఘురామశేఖరుండు హెచ్చరించగా రావణుని రథంబుజేరుకొనెను. ఓరావణాయని సంబోధించి నేను శూలికి భక్తుడను, దనుజవీరుండనగు నిన్ను గెల్చినవాలికి తమ్ముడను భవాంబుధిపాపపంకనిర్మాలికి నంశమాలికి పుత్రుడను, శ్రీవనమాలికి మిత్రుడను, ఓరిరావణా మీదానవాళిని వధించి కాళీదేవికి బలిగానొసంగెదను. అనెను.

అనుచూ కుప్పించి, దైత్యనాథునివిల్లు తనవాలముచే దూల్చి వక్షంబును దన్నబోయినంత దైత్యసమూహము ఆ కపీంద్రునిపై నొక్కమొగిని విరుచుకబడిరి. తళతళలాడు నాయుధశతంబులచే దెబ్బతిన్న బెబ్బులులచందమున దనుజపుంగవులెల్లరూ నాక్రమించి నిశ్చలుండయి జంకుదక్కి కపిసత్తముండెంతయో విక్రమించి దోర్బలమునుజూపి బడలి శ్రీరాముని మనంబున దలంచె నత్తరిని-

గ్రీవుడుపోరి యేకరణి శూలముబూనిగెల్చునో వ్యాళశాద్రి
వుడువచ్చినిల్చినను విరించి యెన్నివరంబులిచ్చిననూ గెల్వజా
లడనెను.

—♦ రావణసుగ్రీవులయుద్ధము. ♦—

అనుచూ నమరులుకొనియాడ, విని ఆగ్రహచిత్తుడై
అమోఘసాయకము వింటసంధించి, రక్కసులరేడు సరభస
ముతో కపివరేణ్యునిదాకొనియెను. ఆవెంటనే కపివతంసుడు
స్వీయకులప్రతాపమును బేర్కొని నన్నుజయింపగలవీరు
డవురాయని మల్లచరచుచూ దైత్యనాయకునిసేనను తృణీక
రించుచూ, రఘురామశేఖరుండు హెచ్చరించగా రావణుని
రథంబుజేరుకొనెను. ఓరావణాయని సంబోధించి నేను శూ
లికి భక్తుడను, దనుజవీరుండనగు నిన్ను గెల్చినవాలికి
తమ్ముడను భవాంబుధిపాపపంకనిర్మూలికి వంశమాలికి పుత్రు
డను, శ్రీవనమాలికి మిత్రుడను, ఓరిరావణా మీదానవాళిని
వధించి కాళీదేవికి బలిగానొసంగెదను. అనెను.

అనుచూ కుప్పించి, దైత్యనాథునివిల్లు తనవాలముచే
దూల్చి వక్షంబును దన్నబోయినంత దైత్యసమూహము ఆ
కపీంద్రునిపై నొక్కుమొగిని విరుచుకబడిరి. తళతళలాడు
నాయుధశతంబులచే దెబ్బతిన్న బెబ్బులులచందమున దనుజ
పుంగవులెల్లరూ నాక్రమించి నిశ్చలుండయి జంకుదక్కి కపి
సత్తముండెంతయో విక్రమించి దోర్బలమునుజూపి బడలి
శ్రీరాముని మనంబున దలంచె నత్తరిని-

—♦ రామ, రావణుల యుద్ధము ♦—

తరుణమిదెయంచు మిత్రునిబ్రోవ నెంచి కోదండమును బూని, భీకరబాణంబులు వేనకువేలువిడచి, రాక్షసశ్రేణిని బోకార్చుచున్న రఘూత్తంసునెదిర్చి, నానాబాణసంతానము, కాలాంతకునివలె రాక్షసరాజుప్రయోగించెను. కోట బురుజులు కాపాడుకొనుచూ, అసురవరులు ఘోరయుద్ధము చేయుచుండగా సురలువినుతించునట్లు నరవానరులు రాక్షసులుదాకగా, అంతకంతకూ, పోరుదెప్పరంబాయెను. టంకారములమీరుహుంకారములతో సంగ్రామభేరి మ్రోఁగెను, అఖిలదిశాచక్రమల్లాడగాజేసె వానరభుజాస్ఫాలనంబు, ఆకుల హృదయంబు వ్యాకులమొందించెను. ఆతుధానాయుధధాటి ధరణీతలంబెల్ల తల్లడిల్లగజేసె సమరభల్లూకపాషాణవృష్టి దనుజవానరయుద్ధ మతిశయిల్లె, అఖిలలోకంబు భీతావహంబు జెందెను. రాఘవరాముని మీరవలెనని రావణుండు, రావణుని మీరవలెనని రాఘవుండు, అన్యోన్యవిజయంబులకై ఘోరముగా పోరుసల్పుచుండిరి. రామరావణయుద్ధము ఘోరరూపముదాల్చెను.

—♦ రామరావణయుద్ధము తీవ్రరూపము దాల్చుట ♦—

రామునకు ఘోరసంగ్రామభీమునకు, వానరవీరులంతా విజయమనిరి. రావణునకు త్రిలోకవిద్రావణునకు దానవవీరులంతా విజయమనిరి. ఆదానవ వానరవీరకోటులు ఘోరాహవకేళికిదొడరినంతనే దిక్కులుసంచరించినవి. రణాంగణ

ధ్వనులు గర్జనలవలెమ్రోగెను ఫణీంద్రుని అగ్నిజ్వాలలవంటి బుస్సలతో గుణరావాన్వితరోదశీకుహరంబైకోలాహలోద్వేలమై రణభూమి గర్జత్పుష్కలావర్తమై యొప్పెను. కుండలీకృతచండకోదండకాండశరగణంబులను వీరవానరమహోజ్వలజ్వాలను నణచెను. యాలోకవిద్రావణుండయిన రావణుండు భూఖండంబంతయూ తనకిరణసంచయముచే కాల్చి వేడిని విరజిల్లుచున్న మార్తాండమండలమో బహుభీకరానలపాషాణఖండితబ్రహ్మాండభాండాగ్నిపర్వతమో ఆత్మభూహరణార్థహరనయనోద్ధూత కరికలాపాలయంబో కబళితాఖిలజీవకల్పాంతమృత్యుభీషణకాలఫణిఫణామణిగణంబో, ఘనగుహాతుల్యభీకరశతఘ్నికా వినిర్గతలోహకందుకంబో యనునట్లు దుర్నిరీక్ష్య ప్రతాపాధికమున రావణునిముఖకాంతి వర్ణనాతీతమాయెను. దశముఖములు యేకవదనమై దిశలందు ప్రళయకాలాగ్నిమార్తాండబింబంబులీలగ్రాలెను. ఓగిరితనూజా, పార్వతీ, అప్పుడు బహుశరాసనప్రవిముక్తబాణకోటికి రణసముదాయమయ్యెను. ఆముష్టితాళితైరావణుండు భయదసంవర్తపావకజ్వాలలనగ యముని దంష్ట్రలబోలు బాణంబులను ప్రయోగించెను.

రాచవాని యమోఘనారాచములను కాచుకొనుచూ రథములజూచుకొనుచు సేనపాడుగాకుండ కాపాడుకొనుచు రావణుడుగ్రమూర్తియై రణమొనర్చెను, ప్రణుతికెక్కినవీరుల ప్రతిఘటించి, వీరవిహారము సేయుచుండగా రావణుని అమోఘ

విక్రమక్రమముజూచి రాముడు మేలుమేలని మెచ్చుకొనియెను ప్రళయకాలమార్తాండుని చందమున నొప్పె, రావణుని నేత్ర ద్వంద్వమూ, ఆశ్యము ప్రజ్వలితమై బహుభీకరమయి యవాచ్యమై ప్రకాశించెను. దృష్టులు బాణసమూహమొక్కటరి తోడొక్కనిదాకునట్లయి, ఔరౌరా నాతరమా రావణుని దుర్ధర్ష ప్రతాపము చూచివచింపుటకుయనెను. ఇంతటివీర వర్యునివధించెదననుకో తిరిగీ యీభువిని వాక్కాంతుడు, వీనిబోలిన జగన్నుతవీరుని సృజింపగల్గునా! పంతమునుబూని నాకాంతకై వచ్చితినిగాక ఆవిరించి వంశభ్రాస్వాంతుని పండితుని సురలెంతయేడ్చినా చంపుదునా! అనుచూ శ్రీరాముడుచింతించి ఆహవముతగదనియెంచి విముఖతతో మగిడినంత...

శ్రీరాముడు రావణుని యుద్ధతీవ్రతకు జంకి చింతతో

—ర మ గ డు ట ర—

వీరదానవోద్రేకము మేరమీరెను దేవవిభు డొక్కింత యాత్మలోదిగులుపడెను. ఆదినారాయణుడనేఖ్యాతిగన్న రామచంద్రుని పరాక్రమంబు వ్యర్థంబైనచో, సృష్టిగల జీవరాసుల నెల్లజెరపకుండా రావణుండు బ్రతుకనిచ్చునా!

—: దేవతాదిఋషులు తల్లడిల్లుట :—

సంతానమేమియగునో చింతామణి కేమిదిక్కు? సంతాపము మేరమీరినది. కతనుతమంది దనుజకాంతుని జంపకుండ శ్రీరాముడు విముఖతజెంది విరమింప, వానరసేన

వీరక్తిజెందెను. సురవైరిసేన మిక్కిలిధృతితో బోరజొచ్చెను. సురవిభుండు గని తల్లడిల్లుచూ గురువర్యుడగు బృహస్పతిని జేరి, జరిగిన యుదంతమంతయూ చెప్పుచుండగా అందరూ విని మనకిక ముప్పువదప్పదని భీతిల్లిరి. రంభ తనపైటను సవరించుకొనుచూ భయపడిన లేడికన్నులవలే తనచూపులు నిగుడ్చుచూ పగుపులిడెను. అప్సరసలందరూ నచ్చెరువొందుచుండగా ఊర్వసి యెచటనో దాగుకొనియెను. మానహానియొనర్పకుండా నన్ను విడుచునాయని శచీదేవి యేడ్వసాగెను. ఈగజిబిజిని పరికించి వెంటనే కామధేనువు శివుని నందివాహనమును ఆశ్రయించెను. రావణుని పేరువిని ఐరావతము బెదరిపోయెను. కుబేరుండు తనధనమెల్ల నేలనుపూడ్చివేసి, శివునివద్ద తలదాచుకొనియెను. మన్మథుండు సేనను కూర్చుటకై సంభ్రమించెను విబుధసంఘము వికలచిత్తులై విలపించి వెడలుచుండగా వేల్పులగురువు యీసంఘటన యంతయూ పరికించి వెరవకుడనియూ, నిలువుడనియూ పలికి నోదార్చెను. రావణసంహారార్థమై రాఘవు డవతరించెను. వానిజన్మంబు వ్యర్థముకానేరదు. అదిగో రావణుడు రాఘవుని యుద్ధమునకురమ్మని బిల్చుచున్నాడు చూడుడని బృహస్పతి పలికెను.

రావణుడు శ్రీరాముని యుద్ధమొనర్ప

—: తిరిగి రమ్మని కేకొట్టుట. :—

రాముడు నాధాటికోర్వజాలక, డాగెనో పారిపోయెనో భీతిల్లెనో మరి నాతో పోరాడజాలడో వానిరవీరుల రక్తంబు

దాని, జల్లాడంజాలిన దైత్యసంచయముపై నస్త్రంబులు సంధింపడా? ఏడీ రాముడు? మాధవుండట ఎచ్చట దాగుకొనెను? హెచ్చుమెప్పులు బడసిన యెంతటి వీరుడయినా, నాచిచ్చర వాడితూపులకు చేడ్పడి, కీడ్పడి, చావకుండునా? లచ్చిమగుడైనా సరే, నృపులనూ, కపులనూ వధింపకుండునా? పరమేశ్వరుడు డగ్గరించినా, యెచ్చటనయినా దాగుకొనినా వానిని విడువను అనుచూ, పెద్దపులి చందాన అసురవిభుడు రాఘవుని దరిజేరి చలరేగి రజ్జులాడి రణమునకువచ్చి దనుజ మారణ మొనర్పక యిచ్చట దాగితివేమని యిట్లనియెను. లావుచేవలులేని లలనతో కలహించి (తాటకి) గెలుపొందుట అదియొక గెలుపా? చివికిపోయిన విల్లువంచి, శివునిచాపము విరిచితినని చాటుకొనుటొక జయముకాదు. పుడిమిచే మది తప్పిన భూసురునిదాకి మెప్పొందుట ఒకమెప్పుకాదు. వేట కానివలె పొంచుండి బోకార్చుటదియొక గొప్పకాదు. కాని కైలాసమెత్తిన నాకోదండ చండకాండకోటిధాటికి నోర్చి నట్టి సాటిలేని పోటరివని నిన్ను నే మెచ్చుకొనుచున్నాను. పారావీర పరీతభూతలమున ప్రఖ్యాతిగన్నట్టి వీరాగ్రేసరులెందరో నన్ను ప్రశంసించుచూ మడసిరి. హాహారాహారి బెనంగ జాలిన మహావీరుడవైతే ఓరాఘవా వేగమేరారా. రావణుని సంగ్రామనైపుణ్యము వీక్షింతువు. అనేక చక్రవర్తులను వధించితిని. రణమున ఖేచరులను భీతిల్ల ఖ్యాతిగాంచితిని, మహాశస్త్రాస్త్రముల సంధించుటలో ప్రఖ్యాతిజెందితిని. నీవు

నరమాత్రుడవు, సూక్ష్మగాత్రుడవు, నన్ను దండించి ఖండింప నీతరమా? నన్ను జయింప నీకు కాదు, ఆరఘాధ్వరధ్వంసి కయినా శక్యమగు ననుకొంటివా? ఓదనుజాధీశా! నన్ను రక్షింపుమనుచూ లేచి, కరములమోడ్చి మొక్కినన్నూ, కనికరించి నిన్ను వధింపక విడువను. ఇది నిశ్చయమనిన ఇనకులుండు నవ్వి యిట్లనియెను.

శ్రీరాముడు విజృంభించి ముందుగా

—: రావణునికి హితోపదేశ మొనర్చుట :—

అంతటివాడవౌదువు ఓ యసురాంతకా! నీవెంతటివాడవైతేనేమి, పరార్థ, పరకాంతల వంచనవృత్తి అతి హేయముకాదా? ఆదుర్జయ శౌర్యసంపదలను, కాంతలను దొంగలించుటకు వినియోగము సేయవచ్చునా? నీవన్నట్లు నిక్కముగా నేను నరుడనే. సందేహములేదు. కాని వసుధలో గల బలహీనులనందరిని సంహరింపతగునా? చేవగలవాడనని బల్కి చేడెలబట్టి బలాత్కరింతువా. ఓరి రావణా! నీవు బ్రహ్మకులమువాడవు ధర్మమునుచెప్పము, నీకు మ్రొక్కెదననెను. నేను బలహీనుడయిన నరుడను. నన్ను యుద్ధమునగెలచినా సంహరించినా నీకేమిఘనత? గనుక నాభార్యను నాకిచ్చి చనుము. సంధికిరమ్ము, మనకెందుకీ రంధి యనెను. అస్త్ర శస్త్ర వేదశాస్త్రములందు మేటియగు నీవు ఛీఛీచరితిని మెలగదగునా? యనిన అసురవిభుడు మేల్మేలని అట్టహాస మొనర్చుచూ ఇట్లనియెను. రంభతో పరకాంతానురక్తి

నాకు విడచెను. నాపడుచుతనముచెల్లి వయసు ముదిరినది. రామా! పెక్కుమాటలెందుకు? నీతోపోరాడదలచి నీవెలదిని తెచ్చినాడను. రాఘవుడు నరుడుకాడనియూ, ఆదివిష్ణునే యనియూ పరిపరివిధాలా భూమీశ్వరులు, భూసురులు, మునీశ్వరులు ప్రశంసింపగా వినుచుంటిని. నీబిరుదు లేపాటివో చూచెదను. నిలువుమా! దుర్భరమా రావణశత్రుమారణ రణప్రారంభసంరంభమును వీక్షింపుమా యనెను. ఓనర వరేణ్యా! కొందరన్నట్లు నీవు ముకుందుని అంశలో పుడమిని యవతరించినటుల వింటున్నాను. అదియే నిజమైతే రమ్ము, రమ్మిక తడవెందుకు. మోక్షసామ్రాజ్యలక్ష్మి నన్నువరింపక విడచునా? సీత యెంతటి సద్గుణసీలయో పరీక్షించినాడను. ఇపుడు రాముని పరికింపనెంచినాడను, నీవు క్షత్రియుడవు, నేను బ్రాహ్మణుడను. ఓనరవరా! నాకు రణభిక్షపెట్టుమని యడిగెను.

—: రావణుడు యుద్ధముతప్ప సంధి నొల్లకుండుట :—

అంత చాపంబెందుకు? ఇంత సైన్యమెందుకు? రంధికి వచ్చి సంధియెందుకు, చంకదుడ్డు శరణార్థివైతివా? నిన్ను బొడువక విడువననెను. బ్రతికియుండెనా వాలి నాపక్షముండు నని జడసి పొంచుండి యణచినావు. నీయొండ నర్కసుతుడు కొండతవాడుండ యెందుకు జంకుచున్నావు? సమరమునకు సిద్ధమగుము మాయమర్మములు లంకలో తెలసుకొని రమ్మని దూతనుబంపి నాపురము కాల్పించినావు. హనుమనంతటి

వీరుడు నీకు యాశ్రితుడైయుండగా జంకెదవేల రామా! సమ
రమునకురమ్ము, అన్ననుజంపి రాజ్యము నీకర్పింతునని యాశ
సుగ్రీవునకుజూపి చేరదీస్తివి. ఇంక మావిభీషణుడు లంక
యొక్క మర్మములెల్ల నీకెరిగించును. జంకనేలరామా! సమ
రమునకురమ్ము. జలధిదాటివచ్చి సంధియనివచించి ప్రల్ల
దనముగల బంటునుపంపితివి. అంతటిఅంగదుడు దోర్బలాం
గదుడుండ జంకనేల రామా. సమరమునకురమ్ము. నీతిపరుడ
వని నీయాజ్ఞను తలదాల్చి ఆడుదానినిబట్టి వికృతిగాజేసెను.
అంతబలాఢ్యుడు నీతమ్ముడు లక్ష్మణుడుండ జంకనేలరామా.
సమరమునకు రమ్ము. వనములందు, పర్వతములందు ఆకులల
ములతిని బ్రతుకు వానరులెల్లరూం ప్రోత్సహింపగా వనధిని
దాటివచ్చి భువిలో బాపనపోటు, కప్పకాటు యెట్టివోచూత
మని, త్రిజగన్నుతవీరుండగు నన్ను వధింపనెంచి ఇపుడు
వెనుదీయనేటికి రామా! సమరమునకు రమ్ము.

—: రావణునకు శ్రీరాముడు తత్త్వోపదేశముచేయుట :—

అనినవిని రాముడిట్లనియెను. ఆదిలో దానవిని చంపి
తిని, శత్రుజీవనుడని బ్రాహ్మణుని గెలిచితిని. వాలినివధించి
తపించితిని, నీవు పావనుడవు, శూలికి భక్తుడవు, బ్రహ్మ
కులుడవు, నిన్నుజంప నాచేతులు రాకున్నవి గాన నీకు
మ్రొక్కెదను, యుద్ధమునుమానుము. "ఇందుగల డందు
లేడను" సందియమువలదు. భగవంతు డెల్లెడలాగలడు! తా
నఖిల జీవరాశులయందు నలరుచుండును. అనఘా! మనలో

బలాఢ్యులెవరు? బలహీనులెవరు? బ్రిహ్మకులోద్భవుండవు, పండితుడవు, వేదభాష్యము జెప్పిన విభుధుండవు, "ఆత్మవత్సర్వ భూతాని" యనునార్యోక్తి వ్యర్థమొనరింప నీయంతవానికి తగునా? మద్యమునువిడచి, మత్స్యమాంసములను తినుట మాని, ఆశలను వదలి, మోహమును త్యజించి, శాంతభావమున సతతమూ సంచరింపుము. నీపాదధూళి నాశిరమున దాల్తును. ఓ దానవనాథా! నిన్ను వధించి నీతమ్మునకులంకా రాజ్య మిచ్చెదనని వాగ్దాన మిచ్చియున్నాను. అది తథ్యమే యైననూ హానియేమి? నాజానకిని నాకొసగి సత్యపథమున రాజ్యమేలుము. నీసహోదరునకు నారాజ్య సర్వస్వమంతయూ నొసంగి మాటనిల్పుకొనెదను. అనిన దనుజనాథుండు నవ్వి ఇనకులదీపకునిజూచి తలలూచి యిట్లనియెను. వాదము వినోదమూ మాకు మోదమగునా? శుష్కనిర్వేదముచే, ఖేదమణగదనెను. ఈవేదాంతముః కట్టిపెట్టుము, ఔరా! నీ కెవ్వడీవైరాగ్యముబోధించెను.

రావణుడు తాబట్టినకుందేటికి మూడేకాళ్ళన్నట్లు

—: యుద్ధమేశరణ్యమని పట్టువిడువకుండుట. :—

ఈవేదవాదములు నేనెరుగనివా? రావా? నాతో యుద్ధమొనర్పజాలవా? నీజగత్ప్రఖ్యాత కోదండ విద్యా వైశద్యముజూపి గైకొనుము కాంతారత్నమును రాజ్యమును అనెను. సద్యశ్శిరాసనుండగయి, శౌర్యము, ధైర్యము, భాసిలగా, జగత్పూజ్యపరాక్రిమమున పోరి జయింపుము. నన్ను

ఎథించి నీలతాంగిని సామ్రాజ్యమును గొనుమా, రాఘవా! అనుమానింపకుము. రాజ్యము వీరభోజ్యమను ప్రాజ్ఞుల వాక్యము రిక్తయగునా? మహికి భారము మేరమీరెను, ఇపుడు రాఘవుడో రావణుడో చావకతప్పదు. ఇర్వురకూ, యిలను స్థానములేదు. ఇంతకూ యరాతి నృపుడౌన్నిత్యము సహింపగలనా? "సహతేనాన్య సమున్నతి" యనెడి వాచారూఢి సత్యముయగును. స్నేహనెపమున సుగ్రీవుని చేరదీసి, వాలిని వథించినాడవు. అవరుసను యిపుడు నాసహోదరుని చేరదీసి, మోసపుచ్చి నన్ను వథింపనెంచితివా? నరవరేణ్యా యని సగము బ్రాహ్మణుడు సగము క్షత్రియుడైన ముసలి వాని గెల్చుపోల్కి నన్ను నీవు గెలువగలవా? నేను బ్రహ్మ వంశ సంభవుడను, సద్బ్రాహ్మణుడను నాపేరు రావణుడు. మాధవు డస్మదీయ కులమాన్యుల వథించినవాడు. భూమిపై మాధవుడై యవతరించెననుమాట యథార్థమైనచో నా మనోరథం బీడేరునట్లు యతనివథింపక యూరకుందునా? వేధయూ, శంకరుండూ నన్ను యెన్నివరములిచ్చినారో తెలియునా?

అనినవిని వాలిసోదరు డాగ్రహించి, ధనుజనాథుని నరనాథునిజూచి కట్టెదురనిలచి రోషముతోను పట్టుదలతోను యిట్లనియెను. అప్రతిమానశౌర్యనిధియనిదలంచి విరించివంశ విప్రవరుండటంచు పరవీరభయంకరుడంచూ దైత్యప్రభువంచు నెంచి అమరాంతకుని రావణుని జంపలేక జంకుచుంటివా ఓ

రామా! వెంటనేవానివధించి భువింగల జీవకోటిని బ్రోవుము తండ్రీ యనెను. అక్కటా! సకలజీవకోటికి అంతకుండైన పాపాత్ముడు వీడు యెక్కడిబ్రాహ్మణుడు? బలహీనులజంపి జగంబున పేర్గన్నవాడు. వీనిని తప్పకుండావధించి ఓదాశరథీ, వెనుదీయక కులోచితధర్మమార్గమున వీనిం చక్కజేయుము రామా యనెను. అనినవిని వాలితమ్ముని యభినుతించి అట్టహాసంబుగావించి అసురవిభుండు దాశరథింగాంచి తన సోదరునిజూచి, మీసములదువ్వి యిట్లనెను. అన్నను జంపించిన విశ్వవినుతవానరేశ్వరుడు నీకు అభయహస్తమొసంగుచున్నాడు. ఓ రఘుకులేశ ఇంకనూ జంకుచుంటివా? సాహస ధైర్యములూనిరమ్ము నాతోను, సమరమునకు యనెను. నీ వెవండవు నీమహిమంబెట్టిదో జీవులసంహారించు శివుడువా? భక్త కోటికిన జేయవరంబులొసగు పద్మసంభవుడవో? దేవతుల వంశముధ్వంసమొనర్చు మాధవుడవా? భూమీశు డోకడు దానవనాధు నెదుర్పజాలునా?

సుగ్రీవుండు, దుర్మార్గుండగు రావణుని వధించితీరవలెనని
—శ్రీరాముని హెచ్చరించుట—

అనిన కపీశుండు దరహాసముతో తిరస్కరించి యిట్లనెను. దనుజుడవోటచేత తెలివిహీనతను, బాపుకొనలేక మనంబున నున్నమాయ మట్టు మీరగా ఇనకులుండెవ్వండో యెరుంగలేక రజ్జుపల్కుల నెందుకు ప్రేలెదవు, రావణాయని సుగ్రీవుడనెను.

ఇపుడు నీవు పేర్కొన్నముచ్చరూ ఇతనియందుకలరు, పరికించుటకు నీకుకనులులేవు. "చావదలచినవానికి సముద్రము మోకాలిబంటు" యనుచందమున అదరుచున్నావురా దానవాయనుచూ భళిరానిన్ను జంపరాముని బాణమెందుకు? ఒక్క దెబ్బకు నీతలతిక్కయణగును. అప్రతిమాన వానరవిక్రమము దానవుండవగు నీ వెరుంగకున్నావు. దానవుల ఘోరతర అస్త్రశస్త్రకోటికి హెచ్చుగాగ్రమ్మరించు వానరులదుర్వార పరాక్రమంబు ఎన్నియోరెట్లు మేలు, మద్యమాంసభుక్కులు మాకొకలెక్కా? మావానరులు, యీదానవుల క్రూరచర్య లకు లక్ష్యపెట్టరు.

విభీషణుడు, శ్రీరామునకు రావణుని వెంటనే
—ః సంహరించుమని హెచ్చరించుట ః—

అంత విభీషణుడు వినయంబునలేచి నవ్వుచూ పొంతకు జేరి, రామనరపుంగవునితో నిట్లనియెను. శ్రీకాంతా, రిపునిగాంచి సహించుట నీకుచెల్లునా, సుంతదలంపగావలయు శూరులు సమ్మతింపగా మగువనుహరించి, ఢీయని మల్లచరిచి నీతోడపోరాడనిలచి పిలిచెను. స్థానబలంబున దనుజవిభుడు గర్వించి నీటిలో మొసలివలెనే మొసలియైననూ దుష్టచర్యల జేయుచున్నాడు; వాడు తుంటరి. దుండగీడు తనదోషమెరుంగక, ఒంటరి (అడవిపంది) బోలిస్తైబడియెగదా, పోటరియైన వాడుఓర్చునా? గాన నీబంటుతనంబుజూపి నృపులు సురలు,

మేలని సన్నుతింపగా జానకినిబ్రోచి జయంబొంది, కులభామినిగొమ్ము రామా! నీవు ఏ రకు లోచిత మైన మార్గమునుదొరగి యరాతివీరులను దృంచకయున్న నీపిరికి దనంబు జూపెదరు. వేటరి బెబ్బులిని దాకజాలక బరచినయట్లగును. దనుజవర్యు నెదుర్చక మిన్నకుండినచో యనెను. చాటునపొంచుండి వానరునిజంపి రఘుప్రవరుండు వేటరియై వెలింగెనను నిందనుబాపుకొనదలంచెదవేని బాహాటముగా నన్నెదిర్చి ఈ అసురసింహమును సంహారింతువేని నిజమైన పోటరివౌదువు, వేటరు పోటరులు నిన్నువినుతింతురు, అంత విభీషణుండులేచి. "అన్యధాశరణంనాస్తి" యనుచూ ఓయనఘా! నిన్నాశ్రియించితిని, నీవరయకున్న మాకుదిక్కెవ్వరు ఏమిచేయగలవాడను గాన లెమ్ము విల్లెక్కుపెట్టి బాణప్రయోగముచేయుము యనుచూ, యినకులాధ్యునిచూచి వచింపుచుండగా దనుజనాధుడు మండిపడి దానవవీరులతో నిట్లనియెను.

రావణుండు యింటిగుట్టు లంకచేటంచు ముందుగా
—॥ విభీషణుని జంప సమకట్టుట ॥—

వీడు నాకనుజుడుకాడు, స్వకులాంతకుండు వీనింజంపకుండిన మనకు యింతదుర్గతిపట్టకయుండెడిది. ఇంటిగుట్టు యితరశాత్రవుల కెరిగింపునట్టివాని తొలిదొలుత వధింపనలెను. ఓరీ! విభీషణా వంశదూషణా నిన్నే మున్నువధించి పిమ్మ

ట రాముని వధింతును, నాకెట్టిదోషమూ యుండదు. పరుని జేరినఖలుండు తనూజుడైనాసరే శత్రువునికంటే పీడిబాధయే అధికముగానుండును. ఎండవేడిమిచే తప్తమైనయిసుక భాస్కరునికంటె తీక్షణమై కాల్చిపొక్కించును. ఓదానవవర్యులారా. వినుడు సుగ్రీవుడు, విభీషణుడు పరమద్రోహులు, వీర లిరువురను తప్పక వధింపవలెను. ఇట్టిఖలులు, ద్రోహులు తమఆత్మీయుల గలియకున్నచో యితరులుమర్మంబును తెలిసికొనగలరు. ఓదానవవీరులారా! ద్రోహులు శత్రుభూపతికి తోడ్పడినచో అట్టివాళ్ళను ఆప్తులనుచు మోహవశమున విడువరాదు. సందేహమువిడచి వారలతప్పక వధింపుడు, నేడు ఆకులద్రోహిని విభీషణుని సంహరించెదను, ధూర్జటియయినా నన్నెదిరింపగల్గునా? అక్కటా! కులగౌరవమునైనా తలంపక రాజ్యకాంక్షచే వికటమతితో తొలంగిన విభీషణునిచే మన యింటిగుట్టు లంకకుచేటుగూర్చునని గాసిలి, దోసిలియొగ్గబోక జంకక ధృతిబాదుకొల్పి క్షితిలో కీర్తినిలుపుకొనుడు. దానవులారాయనెను. ఔరా, క్రూరా, విభీషణా, కులమర్యాదలు విసర్జించి యీశ్రీరామునొక్క గొప్పదైవమనుచూ స్నేహంబుగావించితివా! రారా తమ్ముడా రాజ్యకాంక్షగలదేని నా రాజ్యము నీకిచ్చెదను. వైరమేటికి మనకు మనవంశము ధ్వంసముకానున్న వైరినిచేరతగునా? చంపచేతులురాక నిన్ను త్యజించుట దోషమైనది. నీముఖముచూడను. ఈపురికి కీడు చేకూరెను, సాధింపనెంచితివా? శత్రువునకు నెయ్యుండవై

ట రాముని వధింతును, నాకెట్టిదోషమూ యుండదు. పరుని జేరినఖలుండు తనూజుడైనాసరే శత్రువునికంటే పీడిబాధయే అధికముగానుండును. ఎండవేడిమిచే తప్తమైనయిసుక భాస్కరునికంటె తీక్షణమై కాల్చిపొక్కించును. ఓదానవవర్యులారా. వినుడు సుగ్రీవుడు, విభీషణుడు పరమద్రోహులు, వీర లిరువురను తప్పక వధింపవలెను. ఇట్టిఖలులు, ద్రోహులు తమఆత్మీయుల గలియకున్నచో యితరులుమర్మంబును తెలిసికొనగలరు. ఓదానవవీరులారా! ద్రోహులు శత్రుభూపతికి తోడ్పడినచో అట్టివాళ్ళను ఆప్తులనుచు మోహావశమున విడువరాదు. సందేహమువిడచి వారలతప్పక వధింపుడు, నేడు ఆకులద్రోహిని విభీషణుని సంహరించెదను, ధూర్జటియయినా నన్నెదిరింపగల్గునా? అక్కటా! కులగౌరవముతైనా తలంపక రాజ్యకాంక్షచే వికటమతితో తొలంగిన విభీషణునిచే మన యింటిగుట్టు లంకకుచేటుగూర్చినని గాసిలి, దోసిలియొగ్గబోక జంకక ధృతిబాదుకొల్పి క్షితిలో కీర్తినిలుపుకొనుడు. దానవులారాయనెను. ఔరా, క్రూరా, విభీషణా, కులమర్యాదలు విసర్జించి యీశ్రీరామునొక గొప్పదైవమనుచూ స్నేహంబుగావించితివా! రారా తమ్ముడా రాజ్యకాంక్షగలదేని నా రాజ్యము నీకిచ్చెదను. వైరమేటికి మనకు మనవంశము ధ్వంసముకానున్న వైరినిచేరతగునా? చంపచేతులురాక నిన్ను త్యజించుట దోషమైనది. నీముఖముచూడను. ఈపురికి కీడు చేకూరెను, సాధింపనెంచితివా? శత్రువునకు నెయ్యుండవై

నాగొంపను ముంచనెంచితివా? అక్కటా! కుచ్ఛేళ్ళలో పాముసయితివిరాయనెను. నీవు నీతినిదప్పినివాడవైతే వీశంశ మర్యాద నిల్పదలతువేని నిజసంఘము నుద్ధరింపనెంచితేని రారా తమ్ముడా, శత్రువును జేరతగునా? రాముడు విష్ణువంశసంభూతుడని భీతిల్లి కులమును చెరచెదవా? ద్రోహీ! నీకు నేను జ్యేష్ఠుడను నాడు నిన్ను నిన్న సభలో నిందించితిని, అయినా నాకు కీడు రానివ్వకుము నా దేశము వంశము, నశింపజేయదగునా? నీకున్యాయమా, నీమార్గము లోకమే రీతిని సమ్మతింపగలదు, ఆలోచించు తమ్ముడా!

అన్యులజేరినట్టి ఖలుండు ఆత్మజుడైనా, మరెవ్వడైనా దౌర్జన్యవిధానమువిడచి సైచిన హానితప్పక ఘటిల్లును. వాడిని ఘోరతర శాత్రువునిగానెంచి, వదించి ఆపయిని జన్యమొనర్చి దేశమును, సంఘమును, వంశమును, బ్రోవవలెను. సోదర్యంబు తలపక, నీవున్నూ, సుగ్రీవుడున్నూ, మర్యాదనువిడచి దురాశకుంతగిలి సామ్రాజ్యంబు కాంక్షించి కుమతులై వైరులకూడిరా? ఇప్పట్టున మీశిరచ్ఛేదప్రక్రియ నేను పూనుకొనెదను. అపుడుకదా లంకకు క్షేమము చేకూరును. అని తన మండలాగ్రమును, హస్తముచేబూని భీకరాశ్యుండై, కన్గవ కెంపుదోప లేడిపైబడు సింహముకరణి దనుజవరుడయిన విభీషణుని దార్కొనినంత తాళుము తాళుమంచూ ఇనకులుడు ఆగ్రహించి దనుజేశ్వరునిగాంచి యిట్లు వచించినను.

నాగొంపను ముంచనెంచితివా? అక్కటా! కుచ్చెళ్ళలో పాముపయితివిరాయనెను. నీవు నీతినిదప్పనివాడవైతే వీశంశ మర్యాద నిల్పదలతువేని నిజసంఘము నుద్ధరింపనెంచితేని రారా తమ్ముడా, శత్రువును జేరతగునా? రాముడు విష్ణువంశసంభూతుడని భీతిల్లి కులమును చెరచెదవా? ద్రోహీ! నీకు నేను జ్యేష్ఠుడను నాడు నిన్ను నిన్న సభలో నిందించితిని, అయినా నాకు కీడు రానివ్వకుము నా దేశము వంశము, నశింపజేయదగునా? నీకున్యాయమా, నీమార్గము లోకమే రీతిని సమ్మతింపగలదు, ఆలోచించు తమ్ముడా!

అన్యులజేరినట్టి ఖలుండు ఆత్మజుడైనా, మరెవ్వడైనా దార్జన్యవిధానమువిడచి సైచిన హానితప్పక ఘటిల్లును. వాడిని ఘోరతర శాత్రువునిగానెంచి, వదించి ఆపయిని జన్యమొనర్చి దేశమును, సంఘమును, వంశమును, బ్రోవవలెను. సోదర్యంబు తలపక, నీవున్నూ, సుగ్రీవుడున్నూ, మర్యాదనువిడచి దురాశకుంతగిలి సామ్రాజ్యంబు కాక్షించి కుమతులై వైరులకూడిరా? ఇప్పట్టున మీశిరచ్ఛేదప్రక్రియ నేను పూనుకొనెదను. అపుడుకదా లంకకు క్షేమము చేకూరును. అని తన మండలాగ్రమును, హస్తముచేబూని భీకరాశ్యుండై, కన్గవ కెంపుదోప లేడిపైబడు సింహముకరణి దనుజవరుడయిన విభీషణుని దార్కొనిసంత తాళుము తాళుమంచూ ఇనకులుడు ఆగ్రహించి దనుజేశ్వరునిగాంచి యిట్లు వచించెను.

## శ్రీరాముండాగ్రహించి, రావణుని తప్పక వధింతునని భయపెట్టుట.

దనుజేశ్వరా! ఇంచుకంతైన దలంపవు. బ్రాహ్మణు డవు. యీరీతి ప్రవర్తింప చెల్లునా? నిన్ను వధించుట నాకు కష్టతరమయిన పనికాదు. శాంతించి సహిస్తున్నకొలదీ, వెనుదీయక పైబడుచుంటివి. ఇకనుతాళక నాభక్తుల బ్రోచుటకొరకు నిన్నుదృంచితీరెదను. మాటలవల్ల మరిప్రయోజన మేమియూలేదు. నీదోస్సారము, నీపరాక్రమము, నీప్రతాపోన్నతి, నీదార్జన్యము మేరమీరినవి. నిర్బంధమార్గాన్న అక్రమంబుగా, రాజ్యమంతయూ పాలింతువా? నీదేశము, నీసహోదరునకు నిష్కర్షగా నిచ్చెదను. మనుమడు చచ్చె ననుచూ అభిమానవశమున బ్రహ్మ యేడ్చిననూ అనఘుడు అనుచూ, భక్తుడు అనుచూ ఫాలాక్షుడు శూలముబూని వచ్చిననూ సరే నిన్ను విడువను. వధించి వసుధను ధర్మము శాదుకొల్పి, పావనులగు భక్తులను కృపామతి బ్రోవకతప్ప దియ్యెడను.

సూర్యచంద్రాదులు వారివారి గతులుదప్పిననూ, సోదరులును, భార్యయును, సఖులు తప్పిచరించినా, తలిదండ్రులు మరణము బొందనున్నా, రిపులు రాజ్యమాక్రమించినా, శరణముగోరు నాశ్రితుల జయ్యనబ్రోచెద నెట్టివేళ నైనా యనెను. ఎంతకాలమువరకూ నేను యిల నెసగుచుందునో, అంతకాలమువ్వరకూ నాయాశ్రితులకు హానిచేకూరదు.

నేను జీవించియుండగా నాభక్తులను నీవెట్లు వధించగలవు. నీవెంతటివాడవైనా ఆపని జరుగనేర దనెను. అని శ్రీరాముడు కోపోద్దీపితుడై తనకోదండము లక్ష్మణుడివ్వగా నందుకొని దనుజాధీశుని జూచి యిట్లనియెను. ఓరి రాక్షసాధమా! నిన్ను దండించి, ఖండించి సీతమ్మని బ్రోచెదను. సమరమునకు సిద్ధము కమ్మనెను.

## రావణుడు తనప్రతాపములు, శ్రీరామునకు —: యెరింగించుట :—

అనిన అసురవిభుడు నవ్వి చెలరేగి, డాకాలపులియగు నేను, కాలయముని గుండెలపై తన్ని వానిగెలచిన గండుమగండగు నన్ను ఓనరవరేణ్యా జంకింప సమకట్టితివా? మహిమాఢ్యులయిన సురసామ్రాజ్యాధినాధులు, మహారాజులు నా రాజ్యమున పాదదాసులై యున్నారని వినలేదా? రామా! హారాహారి నెనంగజాలిన మహాయోధుండవా నీవు? పో పోరా, డింభకా! నన్ను పోరి మీరగలవా? నాప్రతాపమెరుగవుగదా? ఎవ్వనికోపాగ్నికి యింధనమై, శత్రుశస్త్రాస్త్రములు భస్మంబయ్యెనో, ఎవ్వని దోశ్శక్తి, పృథ్వీశులగల రక్తధారల గురిసిన దారివిత్రేల్చెనో, ఎవ్వని తురగ మత్తేభ భట పద రజఃపాళిలో నినుడు సంఛన్నుడయ్యెనో, ఎవ్వని హుంకారరవమున బ్రహ్మాండము బ్రద్దలయ్యెనో, ఎవ్వని దాడికినోడి దేవేశ్వరాది దశదిశానాధులెల్లా నాదాసులైరో, యమునకు యముండనైన యీరావణునకు జంకించవచ్చునా.

రామా! యనెను. వైరిమర్మంబులు నెరుగనెంచి కుటిలమార్గ మున చనుటమాని నాయనుజుని నాకప్పగించి మగతనంబు న్నచో మల్లచరచి యుద్ధమునకు రమ్ము. భీషణంబైన రావ ణుని భాషణములు విని విభీషణు డిట్లనియెను.

విభీషణుడు రావణునకు శ్రీరామమహిమను దెల్పి
—: వానిని విడవజాలననుట. :—

పరమపావనుడైన రాముని సేవవిడిచి నీదరి ఎవడు చేరును? కోపమువచ్చుగాక, నిను కోరిభజించెడి మూఢు డెవ్వడు? ఏపాప మెరుగను అక్కటా! నన్ను సభాస్థలిని దిట్టుచూ కొట్టలేదా? సంతాపముబొంది ఇపుడయినా నా రఘురామచంద్రుని, శ్రీనివాసుని జే పరమేశ్వరాయనుచూ ఓ యగ్రజా! చేతులుమోడ్చి భజింపుము. తారకబ్రహ్మ నాముడు కోదండరాము గొలువనేర్చిన యితరుల గొలువ వలెనా? శ్రితజనావనకాము, సంసృతివిరాము, పతితపావన నాము నే విడువగలనా? కల్పకచ్ఛాయ సంకల్పసిద్ధినిబొంది, ప్రాజ్ఞుడు యేరండచ్ఛాయకు జనునా? కామధేనువుగొల్చి కామ్యంబుబడసిన ఘనుడు గార్దభమును కాంక్షించునా? విబుధలోకానీత పీయూషమును గ్రోలి మాని యేగునా సురా పానమునకు? పురోడాశ సంతోషిత స్వాంతమనుజుడు మాంస ముల కాసించునా? రామపాదారవిందమరందపాన మత్త చిత్తుండు విత్తమార్జింప నన్యులసేవించి భజింపనరుగునా? ఓ దానవేశా! నేను నీతమ్ముడనుయాశ విడువుమా యనెను.

—:రావణుండు తమ్ముని దూషించి నిష్ఠురములాడుట.:—

అనినవిని యాగ్రహముతో నొసుగరచి, అగ్గిపై గుగ్గిలముజల్లినట్లు చెలగి, మండలాగ్రింబు జళిపించి; మట్టుమీరు శోకమున రక్షోనిభు డిట్లనియెను. మాటలాడెదువా తులువా! సిగ్గులేక నీమార్గము శిష్టులు ప్రశంసింతురా? నీజ్యేష్ఠసోదరుని మన్నింపదగుకదా? శ్రీరాముండెవ్వాడు? రావణుడెవడు? నాప్రారబ్ధమెట్లుండినా, ధైర్యస్థయిర్యహీనుడనై నీప్రవర్తనము ఆమోదింతునా? పెద్దవానికి తమ్ములు యీలోకాన లేరా? నీవలే మనఃక్లేశము చేకూర్చిరా? నీరీతిని భరతుడు రామునియెడ ద్వేషించి తనవైరులం జేరంబారెనా? రాజ్యకాంక్షగలదేని జేకొమ్ము నేనిచ్చెదను. ఏమిరా? తమ్ముడా? రాముడు నీకేమగును? నీకు యేలాగున లోకము ప్రశంసించగలదు. నీయన్నను విడనాడి రమ్మనుచూ, కోట్లుధనమిచ్చినా రహస్యముగా బిలచినా యిచ్చటికి వచ్చునా? నీకున్నూ, సుగ్రీవునకున్నూ బుద్ధిలేదుకదా? హరునిసంకల్పమెట్లో అట్లగునుగాక, క్షాత్రులమందుబుట్టిన నరమాత్రుడు మాధవుడైననేమి? నీతాతలదండ్రులనూ, కులమునూధ్వంసముజేసిన దుండగీడు, ఛీ ఛీ! నీతివిరుద్ధమంచు గమనింపక వైరులనాశ్రయింప నీమనస్సెటుల సంతసించెను? వచింపుము ఒకించుక సంతసించెదను యనెను. దర్వ్యాశాహతమతీ, గర్తవ్యాంశమెరుగనైతివి. తమ్ముడా! రిపుసింహవ్యాధులను, దుర్ధర్షకరివ్యాధులను సంహరింప మనుజులకు వశమా? దేశమూ, వం

శమూ విడచి ధీరపథంబు త్యజించి సర్వమును నాశము జేయ లేశమయిననూ వెనుదీయక క్రోధమున చరింతువా? విభీషణా! వంశవిభూషణా? దురుద్దేశముదక్కి నిర్భయగతిని చనుదెమ్మను మానమేటికి? సకలసంపదలకు లోటులేనట్టి సర్వ లంకానాథుడను, పరాక్రమ మండలాధీశుడను, వీరుడను, అట్టి నన్ను హీనుని జేసి, ఓసోదరా? నరాధముని గొలువ నెల్లే తెంచితివిరా? జ్యేష్ఠుడను, సర్వదానవశ్రేష్ఠుడను, కనిష్ఠువని నిను మందలింప యిటుల నిష్ఠురముల బల్కితినిగాక, సైరింపవలదె చెపుమా? అంతమాత్రాన నను బాయతగునా? రారా తమ్ముడా! నేను పెద్దవాడనైతిని. నాకీ రాజ్యమేల? నీవు లంకారాజ్యమును కాచుకొమ్ము. కులమును కాపాడుకొమ్ము. ఆహవప్రారంభమున కేగుదెమ్ము. రిపుమర్దనుండవయి సర్వసేనాసమూహమును నడిపింపుమా? ఈసంకులసమరములో పోరుటకు శక్తిజాలక శత్రుపాదాబ్జముల గొల్తువా? ఈరాముండు పరాత్పరుండనుచూ నీవు ప్రశంసించిన వీరులు ఛీయని నిన్ను యేవగింపరా? నీకెందుకీ మనోవిభ్రాంతి? నా పక్షమున బోరదలంపనిచో ఉదాసీనుడవై వనమునకు పొమ్ము? వంశవిద్రోహివయి వైరుని జేరి మర్మములెరిగింప నీకుతగునా.

—: విభీషణుడు ప్రత్యుత్తరం బొసంగుట :—

అనిన రావణానుజుడు నవ్వి మందహాసముతో నీమర్మములు వైరికెరిగింతునని భీతిచే బల్కుచుంటివి? ఓదానవేశా! నేను నీకు తమ్ముడనను ప్రేమ నీకు యెందుకులేదు? ముక్తువగా

మాటలాడి కుటిలమార్గమున నన్ను మోసపుత్తువా? ఓటక్కు-
టమార విద్యలనేర్చిన పెద్దనక్కా? నీవు నాకెక్కడి అన్నవు?
ఎవ్వని కెవ్వడు చుట్టము? పాడిదక్కి యిట్టివాక్కుల పలికినం
తనే నీతికోవిదులు నిన్ను శబాసని మెచ్చుకుందురా? సర్వ
జీవులకూ తల్లిదండ్రులు దైవంబని ధర్మవచనమున్నది. ఈ
మర్మ మెరింగియూ కుటిలుండై సంచరించు దుష్కర్ములు
పుత్రులైనాసరే విడనాడి తొలంగుట ధర్మము. నేను నిజము
పలుకుచున్నాను. వినుమా! సత్యమునుకప్పిపుచ్చి, కులసం
గతిబాసిన ద్రోహివై పాండిత్యమును వెల్లడించుచున్నావు.
నిత్యమూ సాధుసజ్జనుల వేధించి దుర్మార్గుండవయి పరాంగ
నల గాసిలజేసిన దోషము యేమగును. ఓ దైత్యకులేశా! నీవు
యిప్పుడయినా న్యాయమార్గంబున సంచరింపుమా. అన
ఘుడవై, పురాధిపతివై బ్రతుకదలతువేని సజ్జనులు సంతసిం
పగా, జననిజానకిని రామునకప్పగించు. సీతనూజులు ఆప్తులు,
హితుల్లు, దక్కుదురు. అటులకాదేని దనుజకులముసర్వమూ
నిక్కముగా ధ్వంసమగును. కుంభకర్ణుడు గలడంచు ధైర్య
మున ఓదనుజాధిపా! పోరాడదలంతువేసి ఇనకులునిజ్యాని
నాదంబువినిన యాతడు దీర్ఘనిద్రకు వివశుడగును. ఇంద్ర
జిద్విక్రమంబెంచి అతిశయించుచుంటివా? ఓలంకాధిపా! ఏటి
కీపోరు? లక్ష్మణుండెట్టి పరాక్రమశాలియో దలపవయితివి.
గాన జానకి నిచ్చిపొమ్ము. అక్రమంబునదెచ్చిన పరాంగనను
బాయునని పట్టుబట్టి వైరమూని, ప్రీతి దనుజులందరినీ మృత్యు

దేవతకు బలియొసగ నెంచితివా? కరికుంభాంతర మాంస తుష్టబలవత్కంఠీరవంబైన భయంకరయుద్ధమున దానవాంత కుని, హరిని, నారాయణుని, రాఘవుని, జయించగలవా? నీకీ దురభిమానంబేటికి దానవా? అనిన అసురవిభుడు ఔ దలలన్నూచి, ఇనకులునిజూచి కోపించి యిట్లనియెను.

—: రావణుడు మరల యుద్ధమునకు విజృంభించుట :—

నీచేవ చూపించదలచితివా? చాలుచాలు రామా! యనెను. బంటుతనంబు జూపమిక వాలినిగూల్చినప్పుడే నీ ప్రతాపము బోధపడియెను. నీతలదన్నురీతిని, వింటికితూపుల గూర్చిన రణవీరుల పెక్కుర నేగంటిని, నీవు ముక్కంటివా? తమ్మికంటివా? జగన్నుతవీరుండనైన నన్నుజయింపగలవా? డింభకుడవయ్యా, సమరసంరంభమునకు తెగించివచ్చితివి. సంతోషమే యుద్ధమునకు సంసిద్ధుడవైయుండుము, యనుచూ ఢమఢమధ్వని గావించెను కులపర్వతములూ, కుహరములూ ధరణీతలంబూ తల్లడిల్ల, యుద్ధభోజనమాని యుల్లంబురంజిల్ల సురనాధుండు సొమ్మసిల్ల, కైలాసము చలింప, కాళి చండీ శుని కౌగలింప, మన్మథుడు సుపర్వసైన్యంబు చేరజీర, వేల్పుల పూబోండ్లు విహ్వాలింప చకితుడై బ్రమానుపడి విరిం చనుడు వినగా, పాల్కడలిని వెన్నుండు మేల్కొనగా, ప్రళయ పర్జన్య పర్జన్యగర్జనమనంగ, ఢమరుకమును రావణుడు అమరు లడలునట్లుగా కొట్టించెను.

## హనుమంతుడు, రాముని స్తుతించి యుద్ధమొనర్పుడని
## —ప్రార్థించుట—

దేవారాతిచమూపారావారము మేరమీరి రణరణ నములను గావించి విజృంభింపగా ఆంజనేయుడు పరికించి రామభద్రునితో నిట్లనియెను.

ఓ రాఘవా! దుందుభులు మ్రోగుచుండగా రమ్ము. నీయమోఘసమర ప్రావీణ్యమునుజూపి నీకొమ్మను కొని పోవుము. నీతూపులకు యీ రక్షోనాథుడు యేపాటివాడంచు సొమ్మసిలి ప్రాణములు విడుచును. రావణుని చేవ నణగించి, సప్తవారాశులను ముంచి చనినట్టి వాలిని ఒక్కకోలను గూల్చిన బలుండవీవు, నీకు రావణుడననెంత? నీరజాక్షా! రావణుని కారబెట్టిన రాజవరుని కార్తవీర్యార్జునునియెదిర్చి, కసిమసంగినట్టి పరశురాముని గెలిచిన దిట్టవీవు. ఓనీరజాక్షా! నీకు రావణుడననెంత? రామా! భువిలోని రాజన్యులు బాణ రావణాదులు మోపెట్టలేని యాశివకోదండము ద్రుంచి, శాశ్వతయశః శ్రీదేవిని శ్రీదేవిమెచ్చి వరింపచనుదెంచిన వాడవుకదా. జేజేలుచేయుచూ నిను దివిని కీర్తింపగా, ఓ రాఘవా! శ్రీవిక్రమప్రౌఢిని మరచితివా? భువి నిను సీత పొందుటకు మున్నే లజ్జకీర్తి యనుయువతులు నిన్నువరించిరి. నీవు సీతంగొనుట లజ్జతొలంగి యన్యభూధవుల వరించెను. కీర్తి వసుధాస్థలి గ్రుమ్మరుచుండెను. రావణు డవనిసుతను హరించె. అక్కటా! ఇపుడేకరణి సహింతువో? ప్రాజ్ఞుండ

వనుచూ అమోఘబలవంతుడవనుచూ నుతింపనోనా? నీ ప్రజ్ఞ యలికాక్షునికైనా యెఱుఁగరాదు. నీవు సర్వజ్ఞుడవు, నీవు యెఱుంగవని పల్కుదునా? ఓ రఘురామచంద్రా! బ్రహ్మాజ్ఞు లెరుంగరాని మహిమాఢ్యుడవనుచూ భక్తితో నుతింతును. రావణకుంభకర్ణ రక్షోవీరులు నూహింపకూ్రరులు దుర్వా రులు, వారల సంహారింపుమని నిన్ను బ్రిహ్మాదులు ప్రార్థింపగా, ఈభూమండలము కాపాడ రాముండవైయీరూపమున బుట్టగా మరువనోనే నీజన్మవృత్తాంతము. అనవిని కార్ము కంబూక హస్తమందుగొని రామచంద్రు డిట్లనియెను.

## శ్రీరాముండు మానవధర్మము ననుసరించి
## —సంధికై యత్నించితినని శలవిచ్చుట—

సంధి లెస్సయని యత్నించితిగాని మానవుడనవుట చేత దైవధర్మముల నమ్మినాను. పోరొనర్పగా జని జననాశం బనుచూ జంకగా వైశ్యకులోద్భవుండనా? పోరొనరింపగా, జనుడు భూసురుడై జనించువాడు తాపోరదలంచునేని తుద ముట్టినవరకూ విడువను. అన్యసంహారమే జీవనంబనుచూ ఆయుధంబూనిన రాచవాడు, తాను వైరులజంపుటో, ఉసురు బాయుటో చేయక తప్పదనెను. కలలోనయినా విరోధమున కార్యమొనర్పని కార్యవాది, వాక్కలహమొనర్చి ఖడ్గము బూనిన ధైర్యశాలి, తాను జవసత్తమున పోరినచో మధ్యను జంకి తొలంగును, తరుణంబు చూచుచూ వైశ్యడారయగా రాజనీతికి రెండుమార్గములు గలవు. పగకు పోకూడదు. ఒక

వనుచూ అమోఘబలవంతుడవనుచూ నుతింపనౌనా? నీప్రజ్ఞ యలికాక్షునికైనా యెఱుఁగరాదు. నీవు సర్వజ్ఞుడవు, నీవు యెఱుంగవని పల్కుదునా? ఓ రఘురామచంద్రా! బ్రహ్మాజ్ఞు లెఱుంగరాని మహిమాఢ్యుడవనుచూ భక్తితో నుతింతును. రావణకుంభకర్ణ రక్షోవీరులు సూహింపకూ్రరులు దుర్వా రులు, వారల సంహారింపుమని నిన్ను బ్రహ్మాదులు ప్రార్థింపగా, ఈభూమండలము కాపాడ రాముండవైయీరూపమున బుట్టగా మఱువనౌనే నీజన్మవృత్తాంతము. అనవిని కార్ము కంబాక హస్తమందుగొని రామచంద్రు డిట్లనియెను.

శ్రీరాముండు మానవధర్మము ననుసరించి

—: సంధికైయత్నించితినని శలవిచ్చుట :—

సంధి లెస్సయని యత్నించితిగాని మానవుడనవుట చేత దైవధర్మముల నమ్మినాను. పోరొనర్పగా జని జననాశం బనుచూ జంకగా వైశ్యకులోద్భవుండనా? పోరొనరింపగా, జనుడు భూసురుడై జనించువాడు తాపోరదలంచునేని తుద ముట్టినవరకూ విడువను. అన్యసంహారమే జీవనంబనుచూ ఆయుధంబూనిన రాచవాడు, తానువైరులజంపుటో, ఉసురు బాయుటో చేయక తప్పదనెను. కలలోనయినా విరోధమున కార్యమొనర్పని కార్యవాది, వాక్కలహమొనర్చి ఖడ్గము బూనిన ధైర్యశాలి, తాను జవసత్తమున పోరినచో మధ్యను జంకి తొలంగును, తరుణంబు చూచుచూ వైశ్యడారయగా రాజనీతికి రెండుమార్గములు గలవు. పగకు పోకూడదు. ఒక

వేళ పగగొన వలసెనేని చంపుటో లేక చచ్చుటో జరిగి తీర వలయును. ఎటువంటి నాయకుడైనా నడుమున విడువరాదు. భువిని పునర్జన్మవిశ్వాసము గలవాడు రణమున మరణమే బడయవలసివచ్చునని జంకనేల? నిర్భయంబున వైరులనెదిర్చి పోరాడవలయు గాక. మూడవకన్ను తెరచి ఒకచేత త్రిశూల ముద్రిప్పి, రుద్రుండు చచ్చెర వచ్చుగాక, సరసిజభవుండు యాజికి వచ్చిన వచ్చుగాక. కులభామిని దానవకోటి ధాటికి చచ్చిన చచ్చుగాక. దనుజనాధుని కుత్తుకలు ఉత్తరించి తీరెదననెను. అని విరోధులంజూచి యాగ్రహించి, లస్తకంబున హస్తనిన్యస్తుడగుచూ ఒక్కమొగి నుక్కుమీరి విల్లెక్కుబెట్టి టంకృతి నొనర్చిరి, హుంకరించుచూ వానరుల హుంకరించిరి. ఓంకార విలీనంబై టంకారము, మహాహంకార మొదవజేయగ, యోధవరేణ్యులు హుంకారము చేయుటరుదా! రంధిని కోరకుండా ధర్మంబు ప్రతిష్ఠింపగా, సంధిని గోరి నిరర్థకంబగుటచే రోషము నెక్కొనగా రఘురామచంద్రుడు బాణమును మేదినీవలయు భక్తవ్రాతము సంతసించు రీతిని సంధించెను.

—: వానర దానవవీరుల సంకుల సమరప్రారంభము :—

ఓ రాఘవరామా! నీవు యుద్ధమున నిలచినచాలును. పావని (ఆంజనేయుడు) దనుజుల నెదిర్చి, రావణునికి భండనమునకు పిలచెను, సందేహములేదు. ఇట్లు యినకులాధ్యుడు శరమును సంధించి నిల్వగా, జాంబవంతుడు శూరవానరుల

హెచ్చరించినంతనే పెచ్చుపెరిగిరి, వానరబలమూ సుగ్రీవుడు సంతసించెను. వానరభల్లూకములు సేనానాథుల ననుజ్ఞ చేకొని నడువగా దానవవీరవరేణ్యులమానసమున దురభిమానము హెచ్చెను.

శ్లో. జయత్యతి బలోరామో, లక్ష్మణశ్చమహాబలః.
రాజాజయతి సుగ్రీవో, రాఘవేణాను పాలితః.

అనుచూ రాముని శ్లాఘించుచూ, భూరుహములను, పాషాణములను బూని, దనుజులవధింప యుద్ధోత్సాహమున వివిధగతుల చలంగిరి.

లావుచేవలు గలిగిన సుశిక్షితసైనికులై నానావిధ భీకరాయుధ రణంబున ఖ్యాతిజెంది, దేవతలజయించి రణశిఖామణులని పేర్గాంచి రావణసైన్యంబంతయూ కపిసైన్యమునుగాంచి చరించిరి. ఆయుధహీన దుర్బలవనాటసమూహముతో వైరంబే హేయమని స్వల్పులజయించిన లోకము మెచ్చదనుచూ ఒకప్పుడు ఓడినచో ఛీయని యీసడించెదరు. మనకెందుకిట్టి పోరనుచూ, దైతేయుల కర్మమూ యన్నట్లు విరించనుడు విధించెనిట్లనుకొనిరి. అనుచూ కొందరు వెనుదీయ అంతకంతకూ అధిగమించిన వైరులవిధము గాంచి, కొందరు చలింపగా మరికొందరు మండలింపగా, అసురబలమున నెలగొనె నలబలంబు. చూచెదరేమి, పెద్దపులులవలె పైబడి చీల్చుడింక సంకోచింపవలదు. కోతుల లాఘవము మనకొకలెక్కా? వాళ్ళను యేచి వధింపుడనుచూ

దనుజేశ్వరుడు హెచ్చరింపగా ఆలోచించకుండా యెల్లరు నూ యుద్ధమునకు చెలంగిరి. భూగోళము ప్రతిధ్వనింపగా, అమరులు భయంబున దిగ్భాగాంతములకేగ వ్యాఘ్రంబులు సహితమూ మృగములెల్లా దాగుకొనగా గుండెగుభేలుమనధణ ధణధ్వానము అనూనంబుగా మ్రోగెను. ప్రళయాంభోరాసి చందమున సంగరరంగభేరికూడా మ్రోగెను. సందడి హెచ్చెను. యుద్ధమున చావకతప్పదు లెండటంచు మానుం దుభిమ్రోగెను. మనమున దుందుడుకేటికటంచూ దాన వులు కొందరు పందలయ్యూ తుదకు తెగించి ఆ మరున్నం దని గాంచి పారిపడిపోయిరి.

దనుజాధిపుండు ఆగకుండాపోరుసల్పుడని యానతిచ్చె నుగాక. తానుబాగోగులునెంచక ఒకకాంతకై స్వకులోనతి నైనాజూడక యీగతినిపోరుసల్పుదురాయని చింతించుచూ దనుజవీరులు కొందరుయుద్ధమొనర్పసాగిరి. వైరులరుదెంచి లంకవిళంబంబువలదు, కోటబురుజులవెంట నేకాపాడవలయును యనగా దనుజవీరులు వివిధాయుధములబూని, ఘోరయుద్ధ మునకుసిద్ధమయిరి, ఆయుధములులేనట్టి అలతులనుచూ వా నరులజూచి నిర్లక్ష్యభావముతో సంచరింపవద్దు, వనౌకసము లకు లాఘవసాహసములు సహజగుణములుసుమా యనెను. అవనిప్రసిద్ధిగన్న యమరాంతకు లోడిరన్నవార్త నాచెవి బడకుండుగాక, అని శాయజాలని దానవుండొక్కడయినా, సంగరమున గన్పడకయుండుగాక, నాకవమానము వచ్చును

గనుక, యెవ్వడయినా భయపడిపారుదురేని, సంహరించెద ననెను. అసురవిభునాజ్ఞ నెల్లరూవినుడంచు దానవవీరుడొక్కడు ఆయవసరమున అంతటనూజాటి, తొలగినంతలో యుద్ధముభీకరాకృతిదాల్చెను, అతులబాణసంధానవిద్యావిధానమందు అవధానులైన ఆదానవులతిభయంకర సమరచాతురీధురీణులయి, ఉత్కృష్టగతిని మెలగిరి. స్వర్ణగిరిశృంగముల నెల్ల దట్టముగను అలముకొని యున్న మేఘుంబులని, తలంప అసుర వీరులు బురుజులనావరించి కోటనుజాగ్రతగా కాపాడజొచ్చిరి. అమరాంతకుడు, మనుజాంతకుడు, సమరాంతకుడు అను బిరుదులుపొందిన దనుజులు గుమిగూడి, క్రమరీతిని కోటబురుజుల కాచుకొనుచూ నుండిరి.

ఓహోయనునట్లు, సేనాసమూహమును విభజించి రావణునకు మనంబుసంతసిల్లునట్లుగా ఆహవంబున వ్యూహములుగా, దానవవీరులుపన్నిరి. ఆయుధములులేని యాటవికులు, యుద్ధమున నారితేరిన దానవవీరులతో ,మోహరించిరి, వీరి కెంతటిసాహసమోయని, ముజ్జగంబులవారు,ఆశ్చర్యనిమగ్నులైరి. అసురేంద్రునకు ప్రమాదముకలిగినట్లు సురేంద్రునకు ప్రమోదముఘటించునట్లు, మునీంద్రులకు వినోదముసంభవించునట్లు జానకీనాథుండు శరమునుసంధించెను .అనఘుండారఘురామచంద్రుడు, పాదస్థుడై తనబాణాసనమెక్కుబెట్టి దివ్యాస్త్రంబుసంధించి నిలువగా, వానరులు, బలోత్సేకంబున, దనుజాటోపమణంప, మనస్థైర్యముతో ఎదురగాబోయిరి.

ప్రాకటతత్వవేత్తయగు శ్రీరాముని మోము గాంచినంతనే; గమనింపజాలనిభయంబుతో, దానవలోకమంతయూ అమర బృందమంతయూ, సంచలించెను. భల్లూక, వానరవీరులు మహాపాషాణములను, భూరుహంబులను, బాహుబలంబులతో, ఉల్లాసముతో విసరుచూ, యుద్ధమును గావింపగా, దానవానీకము ఒక్కుమ్మడినిభయపడిరి, వానరులు వీరాలాపములాడి, దోర్వీర్యమునుచూపించి యేడీ మీా రాక్షసరాజు, ఇప్పుడేమైనాడు! నేడుమీాలంకారాజ్యము కాచుకొండనుచూ, దైత్యులనుదాకి, దుర్వారపుక్రియను, కోటపైకెగసి, హోరాహోరి పోరాడగా కొందరుద్వారపాలకులగూర్చి కోటలోనికిజొచ్చి మరికొందరు దైత్యమూకలపై కొండలు, బండలువేసి, అందరూ యేకమై కపిశినంతనే ఆ దానవులుకుపిమీారి, రణచాతురిజూపి రనేకభంగులను అంత నుతిమంతులైన నీలుండు, అంగదుడు మహాబలాఢ్యులుగాన విరోధులుఆక్రోసింపగా, వారిపైనిబడి, అతికాయుడు మహోదరుడు అక్కజమొందినట్లు పోడిచి చండాడిరి. అద్భుతమైన పరాక్రమముతో వానరులు శైలములదెచ్చివిసరుచుండగా దానవానీకముదైన్యముబొంది యహంభావముదక్కి నాయకులుపలికినట్లుఉగ్రుడైరావణుడేగిదెంచి కపిసైన్యముసంహరింప నెదురొక్కెను. దానవవిభుడొక్కుమ్మడి వానరభల్లూకముల వడిదునుమాడగా, దానవులుధైర్యముతెచ్చుకొని యభిమానముతో, పోరుసల్పుటకు తిరిగిప్రారంభించిరి. నీలాంగు

దులు అంతలో మహాకాలాంతకులవలే దైత్యకాంతుని యె
దర్చగా, వానరకోటి కోటనుకూల్చుచూ పురినున్నదానవు
లను హింసించ మొదలుబెట్టిరి, సంగ్రామరంగమందు రిపు
సంఘమృగంబుల సంహరింపగా, సింగమువలే రావణుడు నిశి
తాయుధమ్ములగొని, వీరవానరుల లావణగించి వధించుచూ
మహోగ్రుడై నీలాంగదులదృంపనెంచి అతులాస్త్రముల ప్ర
యోగించెను. వారిరువురూ లంకానాథునిబలముగని వీని
నెటులజయించుటో యని పరిపరివిధంబుల నాలోచించుచుం
డిరి. ఒక్కలకోరీదెబ్బకు పెక్కంద్రుకపులుచావగా ఆరక్క
సురేడు అక్కజంబుగా ఘోరుసలిపెను.

—§ ఇంద్రజిత్తు యుద్ధముజేయవచ్చుట §—

రాక్షసరాజుతోబోరి అలసి సొలసిన నీలాంగదులకు
వాయుసుతుడు తోడ్పడుటగాంచి మేఘనాథుండు మృత్యుదే
వతవలెనే యుద్ధభూమినిజేరెను. ఆదనుజవర్యుడు శరశరాసన
మూలూని బాణవర్షము కురిపించుటజూచి, నొకశైలంబు
జేకొని సరభసమున రక్కసులడంగగా కరువలితనూజుడు విస
రెను. రథ్యములతో సారథికూడాజచ్చెను, రథము పూర్తిగా
చూర్ణమయ్యెను. రావణిమూర్ఛనొందెను. రావణుడు తన
కొడుకును కాపాడుకొనజాలక, మూర్ఛబోయెను, అంత రా
వణాత్మజుడు అహంకృతితోలేచి, రణంబుజూచి, కాలాంతకు
డనగ అనిలాత్మజునిపడదన్ని, వానరసేనంతయూ తల్ల

డిల్లగా ఉగ్రుడై బాణములు విడచెను, ఇంతటిబంటుభువిని లేడనుచూ, ఓసరిల్లిరి. బాణవర్షముకురిపించి, ప్రళయకాల మేఘమునుబోలి, గర్జించి మేఘనాధుడుపోరాడెను. అపుడు హనుమంతుడు వైరిని మేల్మేలనిమెచ్చుకొనియెను. సంగర ముననిల్చిన నీలాంగదులాదిగాగల వీరులబిల్చి పురిగొల్పి బీరువోక రావణినెదిర్చి పోరాడెను. రావణుడిదేసమయమని శాత్రవులను బరిమార్చుచుండెను. రామచంద్రుడు తరుణము గని సంధించిన శరమును విడువ, నిలచి, గమనించుచుండ సుగ్రీవుడిదే సమయమనుచూ వెంటనే హనుమకుతోడుపడి యెను. ఆసతిచ్చినచో అన్నయ్యకుమ్రొక్కి ఆదానవనాధు పుత్రుని క్షణములో బరిమార్చనాయని లక్ష్మణుడు మానము దాల్చెను. దైత్యనాయకులిర్వురూ జెలంగి శాత్రవులైనకపు లనేకులను బరిమార్చిరి. అంతకంతకూ పోరధికమయ్యెను. దానవబలము హెచ్చెను. వానరబలము క్షీణించుచుండెను. అంత వాయుపుత్రుడు ఆగ్రహోదగ్రుడై ప్రళయోగ్రుడా యెను. అలసిపోయిన నీలాంగదులను అరసి రక్షింపబోయెను సుగ్రీవుడు హనుమంతుడు దానవులందాకి తక్షణమే విజృం భించెను. అంతటసూర్యాస్తమయమయ్యెను. అంధకారమునలు దిక్కులా వ్యాపించెను. ఆనిశాచరదోర్బల మధికమయ్యెను. వానరబలముక్షీణించి, పలుచబడియెను. వాగురంజిక్కుబడి నట్టిపక్షులట్లు ఇంద్రజిత్తు మాయలకుజిక్కి యెల్లకపులూ ఆజ లో కదలమెదలకనిలచిశూరత్వముదక్కి దిక్కుల జూచుచుండిరి,

కడిమిని దక్కి విజృంభణంబుడిగి లంకానాథుడు వేగమును విడువ దానవులు స్తంభీభూతులై భీతిల్లి జడులై తల్లడిల్లునట్లు రాముండు త్రిజగత్సంతానసంత్రాణంబు విడచెను. జ్యానినాదంబుభయంకరమయి, యొసంగ చాపము శంపయై రహింప సకలలోకంబులు దద్దరిల్లిపోయినవి.

—: ఇంద్రజిత్తు ఘోరయుద్ధము జేయుట :—

కర్షకులు కీశయోధులు, హర్షింప సదాగతిసుతు డను కూలింపగా, వర్షము కురిపించె దైత్యశీర్షతతులు మునుగు నట్లు మరియు రామచంద్రుని దివ్యబాణములకు చాపములు రోపములులేక కోపమున ప్రతాపహీనులై నిలచి సంతాపముతో వైరులంతా చిందరవందరైరి. ఆదనుజులగని సుగ్రీవుడు హనుమ, జాంబవంతుడు అంగదుడు నీలునిదోడ్కొని అనిసేయ ప్రోత్సహించిరి, వానరులంతటం జఱంగి వైరదానవుల గాడో నర్చి నానానిశితాయుధములు నాటినా జంకక రాఘవుడే మమ్ములబ్రోచుగాకయని, మారిమసంగినట్లు, యాదానవ సైన్యమునుగవిసి అమోఘవైఖరిని, ధ్వంసమొనరించిరి. అతి కాయుడు మహోదరుడు అపుడతిఘోరరణంబొనర్చి యాయుధంబులు దివికప్పుకొన్నట్లు విడచిరి. అతికాయుడానసంగ అమ్మహోదరుడుమెచ్చ ప్రకంపనుండు వానరులప్రాణము లనుగొను బాణములచే రక్తవర్షము రణమందు కురిపించెను. నరవానరులు శరాసనుల యౌన్నిత్యంబు వీక్షింపక, ఈవిధాన బోరిననే సహింపగలనా! ఖండించెదనుగాక! యని అరిలో

కాంతకుండా ప్రకంపనుండు మాయచే రుధిరమాంసశిలావర్ష మును కురిపించెను. భానుండుదయించిన యీదానవబలంబు తగ్గునని, వానరులకంధకారము హానికరంబంచు, నాతడాలోచించెను. ఆలోచించి ప్రకంపనుండపుడు భూమ్యాకాశమధ్యస్థుడై ధూళీవర్షసమేతుండై శిలలరువ్వుచూ, డెప్పుచూ రావణుండు మేల్మేలనంగ బీరంబుతోఁ పోరుచూ, ఇదే వీక్షింపుడూ అదే పట్టుడు వేగమే వధింపుడు, అనుచు అంతటద్వానై మదిదోపనీయక యెల్లరనూ, నదవదగావించె వైరులాక్రోశింపగా రావణుండౌననగా రావణివడిదోడ్పడంగ .రణవిద్యామాయ జూపుచూ కపటాహావమును ప్రకంపనుండుగావించెను. కారాకారంబై బలంబుదలకెను. గాఢాంధకారమున; అపుడు శ్రీరామా, రఘురామా, మాకు నీవేదిక్కుగాన తెలివిని జేకూర్చి రక్షించి మాయారాష్ట్రింబునణచి దానవమహాహంకారముంజంపి, మాఘోరారాత్రిం దొలగింపుమనుచూ, కపులొక్కుమ్మడిని ఘోషించిరి, ప్రయత్నము భగ్నమయ్యెనని.దనుజులువాపోవగా రాఘవుండాగ్నేయాస్త్రము వేయగా రావణుడు ఉద్విగ్నుండై చలింపగా జయదేవిని పెండ్లాడగా లగ్నంబిపుడు దాపరించెనని వానరసేనలో కోలాంగూలము పైకొనెను. తరణిఉదయించినంతనే తమముణుంగును జ్ఞానము లభించినంతనే అజ్ఞానమణుంగును. మాధవుని స్మరించునంతనే మాయయణగు. ఈరహస్యము ఓపార్వతీ! యిందువదనా, గమనింపుము. సర్వవానరములు మబ్బుబాసిన మార్తాండం

బులు చీకటింబోలు రాకాసిమూకలెట్లు నిలచి నిర్నిద్రగతిని, పోరాడగలరు? ప్రళయకాలమేఘములు భాగములై జనవినాశమునకు ఢీకొనినయట్లు ఉభయసేనలూ తమతమవిభులభయమొసంగ ప్రాణములందాశతొలగి పోరాడిరి.

—♦మేఘనాధునకు వాయుపుత్రునకు ద్వంద్వయుద్ధము♦—

మేఘనాధాదివీరులు అమోఘబలులున్నూ వాయుపుత్రాది కపివరులున్నూ ద్వంద్వయుద్ధమునకు బూన్కొని, యీసుతో చెనగుచుండగా, వేల్పులకెల్ల వీక్షింప వేడుకగా నుండెను. రెండుకొండలు ఢీకొనెనేమో ప్రళయకాలఅబ్ధులు రెండూకలసి బ్రహ్మాండముదాకెనేమో గహనాంతరమందు జరించు రెండు వేదండములు ఆగ్రహించి పెనగులాడెనేమో యనుచు భ్రమింపగా ఆభండనసీమలో ఇంద్రజిత్తు హనుమానుడు యేపుమయి చెలరేగిరి. నామమహిమను గనుగొనుమనుని, నాల్గు శరములు రావణివిసునగా శ్రీరామాయనుచు పావని దానవుల శరములవిరచి తృణీకరించగా ఆపైని రాముండఖిలబాణ సమూహము గ్రుమ్మరించెను. పిమ్మట మాబాహుశక్తి గనుమా యని ఉగ్రుండై హనుమంతుడు దానవవీరుని రథము నొక కేలంబట్టి గిరగిరంద్రిప్పి నేలంగొట్టినంతనే ఆనిర్జరాది యీ దెబ్బతప్పించుకొని లేచి బొబ్బరించి 'బ్రతుకుజీవుడా' యనుచు వేపరువారెను. నీధనుర్విద్యజూపింప నిల్పుమనుచు హనుమ వెంబడించినంతలో తక్కినసురారులు యెదిరించగా తక్షణమే కసరి వారిపైబడి కసిదీర తన్నెను.

కపిసైన్యము విజృంభించగా రావణుడు
—: తనసైన్యముల రణస్థలమున విడచుట :—

క్రొవ్వాడిన వాలుమగలై వానరులెల్లబోర మువ్వం తుల ముప్పాతిక దైత్యసైన్యము నశింపజొచ్చెను. వాలం బుల దానవుల కరవాలంబులగొట్టి అట్టహాసముచేసిన కపులను గాంచి అన్నా తరితప్పినదని యెంచి రావణుండు రణస్థల మునువిడచి మెల్లగా జనెను. మిగిలిన దానవులు తోకలుగల వారితో తగిలిన ప్రాణంబులింక దక్కవనుకొని మగతనము విడచి మగువలతోకలసిమెలసి మనుగడవచ్చునని మగిడి పోయిరి.

నరవానరసేన యిదే యదనని పురంబునజొచ్చి
—: దైత్యుల చండాడుట :—

దురమింక దుర్భరంబని అసురవైరి తనసైన్యము వెన్నుచూపినంతనే, ఇదేతరుణంబని, నరవానరసేన పట్టణ మున ప్రవేశించెను. ఒక్కవానరుండప్పుడు ఉక్కుమీరి లంక నిశ్శంకజొచ్చి తనబలమునుచూపించి యెదిరింపవచ్చిన రక్కసిని కసిదీరదన్ని స్త్రీలనక, బలాఢ్యులనక, బాలురనక, వృద్ధులనక యెల్లరనూ బాధించుచూ దైత్యగృహంబులు పడ ద్రోసెను. ఇంటాతడింటలేడని,తంటాలకు వచ్చినావా? "దైత్య పురస్త్రీలుంటాక" యనుచూ నొకసతి వింటాలముతీసి వానర వీరుని కొట్టెను. కోలాహలంబానర్చుచూ వేళాకోళముచేసి వికటించుచూ వానరసమూహము స్వేచ్ఛగా పురంబున సంచరిం

చదొడంగెను. ఓహో!యనుచూ వానరులు దోస్సారంబు జూపించుచుబాహాబాహి బెనంగరండంచు నిర్బంధించి నిర్భీతితో మోహావేశమనస్కులై సతుల సంభోగించిరంచెల్లరునూ, హాహాకార మొనర్చి రాప్పురిని దైత్యాధీశుండు అల్లాడగా పరసతుల పట్టరాదని పలుకరాదు. మీరేడు నేర్పినవిద్యయే యని వినుండనుచూ దానవినిబట్టి ఏపుమై మానభంగ మొనర్ప నొక వానరుండు పూనుకొనియెను. ఔరా! రావణా! యెంతచేసితివని దైత్యాంగనలు మండోదరికి దెలిపి, యీదుర్నీతిని నివారించి దానవాంగనల బ్రోవవేయనుచూ యేడ్చిన అప్పుడు రాముండు విని, అవివేకమున సంచరింపతగదంచు, ఆవానరానీకమునకు మందలించెను. తండ్రియానతి జవదాట తగదని వానరులు రామభద్రుని పజ్జకేగిరంత, భానుండుక్రుంగగా గాఢాంధకారంబు అంతటా గ్రమ్ముకొనెను.

దనుజాధీశుండంత విచారగ్రస్తుడై

—: మాల్యవంతుని సలహాగైకొనుట. :—

కనులొక్కింత చెమ్మగిల్ల కింకర్తవ్యతామూఢుడై దనుజాధీశుండు, ధర్మజ్ఞుండైన మాల్యవంతునిగని మౌనము వహించి, నిశ్చలమతితో గంభీరుడై నిల్చి యిట్లనియెను.

ఓ మంత్రివరేణ్యా! దానవుల హాహాకారమువింటివా? మాకు నీవు మాతామహుండవు, ఏతన్మాత్రుడవుకావు? అన్నింటా మాకు పెద్దవు. మాతండ్రినాటనుండి మంత్రివై ఖ్యాతిగాంచితివి. ఓ మంత్రివర్యా! ఈనాటి ఘోరరణమున,

దానవసైన్యము సగము దగ్ధంబైరి. నానావిధనాయకులలో, సేనానాయకు డొకండుమాత్రమే శేషించెగదా! ఓడక బల హీనులు పోరాడిరి. బలవంతు లోడిరని బల్కుటకు నోరా డదు. మనకు శుభంబగునా? బెండ్లు మునిగినవి, గుండ్లు తేలి పోయినవి; మంత్రివర్యా యనుచు దురముల నారితేరి, బల వంతుల వివిధాయుధములచే బోరిగొని అష్టదిక్పాలుర పొంక మడంచిన దైత్యకోటి, వానరులకు ఓడిపోయిరనిన వినిన నవ్వరా? సిగ్గు సిగ్గు, గ్రామసింహములు, సింహముల నెది రించి పరిమార్చి నట్లాయెను. ఆయుధముల నెరుంగని వాన రులు, ఆహవశిక్ష నెరుంగుదురా? తన్నాయకుడు అక్కటా సామాన్యనరుండెగాక అతీతుడౌనా? మాదానవమాయ నతి క్రమించి రణమల్లులమైన దైత్యుల జంపుటేమి? అన్యా యమూ న్యాయమూ దలంపక వానరుల వధించిన తప్పా యనెను. ఆటవికులు, పదాతులు అయినకోతులు ఆయుధ హీనులు, అంబుధిందాటి పరాక్రమించి రణక్రమశిక్షబొందిన మాసైన్యమును నిరాఘాటముగాజయించి దశకంఠుని శుంఠిని జేసి రౌరా! బాహాటముగా ఆనలంతులకు అద్భుతవిక్రమ మెట్టులబ్బెనో యనుచు, కరంబులు తొట్రిల కుండనెత్తితి, మహాకైలాసము దుస్తర మాయారణ విక్రమక్రమముగా చక్రాదులను గెల్చితిని. బిరుదులు "రావణా, జగద్విద్రా వణా" యనుచు నేను నరులనూ; వానరులనూ; జయించ కుండిన నాజన్మంబేటికి? ముదుసలివి, ఆర్యుడవు; బుద్ధికిబృహ

స్వతివి, ఎల్లశాస్త్రంబులు చదివిన పండితుండవు. అఖిలంబు నెఱుంగుదువు; ఉపాయంబు దలంతువేని అది వ్యర్థముకాదు. యెన్నడూ దానవాభ్యుదయముఁనుగోరి ఇది తప్పు ఇదిఒప్పు అని యిపుడు మాకు చెప్పుచూ యని రావణుండు కోరెను. నాతలంపు నీవెరుగుము. తాతలు చనినత్రోవ తప్పి చరింపను. ఇపుడు నీతులు చెప్పబోకు; నాతలకెక్కవుసుమా? నరవానరులను తప్పక జయింతును. నీవు లోకమెరింగినవాడవు; నీవెరుంగరాని రాజకీయాంశ మెందేనెకలదా? ఓజనవినుతా దానవోద్యానవన వసంతా! మంజులస్వాంతా! మతిమంతా! మాల్యవంతా యని సంబోధించిన యాతఁడు అహో! కులనాశనహేతువైన యీయుద్ధము విరమింపజేయుటెట్లు? కలహప్రియులై భూపులందరూ, ధనమును రాజ్యమును. జనమును ధ్వంస మొనర్చుదురొక్క వ్రేల్మిడిని వనితకో, అన్యరాజ్యాహరణంబునకో యని యిట్లనెను. ఓచతురానన నాన్వయ్వయోపనిధిచంద్రా! వినిర్జితేంద్రా! సంకోచింపక, చెప్పుమనికోరితివిప్పుడు మర్మమునుదాచిన కీడుమూడునని తథ్యమేబల్కెదను, మర్త్యుడని పద్మలోచనుని ఆలోచించితివా? పుడమిదైవంబు నరుడయి యవతరించె, మానవదానవాతీతుడతడు, ప్రభువరా శంకలేకుండ మేల్కొనుము. నెమ్మిదైవమ్మునమ్మిన, నమ్మకున్న భండనంబున ప్రత్యక్షానుభవమువలన, దెలసెను రాముండు దానవాతీతుడనగ ఆహవంబు త్యజింపుమసురనాథా. యనెను, నరుడో వాన

రుడో కిన్నరుడో తెలిసికొనుకాలము అంతరించెను. అయో
దాపరించినముప్పు తప్పుకొనుటయెట్లో బుద్ధిమంతుడు యో
చించవద్దా? వినుము. అనుకూలమార్గము వెంటనేకనుగొని
యుద్ధచింత మనమునవిడచి వైరమునుమాని శాంతమువహిం
చి విరోధికి జనకజనిచ్చి పొమ్మనుము. చయ్యనవాతడు లంక
నుండి యీవననిధిదాటి వానరులంబాసి పురంబున కేగినంత నే
తరుణమునుగాంచి శత్రుసైన్యములువృద్ధి జేసి వానరసము
దాయమును వెరవున మనపక్కకు ద్రిప్పి ఆపయిని వెంటనే
రాఘవుని పట్టణముముట్టడించినచో స్థిరముగా రాజ్యలక్ష్మి
యున్నా సీతయున్నా ఓదానవనాథా! నీకుచేకూరును.
ఇది సమయముకాదు సమరమునకు. వీరులుభీతచిత్తులై ఎద
దలపోసిచూడుము, యిప్పుడెయ్యదికర్జమో సీతనిచ్చి యీ
యదనున కీడుబాపుకొనినంత ప్రతిష్ఠకుభంగమని దుర్థమున
బోకుమా ఓప్రభోత్తమా! దురభిమానము బొందకుమా యు
నెను. ఇదిరాజనీతిపద్ధతి మదికింపగుగాక. వినుము, ఇంకొక
కథ ఇదిదేవరహస్యము యీయదనున ఆత్మీయులకు వచింప
వలయును. అఖిలసృష్టికి పరమాత్ముడాదివిష్ణువు. అతనిలో
నుండును శంకరుండు అబ్జభవుడు: ధర్మసంస్థాపనార్థంబు
తప్పకుండా అతండప్పుడపుడు అవనిపయినవతరించును. ము
నురక్షోవిభులను వధించెను. ఈ భూస్థలినేబుట్టి ఈయన
ఘుండే. వినుమాతడే యిపుడు అయోధ్యలో శ్రీరాముడై
పుట్టెను. ఓదనుజాధీశ్వరా కాలరూపమున భూనారితమును

పెంపనూ చంపనూ అమోఘుడై సంచరించుచునుసుమా అట్టి విష్ణునితో వైరంబునీ కేటికి? పరమేష్టిసృష్టింపగహరుడెల్లరసంహరింప హరిపాలింపనూ, ధరదోచ్రవనూ అవతరించినపరమాత్ముడు గాకరామభద్రుండునరుడా? ఎవ్వాడు త్రిలోచనుండగుమహేశ్వరుని స్వాంతమందు మెలంగునో ఎవడుకృపాసముద్రుడై యెల్లెడ నెల్లప్పుడు నిండియుండునో ఎవడు భువిని, దివినిగల బలహీనుల బ్రోచునో ఆతడే యీ రా ము డు రవికులసంభవుండయినసర్వగుణాభిరాముడుభగవంతుడాదివిష్ణువు. పగబూనినబ్రోవగలడె? ఫాలాక్షుడేని మగడాగ్రహించి గొట్టినమొగసాలామగువబ్రోచునా? ఓపుణ్యజనేశా ఓజననీ! జానకీ, నీకుమొక్కి—తి నిదేసైరింపుమాదోషము. నినుగొంపోయి, భవత్పతినిగలిపెదను, లెమ్మనుచు సీతను రామునకు భక్తితో సమర్పింపుమా. ఈదనుజేశ్వరుడనుఘుడని ముల్లోకములవారూ నిన్నుగ్గింతురు, అనఘులు ప్రాజ్ఞులుపలుకరా "అపయశోద్యస్తికిం మత్యునా?" అనువాక్యంబును నీవుమన్నెరుగవో యాలింపవో నిష్ప్రయోజనముగా నిష్కారణముగా యుద్ధమునకు గడంగదగునా? శాంతించినచెల్లదా? దనుజాధీశ్వరా! నీప్రస్తుతస్థితి మదినితర్కించి యోచింపుమా యనెను. వృద్ధుడను కాలానుగతిని పెక్కురజూచినాడను రాముడెవ్వడో బుద్ధితోదలంచి నీకులంబు భువిలో వృద్ధిబొందనెంచితివేని ధరాసుతను తనభర్తకిచ్చిరమ్ము. పిమ్మట యశోధ్వజుడవై హాయిగాకాలముగడుపగలవు. రాక్షసేంద్రా!

అరిషడ్వర్గము గెలిచిన అరిధీరుని జయించినట్లు. ఓయసురనాథా! సంగరమొనర్చి జనశోణితసాగరమున పురలక్ష్మినిదోఁచియు, సాహసించితివా! అతనిప్రభావమెట్టిదో యదార్థము తెలియక యిట్టియుద్ధపద్ధతికి తెగించితివి, ఆతడు దైవసత్వము లేనివాడైన ఒక్కతూపున గెల్వవచ్చును. అటులగాదుసుమా! వెంటనే క్షితిసుతనిచ్చిరమ్ము. రఘుశేఖరు డెంతటివాడో తెలియును, తెంపరివై రఘూద్వహుడు దేవుడా? మానవుమాత్రుడంచు సాధించి వధింపనెంచితివి, అట్లుకూడదు. వానిసతిని తొలి దొల్త నొసంగిరమ్ము. నీసంపదజూపి నేదిరుగా జానకిని దెచ్చి నీకిచ్చెదనుయనుము. ఇపుడుమాత్రం ఆజిదలబెట్టకు సర్వము విషమించినదిసుమా! ఐహికరాజనీతియూ పరమార్థమునూ రెండున్నూ చెప్పితిని, వ్యామోహమువిడచి జానకిని భూపతికి వెంటనేయొసంగి పిమ్మట యుద్ధమందు రాముని గెల్చి జనకాత్మజను, రాజ్యమునుగొనుదువో, లేక వానిభజింతువోఓ దానవవంశభూషణాయనెను. నిన్నుసేవించి యనిసంబూ నీవొసంగు నిష్కపటములందుకొని నెగడినాడను. నిజమును నిష్కపటముగాబల్కితిని. గాన సత్యమునుగ్రహించి నీకు యనుకూల సరణిని జనుము.

శాస్త్రవేత్తవు, సర్వార్థసాధకుడవు, యుద్ధముల నారితేరినయోధవరుడవు, నీవు ఆయుధజీవితంబెరుగుదువు. ఓదానవకులనాథా! యిదివ్యర్థమని నీవెరుంగుదువు, సాధ్యమయి నంతవరకూ భూపుండు సహానముసడలి అనికిజొరఁడు. సామ

మున కార్యములు జేయుట మేలు. ధీబలంబున రిపులను సాధింప వచ్చును.

రావణుడు మాల్యవంతుని సలహాను త్రోసిపుచ్చి
—॥ దైత్యులతో సంప్రతించుట ॥—

అనిన రావణుండు విని తలలపంకించి యిట్లనియెను. కాల మతిక్రమించినది. ఆనరనాథునితో సంధికిసమయమిదిగాదు. ఒకవేళ నేనుఅహంకారమువదలినా దనుజానీకముసమ్మతించునా? ఇంకాతర్కించుటవల్ల ఫలితమేమి? అనుచూ నొకించుకఖిన్నుడై మనమున పలువిధములదలచి పొంకబింకములు సన్నగిల్లగాజని నిజవీరవర్యులకు సర్వమెరిగించి దనుజులు పందలా! రామునిజయింపజాలరా? కపులధాటికి మీరు యోహటింపలేరా? అనినదైత్యులెల్లరూ, నాగ్రహించి, రోషమిగురొత్తగా వైరులవధింతుమనిన మేఘనాథునిగనినంత నాతండెల్లరులజూచి యిట్లనియెను.

మేఘనాథుడు తన పరాక్రమమునుదెల్పి
—॥ ధైర్యము జెప్పుట ॥—

అమోఘబాహుబలశౌర్యమున నరవానరులజయింప సమర్థుడెవ్వడని చింతించనేటికి? అసురసైన్యము తలంకునా? దైన్యముబొంది హైన్యముగొనక తెగించి, నన్నుయుద్ధమునకు బంపినవారినందరినితప్పక సంహరించెదననెను.

వెడలి యనేకబలవంతులబీకరమణచిన వీరసింహుడుండగా చేవలేనిశునకము నీకడుపునజనించెననుకొంటివా? నిర్జ

రేంద్రుని యీనీకొడుకుజయించి లోకమందుగొప్పయశమును గాంచెనని కీర్తివినలేదా? ఇప్పుడయినా ఆకుమారునివాడి కనుగొనుము, గుండ్రంబైన సాధనస్సునుండి కోటానుకోట్లు శరములు వడిగావిడువగా నిప్పులువలేపోయి ధీరులైనకపులు సహింపలేక మనోవిభ్రాంతిజెంది, పారిపోవుదురు. ఓతండ్రీ! రావణా! పోరి జయించివత్తునా సంతాపమువలదనెను. అరిశిక్షా క్రమబాహువిక్రమదుర్వారులై సురలోకాంతకులై నరాంత కులు రక్షోవీరులు యీరీతినివానరసైన్యమును కోహాటించె ననిన నాడెందమున సంతసించెదను. ఓదైత్యనాథా! ధైర్య మునువిడువకుడనెను. నావిక్రమపరాక్రమములుజూపి నరవా నరుల దునుమాడి నీమన్ననలగనిన చాలదా? నాకీర్తి ప్రతిష్ఠలు తెలియగలవుతండ్రీయనెను కపులసైన్యములతో దైత్యసైన్యముచే పోరించి సంహారింపజేతును. రామునిఆజిలో కనుగొని వారింతును. అమరులుభీతిల్లి నన్నుశ్లాఘించు రీతిని దైత్యనాయకులచే ఘోరయుద్ధ మొనర్ప జేతును. లంకలో దశదిశలూ వినబడునట్లు శంఖరావంబుపూరింతును. అనుచూ వచించుచుండగా చంద్రుడస్తమించెను. కాంతులు అడుగంటెను. ప్రాగ్దిశను అరుణకాంతిరహించగా తమంబు నశించెను. క్రమముగా నినుడుదయించెను. లోకులకు శుభ మగునట్లు వెల్తురు ప్రకాశించెను. అసురభంజనుడైన మార్తాం డుడువలె భానువంశసంభవుడు నిస్సందేహముగా రాక్షస సేననుగూల్చి ఆనందమెల్లడల బాదుకొల్ప, శక్రాదులు పొగ

డగా దైత్యులందరికి డెందములు తల్లడిల్లెను. ఇనకులేంద్రుని అభ్యుదయము దెల్పునట్లు ఇనుడుదయించెను, ఇనసుతు నాన తినిగని దోర్బలుడగు లక్ష్మణుడు శరాసనగా వాయునందనుడు అందరుకపిసైనికులమేల్కొల్పి నంతలో వైరులు సంచలించురీతిని, వానరులంతా లేచి సిద్ధపడిరి. అర్కునీ, అర్కనందుననీ అర్కకులునీ గని మ్రొక్కిదైత్యసంపర్కమపుడులేకయుండగా మర్కటసైన్యము దైత్యసైన్యము నెల్ల సంహరింతుమని యథారీతిని దార్కొనిరి. సదాగతిపుత్రుడు ఆనందించగా జే, శ్రీరామా! రఘురామాయని వీరవానరులు శిలలతోను వృక్షములతోను గజయూథములబోలు దానవులు మొత్తుచుండగా రావణాత్మజుడు హుంకరించి కపులను మర్ధించెను.

—: ఇంద్రజిత్తు యుద్ధమునకు విజృంభించుట. :—

వాని సాహంకారగర్జనము,శంఖారావమును మీరెను. వాని యుద్ధనైపుణ్యతను సమస్త సుర, నర, యక్షులు బలే యని మెచ్చుచుండ అమోఘగతిం దాల్చెను. ఆదేవేంద్రారి చెలంగి, వానరుల యుద్రేకంబువారించి, రోషావేశంబున రామలక్ష్మణులకు తన బాహువిక్రమము కన్పర్చుచూ, దైత్యులు మెచ్చుకొనుచుండ శస్త్రాస్త్రవిద్యానైపుణ్యమును జూపెను. వచ్చెను చూడుడంచు దానవులు మేఘనాథుని రణకౌశల్యమును జాటుకొనుచూ కపీంద్రసైన్యము చచ్చెననుచూ, శకారిదు లల్లాడగా దైత్యసమూహము ప్రతాప

ములు చూపుచూ, దానవనాథునాత్మజుని మెచ్చిరి. అతి కాయుడు, ప్రహస్తుడు, త్రిశిరుడు, వ్యాఘ్రాననుడు, ధూమ్రాక్షుడు, వజ్రదంష్ట్రుడు, రణోత్సాహముతో వెంటరాగా, రావణి శ్యందనారూఢుడై తిరిగియాజికి బయల్దేరెను. నాకలోకము దాకునట్టి తనరథధ్వజము, ధూమకేతువువలే కానరాగా తురగంబులు పరుగున ధూళి అర్కమండలము అద్దమువలే కాంతులను తగ్గించుచుండగా సఫలీకృతమనో రథంబు, స్వర్ణధరాధరభ్రాంతి గొలుపగా, నిరుపమాన రథవేగముయొక్క ధ్వని, ప్రళయకాళగర్జనలువలేదోపగా, అఖిలదానవసేనాసమావృత, భేరీవినాదంబులు మారుమ్రోగగా, అమోఘబలసంపన్నుండయిన మేఘనాథుండు అట్టహాసమొనర్చుచూ సపరివారము తనవెంటరాగా సకలాస్త్రశస్త్రసంచయముతో యుద్ధమునకు వెడలెను. ఎచ్చటికేగినా యీరణరుద్రుడు విడువడు, యీనిశాచరుడు ఒడఁబడడు, యెంతటివాడొచ్చినా హెచ్చి పరాక్రమించుచున్నాడు. అట్టిబలుడిపుడు మచ్చరికించి యాజికివచ్చినాడు యని వానరులంతా తల్లడిల్లిపోవుచుండిరి. ధీరచమూవినాశనుడు, అధిజ్యశరాశనుడు, నరాశనుడు, పరాక్రమించెనుయనివానరులెల్ల భీతిల్లి, ఓసరిల్లి, బృందారకవైరి జలదంబురీతి హుంకరించి, టంకారమొనర్చుచు నిశితకాండములను క్రుమ్మరించదొడంగెను. వానరవీరులంతా దానవసింహమునుగాంచి కంపింపగా మరుత్సూనుడు భీతిల్లవలదని వానరులమందలించి

కోపోద్దీప్తుండై అసురపుత్రుని దాకెను. అనుమానముడిగి, యుద్ధమునకు ఆరాముని రమ్మనుము. పలుకుల ములుకులు వినుమా, ఒకింతకనుమా నాయుద్ధనైపుణ్యము యనెను, అనుచు శరవర్షమును హనుమంతునిపై కురిపించుచు, అసురేంద్రసుతుండు, తనశ్యందనమును అవలీలగా నడిపిస్తూ శ్రీరామచంద్రుని గనెను. ఏడీ రాముడుయనుచు నాతూపుల వేడిమికి యెందుండగలడో, ఆలక్ష్మణుడేడీ భీతిల్లి దాగికొనెనా? హనుమంతుడా! యెక్కడున్నావురా? నీలుండేటు పోయెరా? నలుండు యేమైపోయెను? వానరనాథుండైన సుగ్రీవుడెచ్చట తలదాచుకున్నాడు? బల్లిదుండగు అంగదుండు పారిపోయూనా? నన్నెదిరింపగలవాడెవడో రమ్మను. నాశరవహ్నిచే వేచెదను. కౌసికుజన్నంబుకాపాడంజని ముదుసలియైనరక్కసిని పొంకమణచి, బలహీనులైన భూపాలుర సభలోన ప్రాతవిల్లొక్కటి వంచివిరచి, కపటివై యన్యోన్య కలహముకల్పించి, ఖరదూషణాదిరాక్షసులగూల్చి, పిలచి, ఆలంబున నిల్చి పోరజాలక, పొంచి వాలినిద్రుంచి పొంగి పొరలి, దైత్యవిధ్వంసియనెడి మిథ్యాయశంబు అఖిలదిక్కుల వ్యాపింపజేసుకొని మునులమెప్పులబడసిన పురుషవరుడేడీ? ఆరాము డిపు డెందున్నవాడు? రాడేమీ? అని విజృంభించుచుండ అనిలసుతుడు రిపువ్వమని రాఘవునిలక్షోరీవిధమున అసురవర్యుని కెడుకుగా నగుగుడెంచి అట్టహాసముచేసి యిట్లు లనియెను,

## —: హన్మంతుని యుద్ధప్రభావము :—

ఓరీ ఆతతాయీ! రావణి నన్ను తప్పించుకొనివచ్చి నావురా? నీకు విడిచి పుత్తునా? ఇపు డెచటికి వెడలగలవు? నిన్ను నీరధమునుబట్టి విసరిగొట్టినట్టి దిట్టను, వినుమా యని ఔరా! వీడేడీ! వాడేడీ యనుచు పేలుచుంటివి. నిన్నెవ రైన మెత్తురనుకొంటివా? నీశరసరాసనపాండిత్యసరణిజూపి, ఓరీ యాతుధానా! వీరునిరీతిగా మాట్లాడుమా యనుచు ఈతండే శ్రీరాముడు జ్ఞానచక్షులతో నీక్షించి ధ్యానించి సన్నుతించుము. ఈతండు లక్ష్మణుడుమహాపరాక్రమశాలియని భావించి, సద్గతిగొనుము. నేను రాఘవులసద్భక్తుండను, నే నెవ్వడనో యిదివరకేచూచితివి. ఒకింత నాశక్తింజూపెదను; తాళురాయనెను. నీతండ్రిగారబెట్టిన ధూమ్రతలనాథునిదునిమిన ధూమ్రాసురుగెలిచెను. ఖ్యాతినిపొందెను వినుమితడే రామ భద్రుడు. ఇపుడైనా తెల్సుకోఅనుచూ వచించి యుగ్రుండై బింకమునుచూచి, హుంకరించి మగతనముగలదేని రమ్మనిమల్ల చరచి, అసురనాథునిపైబడెను. జింకబెబ్బులినిగనిజంకక పై బడినట్లు దోచెనీవరుస, అనుచూ ఇంద్రజిత్తు వివిధసాయక ములుప్రయోగింప సైన్యనాయకులు శబాసనిరి. మనుజాస నుండు బాణాసనములు మార్చుకొనుచూ, శరంబులవిడచెను. ఇట్లు లక్షలువిడువఁగా హన్మంతుడు అల్లల్లాడెను. ఎచ్చోట చూచినా ఇంద్రారిబాణాగ్నికార్చిచ్చువలే యరాతిసైన్య మును, భస్మీభూతమొనర్పగా దానవవిక్రమము హెచ్చె

ననుచూ కీశనాథుండు నిశ్వాసమువిడువ రావణాదిదైత్యులు మిక్కిలికుతూహలమునపోరాడిరి. కనుంగొనుండీమనుజాసన వరుడు పుంఖానుపుంఖశరసంతతికి హన్మంతుడెట్లోర్చెనో అనుచూ వేల్పులు ఆశ్చర్యనిమగ్నులైరి. మధ్యందినమార్తాండునిమ్రింగు ననిలతనయుని లోకారాధ్యుని వీరాసాధ్యుని వధ్యునిగా దనుజవర్యుడు యెంచెను. వస్త్రములో పూతికలు బోలు శస్త్రాస్త్రములు మేనగాడినఅంత హన్మంతుడు పాకశాసనుడేసినవజ్రమునకు గరుడుడురీతిని నిర్లక్ష్య మొనర్చెను. మేఘనాధుండు, అమోఘగతినియేసిన శరవృష్టివరుసగాంచి కపివరుండు కొండవలే కదలకుండెను. అపుడు యింద్రారి విసిగివేసారి వెల్లబారెను. వజ్రదంష్ట్రాదిదానవవ్యాఘ్రములు హనుమపైబడ ఆక్షణంబున అన్యకపివీరతతికి కాలాంతకుడై, బాణవర్షమునుకురిపించి. వరుసగావధించె కపిసైన్యమును కఠినరాక్షసవీరకాలుడు నీలుడు బాణవృష్టికిజిక్కి పల్లటిల్లెను.

### —౯ వానరదానవ సంకులసమరము ౯—

దానవగహనదవానలుండు నలుండు చెమ్మటలుం గ్రక్కి సొమ్మసిల్లెను. అమరసన్నుతయంగదుండు యంగలార్చెను. అత్యంతబలవంతుడు జాంబవంతుడు జంభారివైరిసంరంభమునుడర్చెను. ఇతరవానరసైన్యంబు చతురుండనుచూ రావణిని యెదర్చజాలక ప్రస్తుతించిరి, అంతసుగ్రీవు డాగ్రహించి ప్రళయమార్తాండమండలుండయి జంభారివైరి రణసంరంభంబుఅణగింతుననుచూ, సురనుతశుంభద్విక్రమరూఢిజూ

పించెను. బాణవితతిని తప్పించుకొనుటకుకుప్పించి రథమును తన్ని విరోధునినొప్పించి అమరేశునిమెప్పించి వేల్పులంతా పొగడునట్లొనర్చెను. రథివో అతిరథివో అని కపివిభుడు, రథ్యంబులసారథితో, నేలంగూల్చి రథమునుముక్కలగునట్లు దన్ని రావణియొక్కధనస్సులు ముక్కలుగాజేసెను. రథికులను అనిలోనుతికెక్కినయధికులదార్కొని రథమృగాధిపుడు మహారథినీనాయకులమనోరథంబుల వ్యర్థముజేసి రథ్యజరించెను. అంతమేఘనాధుడు భయంకరశూలముగ్రుచ్చి భాస్వంతతనూజు నేలబడవైచి వేరొండురథంబెక్కి కాలాంతకునివలె నరాంతకసురాంతకవీరులు హెచ్చరింపగా పంతముబూని ఒక్కమొగి వానరవీరులసంహరించిన కీడుదొలగించి సుగ్రీవునిబ్రోచి అంగదనలనీలాదులనుసరింప వజ్రదంష్ట్రాది వీరులతోడ బోరాడ హన్మంతునకు తోడుపడెను.

హనుమదాదులు వజ్రదాంష్ట్రాదిదనుజసింహులను రంహాస్ఫూర్తిగాసంహరించి, మేఘనాధునిపైబడి రాముడు మెచ్చుచుండగా ఘోరయుద్ధముచేయదొడంగిరి. హెచ్చయినవిక్రమముతో జవముతో బెక్కుతూపులనేసి విరోధులనేకులగూల్చి చెలంగితన్నుచంపగావచ్చిన జాంబవత్ప్రముఖ వాయునందనాదివీరుల మోహరించి అచ్చుపడంగ అసురాధిపునందనుడు ఉగ్రుడై పోరెను. మిక్కిలిబలపరాక్రమమున బ్రహ్మాస్త్రముసంధించి, దుర్వారప్రక్రియవిక్రమించు హన్మంతునిబంధించి,విషక్రూరాస్త్రప్రయోగమున జాంబవత్ప్రముఖ

వీరులను భీతిల్లగాజేసి హుంకరించి వానరవీరులు భీతిల్లునట్లో నర్చెను. దనుజులు చెలరేగుటయూ తనసైన్యము యిందజి జిత్ప్రతాపాగ్నికినింధనమయి క్షీణించుటయూ కనుగొని రామచంద్రుడు మరలాధనువును మిక్కిలికినుకచే గైకొనెను. రాముడు తనవిల్లెక్కిడి సమరోద్వేకవ్రాపౌడిచే ధనుజవ్యాఘ్ర మును సంహరింతునని దైత్యనాధునితమ్ముడు (విభీషణుడు) ఇట్లనియెను. నేనొకరహస్యమునుజెప్పెదనువినుడు యని స్వామి త్రినిబంపిన యీవీరునిసంహరింపగలడు గాన మీరుబాణము ఉపసంహరింపుడనినుడివెను. ఓయనఘా! ఎవరయితే పన్నెం డువత్సరములు నిద్రాహారములువిడచి సత్యనిరూఢిని తగు బ్రహ్మచర్యమును యేధన్యుడు అసామాన్యుడై మునివృత్తిని వ్రతదీక్షజేయునో యాపుణ్యాత్ముడే మేఘనాథుని సంగ్రామ మునందు వధించుటకు సమర్ధుడుసుమా;విచారించి కార్యమును జేయుడనెను.

వరతపస్సిద్ధిబడసిన బ్రాహ్మణుండు, ఏకపత్నీవ్రతుడు, లోకైకవీరుడు, అఖిలవరములగన్న యనఘుడితడు రావణుడు కాడుసుమా! రావణి వీడు బ్రహ్మసమానుడు అనెను. ఆలింపుము నామనవిని చాలింపుము. యిట్టికోప మీసందర్భ మున నృపనీతిని పాలింపుము. తమ్మునిచే వైరికుమారుని కూలింపుమనెను. అనిన విభీషణునిగని యధార్ధమును పల్కితి వని రాముండుమెచ్చి యిట్లనియెను. విరోధి ఆకొనినవ్యా ఘ్రమువలెనే తోచుచున్నాడు. వీనిని యీక్షణముననే బరి

మార్చి ఆపయిన్న అనుజుండగు లక్ష్మణుని పంపెదనని దనుజ వరుడు యుద్ధమునకు సన్నద్ధుడాయెను. వీడు అక్షీణప్రతాప గరిమగలవాడు, అక్షౌహిణీశిక్షాదక్షుడు, వీని సమరోత్సేకము వారించిన లక్ష్మణుండు సమరవ్యాపార దక్షుండగును. ఇంద్ర జిత్తు అలఘుడు, అస్త్రకళావిశారదుడు, శౌర్యస్థయిర్య గాంభీర్య నిశ్చలుడు, కాలుని సమానుడు, ప్రళయపశ్యత్ఫాలుడు, చలమేపారగపోరి వైరులసాధించి బాధించు, యీబల భిద్వైరికి, సాటివీరుడు, యీబ్రహ్మాండగోళంబున గలడా యనెను. అనఘా! యీబలునకు యింద్రజిత్తుయనుట ఒక గొప్పకాదు. ఒక్కడే జాంబవంతుని హనుమద్వానరముఖ్య వీరులను బాహాటంబుగా గెల్చెను. నేను వీనిబలమును తుది ముట్ట శోధించినగాని యీపట్టున నాతమ్ముని యుద్ధమునకు పంపజాలనుసుమా! వ్యామోహమున బలుకుచున్నానననెను. ఒక్కండే పెక్కురను యుక్కణంచి చెక్కుచెదరక బెదరక, చెనకకయున్నవీరుని మర్మమెరుంగ, బెక్కుగతుల శోధించ కుండ వీనిసాధించు టెట్లనెను. అమరేంద్రుని గెలచినమాట కేమిగాని, వీడుబలేబలాఢ్యుడు, అప్రతిహతసుప్రతాపమున ప్రస్తుతిజెందిన వీరవానర ప్రతతిని సంహరించెను.

## —: శ్రీరామ యింద్రజిత్తుల యుద్ధము :—

ఏవిధముగానయినా యీవిరోధిబలగర్వ మణంపక తప్పదిపుడని రాముండనెను. అనిన విభీషణుండౌనవిన యిన

కులతిలకుండు శత్రువుని దరహాస చంద్రికాంతి తనకండ్లెదుట తాండవింప పరికించుటకై వెడలెను. జ్యావల్లీనినదంబు సర్వ దిక్కులకు వ్యాపింపగా కోదండవిద్యానైపుణ్యముజూపి రాఘవుండు అమోఘాస్త్రిచయముల గాచుకొండనుచూ దానవ వీరులారా కాచుకొండని విడిచెను. అపుడు దేవేంద్రారి చలించి దేహము కంపింపగా వ్యాకులంబొందెను. కరములు కదలెనో లేదో శరములు సవ్యాపసవ్యసరణని చెలగినవి. దురము, కరము, దుర్భరముగానున్నవని, అసురనాధుపుత్రుడు రాముని జూచి జింక యొకొన్నసింహము నెదుర్కొని దాకినట్లు, లంకకువచ్చి నీ లావుచేవలు చూపనెంచితివా? జంకక నిలచి నాబాణజాలమున కోర్వగలవా? ఓ ధరావరా! నీబోటి వీరులను పెక్కుర జయించితిరా, నీవనగానెంత యనెను. సంహారకార్యదీక్షచే చెలంగి, రక్షకులసింహంబుల దాకనెంచితివా? నాశరసంతతిచేతను నిన్ను నేడు ద్రుంచివేతుననెను. అనుచూ తనశక్తికొలదీ పోరాడెగాక తారకబ్రహ్మనామ, కోదండరామ, విక్రమునిముందు శక్రజిద్విక్రమము దనుజులు విహ్వాలింపగా వికర్మంబయ్యెను. ఒకించుకైనా చలింపక బాణపరంపర నేయుచూ విజృంభించిన రామచంద్రుని యమేయమహాత్వమూ, బాహుసత్వమూజూచి భీతిల్లి ముఖాముఖి బోరిన కీడుమూడునంచెంచి బలారివైరి కపటవృత్తికి జొచ్చెను.

## మేఘనాథుడు కపటయుద్ధము జేయుట.

—: (మాయ యుద్ధము) :—

రోషము లేయుచూ, వికృతరూపమునుదాల్చి మనో వికారము దోపగ జేయుచూ, రక్తము గ్రుమ్మరించుచూ పీపు తట్టుచూ, కొరవినిప్పుల రుప్పుచూ ఇంద్రజాలమునుజూపెను. తుదిఫలము శూన్యమయ్యెను (బలారివైరికి) శక్తికొలంది రక్తమాంసముల గ్రుమ్మరింపగ జేసి కొంతసేపుమబ్బుచాటున డాగి తబ్బిబ్బులనుబెట్టి, కొండలదొర్లించి కొంతసేపు ప్రాణాంతకముగా బాణాయుధముల కురిపించి వెరపించి కొంతసేపు శాకినీ, ఢాకినీ, ఛండికా, భేతాళ ఘోరకృతులజూపి కొంత సేపులడలెడి పిడుగుచప్పుడులతోడ క్షోణికంపింపజేయుచూ, కొంతసేపు అసురమాయారణార్భటి లెసగజేసి, అలసివేసారి, అమరవైరి ఒకపాము గరుత్మంతుని తికమకలంబెట్టి తుదకు గతించినగతిని అసురవర్యుడు వికటించి సకలాంతర్యామిని యెరుగజాలక యణగెను. వేసారినవైరిపయిని వేసాయక సంచయమును రాముండు విడచెను. ఏసాయము నొందజాలక యింద్రజిత్తు మిక్కిలి భీతినిజెంది పారిపోయెను. అజుడూ, మహేశుడూ యవ్వనిమాయకు గిజగిజలాడుచుందురో పరికించగా ఆదివిరాట్టుండెనడో తానిజంబరయలేక యవినీతికి జొచ్చెనుగాక. యెన్నండయినా అసురవీరుడు యెన్నిమాయలను పన్నినా విజయము పొందగల్గునా? ధర్మమున్నచోటనే జయము నిశ్చయము. చండతరమార్తాండమండలము, శర కిరణసంచయంబున సురవిరోధి కపటకలుషిత మాయాంధ

శౌరంబణచి, అఖిలవానర పద్మంబు లలరజేసెను. సురవైరి నిలువక పరువులెత్తెను. అర్కుండు అపరవారాశి నస్తమించెను. స్నానసంధ్యాద్యనుష్టాన సమయమనుచు మారుతాత్మజునికలసి రాముండు వెడలెను. అప్పటివఱ్కు రామునియందు నిర్లక్ష్యభావ మొందియున్న యసురవరుడు రామునిగూర్చి యెవ్వడోయనుచు ఆత్మ పరిపరివిధముల నరసిజూడ సత్యమునుగ్రహించె. రాముడసాధ్యుడనుచు శివుడో, సుజనసన్నుత కేశవుడో, వరములగొని భువినిజన్మించిన వాసవుడో, మానవుడో, ఆదినారాయణుడో ఈరాఘవుడు యెంచిజూడ, ఎవడో మహానుభావుడు, జితేంద్రియుడు యెక్కడిమర్త్యమాత్రుడు? ఈరవికులసంభవుండు అఖిలరాక్షసకుల ధూమకేతువై అవని జలంగెను. మాజనకుండిది ఆరయజాలక మోసపోయెను. వాస్తవముగా వీడు దుర్జయుడు, అసాధ్యుడు దైత్యులకు అవధ్యుడు. ఔగాక వీడు దానవనాగాంతకుడౌనుగాక. నాకేమిభయము ఓగాత్యమువాటిల్లునా? బాగోగుల నరసి వీనిబలమున వధింతును. అని చని తనజనకుంగని ఓ జనకా కపిబలము సగము నశించెను. కనుగొనుము, రేపు మిగిలిన సగము అనపాయగతిని సంహారింతుననెను.

అరిలోకాంతకుడు దైత్యధ్వంసియైన రాఘవుడు యూహింపగా సంగ్రామంబున వానిజయింప యెవ్వనికయినా శక్యముకాదుకాన, వానితోపోరుటటుండ లక్ష్మణునితప్పక పరిమూర్ఛను. అప్పుడు తమ్మునిపైని వ్యామోహమున రాముడు

ప్రాయోపవేశమొనర్చి అడుగును. ఒక్కొక్కదెబ్బకు యిరువురువానరులు నుక్కడంగి చచ్చినచాలదా, ఓజనకా! రేపు చూడు నాప్రతాపము. ఆబ్రహ్మకయినా గుండెబ్రద్ధలగును సుమా. లయకాలుడు కన్నువిప్పి నిప్పులరుప్పి యాజికివచ్చెననుచూ వానరులెల్లరూతల్లడిల్లగా మచ్చుకైనా ఒక్కడినైనా విడువక మాడిమసంగినమాడ్కి యెల్లరనూపచ్చడిజేసెదను అంత భానుండు అస్తమించెను. ఇంతవచింపనేల రేపు రిపులెల్లరూగతించగా ఒక్కింత నాప్రతాపమును గ్రహించవచ్చునుయనిన మాల్యవంతుడు నీవంతటివాడవాదువని అందరిముందరమెచ్చెను. అంతట మహాప్రతాపఖనియైన కుమారుని రావణుండుకని ఇట్లనియెను. నీవు లక్ష్మణుని జయింతువేని ఓతనయా! ఒక్కతూపున రాముని నేజయింతును. నేల్పులు అడలునట్లు విజయలక్ష్మిని గైకొందును. నీప్రతాపవహ్ని రేపు జూపుము పుత్రాయనెను. ఈరాత్రి విశ్రమింపుము. రేపు భుజవిక్రమమేపారగా పోరాడవచ్చును. ధీరుడవై విజయేందిరతో పరవీరుల పరిమార్చిరమ్మనెను. పగలంతా పోరాడియలసినవారగుటవలన యిరువాగులవారు అపుడు సేదదేరిరో లేదో కాని, ఒకకనురెప్పపాటుకాలమున సూర్యోదయంబు నొతవెను. ఇపుడు అమరేంద్రుని గెల్చిన మేఘనాథుడు దప్పెటలు మ్రోగజేసి నిజధన్వమునుబట్టి లక్ష్మణుని తప్పక నేడు సంహరింతుసని వచించి ఓదానవవీరులారా! మీగొప్ప జగంబున నిలుపుకొండు.

అని కనుతెర్రజేసి అలముసేయుకాలమిదియనుచూ ఇనుండుద
యించెను. దనుజోత్తములారా! మేల్కొనిరండుఅరాతికోటికి
కాలముదాపరించినదని, ఒకజంఘాలునిచే చాటించగా కోలా
హాలంబుకలిగెను. అక్షయబాహుబలంబున, నేడు వైరులశిక్షిం
చెదనని, ఫాలాక్షునిచందమున ధూమ్రాక్షుడపుడు ఆహవము
నకువచ్చెను. సామ్రాట్సమర జయశ్రీ సామ్రాజ్యము బ్రో
తుననుచూ సంరంభమున తామ్రాక్షుడుక్రోధ తామ్రాక్షుండై
వచ్చెను. శిక్షించెదజలజాక్షుని రాక్షసకోటిని రక్షించెదను
రణమునందనుచూ లక్ష్యపెట్టక వానరవీరులభక్షించెదననుచు
వ్యాఘ్రాసనుడువచ్చెను. అంత బలిముఖుండను రాక్షసుడు
బలవంతుడెవ్వడాయని నాదోర్బలమును జూపించి కపివీరుల
దునుమాడెదననుచూ, వచ్చెను. శరభాసురుండు వానరవీరు
లంజంపిభక్షించెదననుచూ, శరభాసురుడై చనుదెంచెను.
ప్రహస్తుండను వీరదానవుండు అరిసైన్యమును ధ్వంసమొన
ర్చెదనంచూవచ్చెను. యమునిమహిషివలెనుండు మహిషుం
డు నన్నుమీరినమహిమాఢ్యుడెవండనుచూ, మహితజయశ్రీ
మహిషీమణిని నేదెచ్చెదనని పలుకుచూ వచ్చెను. అంత,
విక్రమవిజయస్తంభులు , ప్రఖ్యాతవీరసన్నుత రణసంభులు,
కుంభనికుంభులు కుంభినికదలించుచూ వెడలిరి. సురాంతకుం
డు కుంతమునుధరించి, కపులవధింపక, నాస్వాంతముశాంతింప
దని, వేల్పులల్లాడగా యేతెంచెను. అతికాయుడు, దృఢకా

యుడు, మతియుతుడైన మహోదరుడు, మకరాక్షుడు త్వరిత గతిని వాహనములపై నెక్కి క్షితికదలునట్లు సేనలతో వెడలిరి. మూఢుండై ధ్వజమెత్తెను. భండనమందు రాముండేపాటి ప్రౌఢుండోయని రూఢి తెలుసుకొనగా ప్రకంప నుండు రథారూఢుండై కనుటెర్రబార బయల్వెడలెను. తంతం నాదము మారుమ్రోగగా, ధనుష్టంకారముం జేసి, వైకుంఠు డెవ్వడురా, రాముండెవ్వడురా ఘోరాహవక్రీడలో, దశ కంఠుడు శుంఠుండనుకొని బలముచూపింపవచ్చెనా? కాలుని బోలి రావణుని ప్రతాప మెరుగక కాబోలు వచ్చెననుచూ కొందరుదైత్యనాయకులు, కొల్వగా మధ్యందినభానుమండల విధంబున భాసిలి నిశ్చలాత్ముడై క్రిందూమీదూ కానక సిం హముజండాగాగల రథంబెక్కి, విలయాంతకునివలే, రావణి బయల్వెడలెను. దానవనాథునానతిని త్రిశిరుండు ప్రతాప గతిని, సైన్యముముందరనిలచి, తొలుత నానావిధనిశితా యుధముల రణంబుననేయగా వానర్లందరూ వానిపైబడిపోరి అమోఘంబుగా గడిమీరి కపులు పైబడగా, దైత్యసేన తడ బడుచూ తార్మారాయెను. పిమ్మట మేఘనాథుడు పుడమి గడగడవడంకగా, తనరథమును వడివడిగా నడిపించుచూ, యుద్ధమున జేరెను. శంఖారావమునకునూ, హయరింఖానినదం బునకునూ రిపులు చలింపగా పుంఖానుపుంఖముగా యమకం ఖాణ, విషాణబాణకాండమును వదిలెను.

### హనుమజ్జాంబవతాది కపివీరులు, మేఘనాథునితో
### —: ఘోరయుద్ధమొనర్చుట :—

దనుజాటోపమణంతుమంచూ,సమరోత్సాహమునహనుమజ్జాంబవతాప్రముఖులు ధైర్యసాహసంబులతో జని,ఒక్కుమ్మడిని, వైరవీరవితతిని జక్కాడి బాహుబలములజూపుచూ రావణి రథంబును ఆఘట్టున దాకిరి. ధూమ్రాక్షుడు ఉగ్రతామ్రాక్షుడై బలనందను నెదిర్చి నిలువరించెను. పరజలదప్రకంపను డకంపనుడు, అంగదునిదాకి, యాగ్రహించెను, శస్త్రాస్త్ర విద్యాపరిశిష్ట. ప్రహస్తుండు నీలునితోపోరు నిర్వహించెను. దృఢముష్టిని హతవైరిని కాయుండు, అతికాయుండు, అతిధృతితో నితరుల నెదిర్చెను. త్రిశిరుండు అసురవీరుల రేపి, పోరెను. అంగరక్షకుండైన మకరాక్షు డతులసేనతో మేఘనాథుని చెంత నిలచెను, అంతకంతకూ రణమతిఘోర మాయెను. పిమ్మట దేవేంద్రారి ఉన్మత్తుండై నిటలాక్షునైనా ఓడింతును. ప్రళయకాలునిగతినిపోరాడవచ్చిన వైరిసింహామును విజయలక్ష్మీనాథుండనైననేను,ఘోరాసావమున క్రీడించవచ్చితిని, ఆలక్ష్మణుడేడీ యనుచూ బాణముల విడచెను.

### —: లక్ష్మణునితో యింద్రజిత్తు యుద్ధముచేయుట :—

ఔరా! దానవపుత్రా! వీరావేశమదప్రలాపములాడిన చెల్లునా! నేడు నీసమరవ్యాపార మేపాటిదో చూచెదను, రారా యనుచూ రామానుజుండు, ఉగ్రుడై శ్రీరాముని మ్రొక్కి-యానతింగొని యుద్ధమునకు చనెను. ఉన్నతబాహుదండ

ముల ఉన్నతశరాసనంబు లోకోన్నతవీరకోటికి భయంబు కూర్చ విశాలవక్షమాసన్నజయేందిరాసతికి స్థానంబుగాఁగ. అమోఘసత్వసంపన్నత లక్ష్మణుండు ఆజిలో హిమవద్గిరివలె ఒప్పెను. సర్వజననుతగాంభీర్యశౌర్యధైర్యసమన్వితుండగు లక్ష్మణుండు తనసుతునిపై దార్కొనినయంత దైత్యవిభుఁడు సాయుధయోధవరుల త్వరలోఁబంపెను. శిలలు, నఖమ్ములు వృక్షములు. శిఖరములు, భీకరాయుధములరీతిగా వీరవానరులు దానవులనుదాకి బలముజూప నంబునిధి వేరొండు అంబునిధినిదాకినటులదోఁచెను. పిడుగులంబోలు గుద్దులనడచి పొడిచి, కుత్తుకులంబట్టి పండ్లతోఁ గొరికి వానరులు విజృంభించిరి. భండనమున జయజయధ్వను లాక్రమించెను.

—: దానవవానరవీరుల సంకులయుద్ధము :—

సురలు భయసంభ్రమంబులజూచి మెచ్చిరి. ఉగ్ర దానవ వానరయోధుల ద్వంద్వయుద్ధంబు భయనమైప్రళయ కాలజలద గగనంబుసరణిదోఁచెను. హయభటోద్ధూతబలము గొనగ నివురుగప్పిన నిప్పులై వెలుగునట్టి రక్తపూరితవిస్ఫుల గర్తములందు, కోతులూ, రక్కసులూ పోరిపోరి, కూలబడిరి. దానవవిరోధి వ్యాఘ్రముగతిని, చనుదెంచి మదీయసోదరుం డేవిధిని జెనంగెనో, ఒకింతప్రమాదము సంభవించినచో, బ్రోతునని చేతనుధనువెక్కిడి,నిలచియుండఁగా రావణుండేగుదెంచి రఘురామునితోఁ ఉగ్రుండై దార్కొనెను. అగ్రహావేశమున మహోగ్రగతిని రామరావణులొనరించు రణముకంటె

ఇంద్రజిల్లక్ష్మణుల ద్వంద్వసమరసరణి సురలకప్పుడు చూడ సొంపుగా కనబడెను.

—: మేఘనాథుని లక్ష్మణుల ఘోరయుద్ధము :—

కన్నులనుండి క్రోధమహాగ్ని వెలుంగగా, భీకరానన బింబంబు కెంపుమీరగా, ఉభయ సేనానాయకులు మెచ్చు రీతిని, అన్యోన్య ద్వేషులై ఇంద్రజిల్లక్ష్మణులు పెనంగజొచ్చి ధనుర్విద్యాప్రదర్శింపజొచ్చిరి. ఘనబాణక్షతరక్తధారలొలుకగా, గాయంబులు, వనిఖిల్పించిన మోదుగపూలువలె భాసిల్లగా ఉగ్రపలోకంబులు శూలకంటె మున్నగాడం గగా. రావణి లక్ష్మణులు ఈర్ష్యాపేతులై పెనంగిరి, రోషించుచూ ఘోషించుచూ ద్వేషించుచూ, క్రోధజనితవికలోక్తుల దూషించుచు ధర్షించుచూ, ఘోరగా మతులు దోషించినవి. బలులకు తలమానికమగు బలవైరికి దిక్కులేదు బడవా! నీ తూపులకు నేనుజంకను తాటాకులచప్పుడుకు కుందేలెప్పుడైనా జడియునా? అనిఇంద్రవైరిఅత్యుగ్రశరా మొందువిసువలక్ష్మణుడు విరిచి నవ్వెను. శక్రవైరి ఒకశరమును సంధింపగా లస్తక మును లక్ష్మణుండు విరచెను. సత్తువలేనివాడో నవ్వు చప్పుడు విని ఓటుపోవని కుందేలుమాట కేటుగాని, రాచవాని యమోఘనారాచమునకు శీఘ్రముగా దానవవ్యాఘ్రము చచ్చును కామినీలోలుడన్న ప్రఖ్యాతిగన్న, ఇంద్రునిజయింపరో, వేల్పు టింతులెల్ల, నేయివ్రణములవాసి నోప్పించి సిగ్గులేక చాటించుకొందువా, లోకమందు ఈవిధముగా ప్రేలెదవా.

సారసగర్భుని వరంబుల ప్రభావమున అనిలో నా బాణ
తతికోర్చి చావకుండా నిలువగలవా యనెను. ఎప్పుడో ఏచో
టనో మహేంద్రుని గెలిచితినంచూ, ప్రజ్ఞలనిప్పుడు నా చోట
చెప్పుకొనుచున్నావు. నీవు నేడు కాటికి కాళ్ళుచాచుకొని
యున్నావు. నీతో యుద్ధము మాకు భయకారణమౌనా? నీ
భయచ్ఛరాసనములు వ్రయ్యలుచేసి, నీ ప్రాణములు ద్రుం
తును. సవ్యాపసవ్యముగా దివ్యాస్త్రనయమువిడచి నృపనం
దనుడు క్రవ్యాదు డాగ్రహింపగా సర్వేశునిగూర్చి చేతిచాప
మును విరుగగొట్టెను. ఎన్నియమోఘబాణములు సంధించినా
ఇంచుకంతైన చలింపడు. ఇట్టివీరుని మహీస్థలి నెన్నడైనా
చూడలేదు. వీడు శౌర్యసంపన్నుడు, వీని కనురెప్పపాటున
గెల్చెదనంచూ మాయలనుబన్ని పరాక్రమించి అద్భుతం
బుగా సురవైరి పరాక్రమించెను. ఆగక్కసినక్క సమరమున
యెన్నిమాయలు పన్నినా చెక్కుచెదరక స్థిరముగా నృప
వీరుడు విల్లెక్కుబెట్టి పెక్కుబాణముల నేసి చెలంగగా వీడె
క్కడి మర్త్యమాత్రుడనుచూ, యింద్రవైరి వినిశ్చితాత్ముడై
బ్రహ్మయొసంగిన యేకవీరఘ్నిశక్తి మృడుని నిటలాంబకము
బోలునట్టిదానిని వెంటనేదీసి సంధించి చావుమనుచూ లక్ష్మ
ణునిపై గురిజూచి విడిచెనపుడు. చిచ్చువలేవచ్చి మంటలు
గ్రక్కుచూ తేజరిల్లుశక్తికి జిక్కి తెలివితప్పి రుధిరంబుగ్రక్కి
చచ్చినవిధముదోప రామానుజుండు అక్కటా మూర్ఛిల్లెను.
నిజకులీనుండు రణంబున నిహతుడయ్యె. సమరకార్యంబు

వీక్షింపచాలుననుచూ కనికరించుచూ కర్మసాక్షి యంతట స్నానముజేయ పశ్చిమజలధి జొచ్చెను. జనకుని కులోద్భవుండని సచ్చరిత్రుడని సదాచారసంపన్నుడని, అచలితబ్రహ్మచర్యవ్రతుడని, యముడు రామానుజుని పజ్జకు చేరజాలడాయెను. మును శివభక్తుడైన మునిపుత్రునిదాకి ప్రాణాంకితుండనైతిని. ఇపుడు బ్రహ్మదత్తంబగు దివ్యశరంబుచే గూర్చినట్టి యీయనఘుని రామభక్తవరుప్రాణములను గొనవచ్చుగాక. రాముడు ప్రసరంబున విడిచిపుచ్చునా యనుచు యముడు లక్ష్మణునిచేర జంకెను. సంగరరంగమందు సహజన్ముని మృతాంగమును గాంచి ఓతమ్ముడా! అంగభవారితుల్యుడా, అమరారియొనర్చిన కార్యమనుచూ, బాష్పతోయమున మునిగిన రాముని జూచి, వానరులుక్రుంగియూ, ధృతిని కోల్పోయియూ చావకుందురా? చూచెదరేమి, వానరులు చోద్యముగా గన్పట్టుచున్నదా? కాచుకొనుడు లక్ష్మణునికై వడి రాముండు రేపే మరణించును. సంకోచింపక యిపుడు రండు, కూలిన రాచపీనుగును దాచెదను. ప్రాణములు తొలంగునరకూ పురంబున నుంచెదను అనెను. హృదయమందునుండి వెడలిన రక్తమున స్నానమొనర్చి ఆ రుధిరంబుతో తిలకము దిద్ది, వానిమాంసఖండములు నా మిత్రులకిచ్చి, నీమెడనుద్రుంచి రక్తమును త్రాగెదను లక్ష్మణా యనెను. అని సౌమిత్రిని డాయబోయిన సురేంద్రారిని విలోకించి పావని యచ్చోటికి నేగుదెంచి —నిజనాథుని

పుత్రుని మేఘనాధుని మూర్ఛిల్లగతన్ని లక్ష్మణునిగొని యేగెను. ఆనపమానసుతుని వేగమునకు రాక్షసులు ఘోషించిరి. సంగరమున సౌమిత్రి చచ్చెననుచూ అసురనాయకుడెంతయో నలుచుండ చాలురా తాళురాయని జాంబవంతుడట్టహాసముగావించి ఇట్లనియెను. ఓ రావణా, సౌమిత్రిమూర్ఛిల్లగా, సంతోషము జెందకు నీపుత్రునిదనుప్రాండిత్యముజూచి, సంతసించెదవు, తాళుమింక నీచెంతనే యింద్రజిత్తుశిరమును లక్ష్మణుడు ద్రుంచనున్నాడు. అపుడు నీస్వాంతమేగతినుండునోకదా ఇపుడు సంభాషింపుము. అని విజృంభించి దానవుల నిలపుత్రుని వెంబడింపకుండా విక్రమవలన దనుజవీరుల నరికట్టుతరుణంబరసి శీఘ్రముగా శ్రీరామచంద్రునిచెంతకేగెను.

మూర్ఛజెందిన లక్ష్మణునిజూచి శ్రీరాముండు

—: విలపించుట :—

వాయుసమానవేగముతో వచ్చిన వాయుసుతునీ మృతప్రాయుడుగానున్న తమ్మునిజూచి, అవారిదుఃఖమున మునిగి, కందోయి అశ్రులతో నింపి పకంపితుండై హా లక్ష్మణాయని, అసురారీ, కూలినాడవా ముని స్వప్నమా నిక్కమా ఆహా లక్ష్మణాయని మూర్ఛజెందిన రామునిం నిన, మోహభ్రాంతులై జాంబవంత హనుమంత సూర్యసుత అంగదాది ప్రముఖులు ఆహాయనుచు దుఃఖించిరి. మాధవుడు మాయామనుష్యవేషంబున ఏమనినటించెనో, తెలియదు. లక్ష్మణుండీల్గెనని యెంచి

లంకలో దానవవిభుమరణజయోత్సవమొనర్చి వీరులహ్వా నించి విందుజేసి మేఘనాథునినిండుసభయందు మెచ్చు కొనెను. మతిమంతుడగు విభీషణు డపుడు రామాయని మే ల్కొల్పి, ధీరతతో జీవకళలొప్పు సుమిత్రానందనుని జూ డుమా, క్షతగాత్రుండై యుద్ధరంగమున మూర్ఛబొందెను. గనుక ఊరక నేధృతిచెడి గతించెనేమోయని, యీరీతిదుఃఖిం తువా? వినుడీ వానరులారా, సుస్థిరమతితో లక్ష్మణుని వీక్షిం పుడు. తానపాయస్థితిలోనున్నవాడు వైద్యశ్రేష్ఠుండొక్కండు వచ్చి దివ్యౌషధమిచ్చిన శుభంబగును. శీఘ్రముగా యత్న మొనరింపదగును యనిన సుగ్రీవుండామోదించి ఉత్సాహియై వనచరసమూహమందు వ్రణవైద్యవరుండగు సుషేణుండు యుండగా కనుగొననైతిననుచు, నలికంబు కరంబున మొత్తు కొనుచు, యాతనిబిలిపించి చెప్పగా అతండనిలాత్మజుని జూచి ఔషధమును వచించి, శీఘ్రముగా తెమ్మనినంతనే వాయు పుత్రుడు రాముని స్మరించుచూ శీఘ్రమున జనియెను.

### వాయుపుత్రుడు సుషేణుని యాజ్ఞచే సంజీవిని —: తెచ్చుటకై వెడలుట :—

అసురవిభుడు యీయుదంతమంతావిని, కాలనేమిని బిల్చి, యేలీలనైనా వాయుపుత్రునివంచించవలయుననిన, తలపంకించుచు కాలనేమిపలికె, ఓదైత్యనాథా! వాయుజుడు అలఘుండు; అతనిని మోసపుచ్చశక్యమా? వ్యర్థప్రయత్న మున నేమిఫలముకల్గును? శ్రీరామచంద్రుండు మర్త్యమా

తుండా? నాపలుకులాలించి సంధిచేసుకొనుము. వైరము వలదుసుమా!

కాలనేమి శ్రీరామునితో యుద్ధము వలదని
—: రావణునకు హితంబులు పల్కుట :—

శ్రీరాముని జయింతునన్న భ్రమ, ఓరావణా వేగమే త్యజించి, సంగ్రామమువదలి, నీలోనున్న మమకారము సంహరించి సీతామహిళాశిరోమణిని కన్నతల్లిగానెంచి నమస్కారములొనర్చి, సుశ్యామలకోమలాంగుని మహిమాఢ్యుని రాముని పాదములాశ్రయింపుమా! అక్రమమార్గమాతని నీవు జయింపజాలవు.

దోర్విక్రమశాలినంచూ నెల్లవానరవీరులజంపిన లాభమేమి? వినుము. రావణా! ఈప్రక్రియ కేవలమూ నిష్ఫలము. చక్కని రాజమార్గము రఘూద్వహుని చయ్యనగొలువుము. నీకు చాలా మేలగును. కామక్రోధమదంబున లోకమాతను, వ్యామోహముచే తెస్తివి. నీవంశము ధ్వంస మొనర్పగల డాతడు. కులాంగనను చెరచిన క్షేమమగునా? శీఘ్రముగా సద్గుణారాముని, రాముని జనాభిరాముని మదినారాధించి సాధింపవచ్చు సుమా. పుడమిలో ఖ్యాతినిగన్న జ్ఞానివి. మోహాంధకారమున అకటా పడిపోతివి. నిద్రించు నటుల నటించు నిన్ను మేల్కొల్ప యత్నించుచుంటిని. నీ పాదసేవకుండు నౌటచే నీయాజ్ఞ తలందాల్తును. ధీజడిమను దక్కి యదార్థమునుగ్రహించి యాజ్ఞాపింపుము. నీకార్య

మొనర్తు నిప్పట్టున యనెను. అనవిని కాలనేమినిగని నవ్వుచు దానవేశు డిట్లనియెను. నీవు నాకు పరమార్థ మెరిగించితివి. ఐనా యేమి చెయ్యను; వెనుదీయక నేనొసంగుయానతి నొదల దాల్పకుందువేని నిన్నువధించుట తధ్యము. పెక్కులాడ కుము. నేను నిక్కము జెప్పితిననెను. అపుడు కాలనేమి వద నంబున చిన్నతనము దోపగా (రావణునిజూచి యీతనిచే జచ్చిన లాభములేదని శ్రీవరుండైన రాఘవుని భక్తుడా హనుమంతుడు వానికి జీవనమొసంగు టర్హమని చిత్తమందు దలంచి నవ్వుచూ ఇప్పుడేపోయి నీవానతిచ్చినట్లు కార్య మొనర్చి ఓ రాక్షసేంద్రా! తిరిగివత్తును.

కాలనేమి హనుమంతుని వంచించుటకై నొకగిరిచాటున
—: ఋషివేషముతో నుండుట :—

హనుమంతుడనగ నాకెంత? ఆతని వధించుటనగ నా కెంత? చూడుమని లేచి యచ్చోటవాసెను. చనిచని యాత డొక గిరిచాయను నిర్జనమా నరణ్యమునుంగని, నొకయాశ్రి మముగట్టి ఋషీశ్వరవేషమూని పావనగతి నిశ్చలుడై జపం జొనర్చుచుండెను. అంతట యినుడు అపరాద్రికిం జనియెను. పక్షులెల్లెడలబారెను. వాటిగూండ్లకు పావని చెమ్మటలుగ్రక్కి సొమ్మసిల్లి క్షితీధరముపొంతగూర్చుండి, సేదదేరి నల్దిక్కు లాగని యీకాననమున పానమునకైనా సలిలము లభింప కుందునా యని మదినెంచి లేచి విపినాంతరసీమల సంచరించి పావనముని వేషధారియైన కాలనేమింగని సజ్జకునేగి నమస్క

రించి ఓ యనఘా! తృషాతురుండను, దయయుంచి యుద కము నొసంగుమనిన ఆతడు సంతోషించి కమండలంబియ్యగా కపీంద్రు డిట్లనియెను. ఓయసఘా! నీవిచ్చుసలిలమొక గుక్క కైనా చాలదు. చమటతో నామేను సొమ్మసిల్లెను. స్నాన మొనర్చి తనివితీర జలమును త్రాగివత్తును. ఈవన సమీపం బున సరోవరము లేదాయనెను. ఒక్కమొగి నిట్టూర్పువిడచి తనకనుదమ్ములను విప్పి, హనుమనుజూచి ఇంచుకనవ్వి కొలను లేకేమియనుచూ, ఆకపటరాక్షసుండు కాలనేమి, భీమపరాక్రముండవు, కపిప్రవరుండవు, వాయుపుత్రా! నిన్నీ మహిలో నెవ్వడైన జయింపగల్గునా? ఇది నిశ్చయము. సంగ్రామమున రాముండు రావణుని తప్పక జయించును. జ్ఞానదృష్టిని మేదినిలోజరిగెడు సర్వమును మేమెరుంగుదు మనెను. ఈపర్వతము దాటినచో సరోవరముగలదు. అచ్చట తృప్తిదీర స్నానమాచరింపవచ్చును. శీఘ్రముగారమ్ము. నిన్ను మహిమాఢ్యుని జేతును. దివ్యతరమైన జ్ఞానోపదేశ మొనర్తును. అనవిని కపటమునికిమ్రొక్కి సరోవరము గను గొని యిప్పుడే చనుదెంతుననుచు శ్రీరాముని లోధ్యానించి వాయుతనూజుడు వెడలెను. ఆకుహనామునిని చెప్పినట్లు మహీ ధరంబతిక్రమించి మధురఫలద్రూర్వహి నానావిధవృక్షాన్విత గహనాంతరసీమకు, కనురెప్పపాటుకాలమున వడివడిచనెను. సరసీరుహసుప్రసన్నము, మధుకరనికరము, సరోవరము హను మకు, అతిమనోహరముగా కనపడెను. సన్మునిసన్నుతశాంత

రససమానజలపూరమున ప్రసన్నమగుట, మధురమగు ఫలాదులచే నిండియున్న వృక్షసముదాయముతో నావృతమగుట సరోవరమందుగల మీనములకాశించి వేచియున్న బకముల ధ్యానమహితమగుట, ఇందిరాగృహమధుతుంది రేందిందిర ఝుంకారమధురవాక్యహితమగుట పరమపావనజీవనప్రదమటంచు ఒక్కపట్టున జెప్పనొప్పియుా అంతరంగంబు మకరాలయంబుగాగ, కొలను, కపటప్రవర్తనుని పొలుపుదెలుపగా, భళిరా, కన్నులపండువా యెగదరా, పద్మాకరముఅనుచు, శీతలవార్యంతరనిమగ్నుడై, హనుమంతుడు, యీదబోవగా మకరము వేపారగవచ్చి పట్టుకొనగా యాతడు లంఘించి దోర్బలముజూపి వధించెనంత, మునిశాపంబు అంతమొందెను. ఆమకరము పూర్వజన్మమహిమచే దివ్యశరీరమొప్పగా నెదురుగా నిల్చి కరములుమోడ్చి, ఓహన్మంతా, నాదురితంబు బాసెను. జగన్నుతసచ్చరిత్రా, భక్తకమలమిత్రా, ఉదంతముచెప్పెదనువినుము, కాలనేమియున్నూ నేనున్నూ గంధర్వులము. దేవకాంతుని సభలోనిగాయకులము, దూర్వాసముని అత్యుగ్రుడై అచ్చోటికరుదెంచగా మేమాతనిని అపహసించినంత ఆతడు కోపించి శపించెను.

మకరము నిజరూపమున హన్మంతుని స్మరించి
—: ఉదంతంబంతయూ జెప్పుట :—

అంత భువినిట్లు జన్మించితిమి, అంతమేము వారిని వేడుకొనగా లాలించి కరుణించి యిట్లనియెను. త్రేతాంత

మున అవతరించు శ్రీరాముని యానతినిజను హన్మంతుని వలన మీశాపమంతరించును. ఈకారణమున హన్మంతా మే మిట్లయితిమి. మునులవాక్యములు కలనైనా కల్లలగునా? ఓపవమానసుతా! దనుజుడగు కాలనేమి దంభమునీంద్రుడు వానిమాటలునమ్మి కాలమువ్యర్థమొనర్పకు. ఎట్లయినా అరుణోదయవేళకు రయంబున ద్రోణధరాధరమును గైకొని చనుదెమ్ము. లక్ష్మణునకు అవశ్యమూ శుభంబగును.

నీవు మందుడవా? ఓ మహాత్మా! పవమాన నందనుడవు. పావనుండవు. నీవెందైనా జయించి రాగలవని రఘురాముడు నిన్నుబంపెను. నావందనముల గ్రహించుము. నేను దివంబున కేగుచున్నాను. ఓ వీరరాఘవశ్యందనా, భక్తచందనా, శ్రితావనజీవనా వాయునందనా యనుచూ విమానయానమున స్వర్గమున కేగినంతనే పవమానసుతుండు స్నానమాడి, తనివిదీరజలమును త్రాగి కాలనేమిదలంచి శీఘ్రముగా వెడలెను. తన కపటవ్యాపారమును హన్మంతు డెరింగెనేమోయని మానసమందనుమానించినవానిని, బకము వలె జపమొనర్చువానిని గనెను. తస్కరా! నమస్కార మిదిగో మస్కరివని విశ్వసించి మాకిచ్చుట శ్రేయస్కరు డవో, జ్ఞానకళాభాస్కరుడవో నాబహుమానముల గొమ్మా. అనుచూ ఒకహస్తమున వానిగళం బదిమిపట్టి గట్టిగానొక్కి గిజగిజతన్నుకొనగా వాలంబునగొట్టి నేలంగూలద్రోసి భళిరా! మునిచంద్రమాయుని పరిహసించి మానివలేనటించి

నన్నిందు మోసపుచ్చి అంతఃకాయము కల్పింప నరసినావా? ఉర్విలో నీవు ఉండెనేమి లేకున్న నేమి. కపట దానవస్వామీ ఓ కాలనేమీ యనవిని, ఓహనుమా! దనుజేంద్రుని యాన తిగొని ఈమునివేషము దాల్చి ఈవనమున జొచ్చితిని. కాని నీకున్నూ నాకున్నూ వైరమెందేని కలదా? అన్నా నిక్కము చెప్పకేమి? దానవనాథుండు కొంతదేశమును నిన్ను చంపి నచో నాకిత్తుననిన లక్ష్యసెట్ట (శ్రీమన్నారాయణుడైన రాముని భక్తుండవని నిన్ను మన్నించి శాంతించి యిచ్చట నుంటిని.

—: కాలనేమిని హనుమంతుడు పరిమార్చుట :—

కోపమునలదు హనుమంతా! యని అకస్మాత్తుగా హనుమపైబడి కూ్రిలద్రోయంగ సమకట్టిన కాలనేమిని లీల నొక కేలంబట్టి వేగమే నేలంగొట్టి చావుమనుచూ వాయుపు త్రుండు వానిని సంహరించెను, తడయంగారాదు. ద్రోణగిరి తావు కనుగొనుటెట్లు. ఎట్లయినా వడినేగి యోషధులగ్గే కొని రావలెనంచు వాయుపుత్రుడపుడు వాయువేగమున ద్రో ణమహీధరముచెంతకేగి విహరించి యోషధులనెల్ల గనుం గొని సంశయాత్ముండై వైద్యుడు సుషేణుండు గ్రహింప గలడుగాని నేనోషధుల పరీక్షింపనోపననుచుం వాలముం జుట్టి సంజీవిపర్వతమును బలిమిని పెకలించి ఒక్కకేలను బట్టుకొనెను;

పావని రామచంద్రుని కటాక్షమున జగదేకబలాఢ్యుండగుటంజేసి సంజీవనగంబు బంతివలె ఒకచేతనుబూని నదీనదంబులు గ్రామములు, వనంబులు నగంబులు పురంబులు దాటుచు అనిరుద్ధగతిని చనుదెంచుచుండగా చల్లని గాలివీచెను. నుడుసంతతి తేజము సన్నగిల్లెను, ప్రాగ్దిశాంగణము రాజిల్లెను. పశ్చిమమందు శశి వెలవెలబోవగా కైరవిణి క్రమక్రమంబుగా చెన్నుదొరంగెను. అపుడు రామచంద్రుడు ఏటికనిలాత్మజుడింకనురాడు? మార్గముదప్పెనా? దానవులు తారొక్కనిరా? మార్గమున ముప్పుఘటిల్లెనా? మము బ్రోచువారెవ్వరు? హనుమ యింకెప్పుడువచ్చునో? సూర్యోదయించినచో సర్వప్రయత్నమూ వ్యర్థమగునుకదా? చంద్రుడస్తమింప చరమశైలమును జేరెను. బయట వెడలెనను సీత వాతపోతము ఇలపతంగకులము కలకలంబొనర్చెను.

వాయుపుత్రునిరాకకై రాముండు విచారముతో
—: నిరీక్షించుట :—

ఆ కేసరిసుతుడు యింకరాడేమి? కోడికూసెనుకదా? వేకువజామున చంద్రునిబోలిన రాముని మొగము వెలవెలబోయెను. శరీరము చలువలుగ్రమ్మెను. హస్తనాడి మందగించెను. హృచ్చలనము సన్నగిల్లెను నిన్ను సంగరదేవత కప్పగించి నేనీభూస్థలిని మననోన ఓసహోదరా! లక్ష్మణా నీజననికేమనిచెప్పుదును? సీతాన్వేషణ చాంచల్యమున నేనిర్వేదమునుబొంది సహాయత్నమే ముజ్జగములంచు రాజ్యము

విసర్జించి దుష్కృత్యాసక్తులీదైత్యుల దునుమగా, కీడువాటి
ల్లెను. ఓలక్ష్మణా! ప్రత్యాసన్నవిపత్తెరుంగగలడా ఫాలా
క్షుడు! ఓసౌమిత్రీయని రామభద్రుడు తోకాతీతుడని లోకు
లుపలుకగా లోకకంటకులైన దైత్యులను నేనుపోకార్పగా
తుదకీశోకాబ్ధిలోపడితిని. ఓలక్ష్మణా! సోదరా! నేటికి నీకును
నాకును, ఋణముతీరెనని నిక్కముగాకదా? తల్లిని ధర్మ
పత్నిని హితశ్రితసంతతిబాసి రాముడే తల్లియు తండ్రియు
హితుడు దైవమటంచుదలచి మాయుల్లము లుల్లసిల్లగా,
మహోగ్రవనాంతరసీమలందు, మమ్మెల్లవిధములాగొలచి,
ఓసహోదరా యీగతిబొందితివా? నన్నువిశ్వసించి వెంబ
డించి, అఖిలకష్టముల ననుభవించి, నేలకూలబడిన నిన్ను
బ్రోవలేక, ఇంతివలే నేడ్చుచుంటిని. ఎవనిసహజన్మనివధించి
నానో, ఆపాపమనుభవింపక నాకుతప్పునా! ఓషధులు హాను
మ తేకుండెనేని మనకు సంఘాతమరణము తప్పదనెను.

— తమ్మునికై రాముని విలాపము —

అనుచూ తమ్మునితలనిమురుచూ కనుదోయిని బాష్ప
ములగార్చుచూ తుదకు దనుజునకు నీకప్పగించితి .అను
జన్మని అక్కటా యనుచు చలికి, వానకూ
యెండకూ నీసౌఖ్యముగోరక యోర్చి యోర్చి
మలమలమాడి భుజింపక కష్టమునుమాటయెదలంపక, యెల్ల
వేళలననుగొల్చి నాకొరకిప్పుడు అసువులుధారపోస్తివా? నే
తెలియకయీగతిని జడుండనై విపదాంబుధిలో గూలితిని.
తడబ్బడకుండా వైరినెదిర్చి గెల్చెదవని విజయంబాసించి నా

ఏ డిభుజముకూలినట్లు పగవారియెదుట కూలబడితివా తండ్రీ! లక్ష్మణా! తమ్ముడాలక్ష్మణా! దయయుంచిపలుకవా? నేడు నీ ప్రేమయెచటికేగెను? నేనపరాధమొనర్చితినా? లేక నాచిత్తమునుశోధింపవలెనంచూ, చూడవా? పరికింపవానన్ను? కరుణించి ఈశోకాగ్నినుండి నోదార్చువారలెవరు? వడిగా లేచి నన్నుకౌగిలింపకున్న పృథ్విపై నింక జీవముతోనుండ గలనా? ఇట్టిదురవస్థవాటిల్లునని మున్ను నేనెరిగియుండినఒక్క యువిదకై ఆలమునకు వార్ధిదాటి యీకపిసేనతో వచ్చి యుందునా (లంకకు) తుదకుదుఃఖవార్ధిలో మునిగిపోతిని. సతులు, సుతులు, హితులు, సంపదయు గతించి మగుడగల్గ వచ్చు మానవునకు నిక్కముగా నినుబోలుసోదరుడు యెన్ని జన్మములందైనా సంభవింపడు. ఓయిలక్ష్మణా ఎచ్చటనైన సుందరులబొందవచ్చును, నన్నుమెచ్చిన ఆప్తులను హితులను మేదినిలోజూడవచ్చును. నాముచ్చటదీర అన్నాయని పొంగికగొల్చుసహోదరుని నాయిచ్చకువచ్చువాని, నే జూడ గలనా?నిన్నుబాసినయెడల లక్ష్మణా?రెక్కలురాలిననిపక్షిచందంబున నేను భువిలో నలవగలనా? వాడిదప్పినకరవాలము పగిది నిష్ప్రయోజనుండై నెగడగలనా? తుండంబుపోయిన వేదండంబుపోలి బలహీనజీవినై బ్రతుకగలనా? మణినిగోల్పోయిన సర్పంబుభంగి, తేజంబుదక్కి తిరుగగలనా!ఓతమ్ముడా! నిన్నుకోల్పోయి ధరణినెట్లుజీవింతు? ఈదుఃఖమేనెట్లు నోర్తు? ప్రాణములనిల్పు నాజగత్ప్రాణపుత్రు డెప్పుడేతెం

చును? నాకింకెవ్వడుదిక్కు? జనకుడే రామచంద్రుడనియూ, జానకియే తల్లనియూ, మనమునవిశ్వసించి చనుమూయని నీ తల్లి సుమిత్రి గొప్పధైర్యముతో ననుసరింప నిన్నుబంపెను? నేనునిన్ను చేతులారదనుజునిపాల్జేసితినికదా, నేను యింటికి యెటులనేగగలను? తోడబుట్టినవానిగోల్పోయి నేనుదుఃఖించుచున్నాను. నాతోడబోరుటకువచ్చినకపిసేనను, యేరీతిని కాపాడగలను? దానవులునన్ను దుర్బలునిగాభావింపరా? వాయుతనూజుడు ఓషధులతోరాడా నాసోదరునిప్రాణంబుల నిలుపడా? కీర్తితనూయూమానుషవర్తనుడూ అలికాక్షవినుత పావనచరితుండు అర్తత్రాణపరాయణుడు అనుచూఆర్తింబడి, యేడ్చియేడ్చి అవనియందుపడియెను. అల్లదె చంద్రుడస్త్రాద్రి నస్తమించెను.ఇనుడు తూర్పునఉదయించుచునువార్త తెల్లమగు చుండ హనుమ రాలేదింకయని కపులరచుచుండగా—

—* హనుమంతుడు ద్రోణాద్రిని దెచ్చుట *—

రయమున వాయుసహాయమున రామునిదివ్యశరంబనంగ అవ్యయగతినేగుదెంచి హస్తమందు సిలోచ్చయము బంతి వలెనే కానరాగా వాయుతనూజుడు,వానరులెల్ల జయజయ రామచంద్రాయని, ఉల్లసిల్లగా ముందరనిలచి, సన్నుతి చేయుచుండిరి లక్ష్మణునిప్రాణములునిలిపి శ్రీరాముని కపిసేనను ఉద్ధరింపగా ద్రోణధరాధరంబు కరములదాల్చి జగత్రాణ తనూజుడు వచ్చెనంచూ, భానుసుతుండు నుతించుచుండగా లోకకల్యాణగుణాభిరాముడు ఆరఘురాముడు తృటిలోమేల్కొనెను. ద్రోణపర్వతముతోనున్న వాయుసుతునిగాంచి,

మూలికలుకనుగొన్న ముఖ్యకపివైద్యునిగాంచి ఓకపివరాయని హనుమను కౌగలించుకొని రాముడానందబాష్పవారాశి దోగెను. వైద్యుడు సుషేనుడు సౌవర్ణకరణి శల్యసంధాన కరణి, విశల్యకరణి, జీవికమృతముబోలుసంజీవకరణి యనెడు నాల్గుమూలికలనుగ్రహించి స్నానముజేసి అతులనిష్ఠాగరిష్ఠుడై విరించనునిదలంచి అభినుతించి అఖిలదేవతారాధనంబొనర్చి ఆవైద్యపుంగవుడు మూలికలంబూని అవయవంబులగల యలుగులనెల్ల విశల్యకరణిచే సడలజేసి, మేననెడనెడవిరిగిన యముకల సంధానకరణిచే జక్కజేసి, మూర్ఛాగతినిజనిన ముఖకళలను సౌవర్ణకరణిచే సంఘటించి, అంతమొందగ నున్నప్రాణంబు సంజీవకరణిచే సంతరించి, తెలివితెప్పించి కన్నులదెరవజేసి, తృషనివారింపజలంబిచ్చినంత లేచి యెదురుగావిభీషణునిజూచి యింద్రజిత్తనిభ్రమించి సౌమిత్రితత్తరపడియెను. పిమ్మట దుముకబోయిన, రామచంద్రుడునవ్వి, తమ్ముడా యొకింతతాళుము తాళుమనుచూ ఆతడు మనవిభీషణుడుసుమాయని ఆగుమనుచూ కౌగిటంజేర్చగా లక్ష్మణుడు నిలచి మతిమాంద్యముదొలంగి అన్నమాటలు మన్నించి, నిశ్చంచలస్థితిని చిత్తంబునిల్వరించి గతమనుచింతించి శాంతింజెంది, అద్భుతకార్యంబొనరించితివని హనుమంతుని కౌగిటజేర్చి శాశ్వతకీర్తి గొనుమంచాశీర్వదించి శ్రీరామాజ్ఞను గొని కోదండపాణియై సౌమిత్రినిల్వగా సుషేణుండు ఇది సమరసమయముకాదని, కొంతతడవు విశ్రాంతిగొనిన, యిం

ద్రిజిత్తుని నీవుజయింపగలవనెను. అనిన సౌమిత్రి నెమ్మన
మునశాంతించి విశ్రమించెను. దనుజేశుండీయుదంతమునువిని
సంగ్రామమునకు త్వరలో దానవవీరులనుబంపెను.

—రావణుం డాగ్రహించి మరల యుద్ధమొనర్పసాగుట —

అమోఘవిక్రమముజాప సహస్రసింహసంరంభులు సర్వ
వీరప్రణుతాద్భుతభీకరానాంభులు కౌంభకర్ణ లసురప్రభుపో
షితదైత్యరాజ్యదక్షులు, సాహసంబున రఘురాముని గని
దాకిరి, అంతటవిలయాంతకులోయన వచ్చినదైత్యులనుజూచి
రాఘవుండు వెంటనే యుద్ధరివీరులంజంపెను. అంతరావణుం
డాగ్రహించి, ఆజినెల్ల దానవుల బ్రోత్సహించి కపులనుదోర్గ
ర్వమున నెదిరించెను. తొలివాయుపుత్రుడు ధూమ్రాక్షుని
వధించి యమునింటకతిథిజేసెను, అంగదుండు ప్రకంపనుని,
అనిలోపోరాడి హాలియజేసెను. వీరుండగునీలుండు ప్రసస్తుం
డగుప్రహస్తునిసంహారించెను, దృఢకాయుండగు, అతికాయు
నియెదిర్చి మార్తాండసుతుడు మడియజేసెను. అనిలసుతుండు
మకరాక్షమహోదరాదిదానవవీరులబోకార్చెను. ఇటుల ప్రి
ఖ్యాతిగన్నవీరులంత మొందగా, అసురవిభుండు విలపింప
సాగెను,

—♦ కుంభకర్ణుని నిద్రనుండి మేల్కొల్పి రప్పించుట ♦—

ఏడ్చిఏడ్చి కర్జంబేమని తలపోయుచు కుంభకర్ణుని
తక్షణం మేల్కొల్పిన మేలగునని వెయ్యి
మంది దానవబలవంతులను, దానవప్రభువు బంపెను.
వెడలి దానవులెల్లరూ, వివిధగతుల కడుప్రయాసములంబడి

కడకునెట్లో కుంభకర్ణుని బలిమిని మేల్కొల్పినంత ఆతఁడావు లించుచూ లేచి వారినిజూచి బలిమిమైననన్ను మేల్కొలుప వలసినంత యవసరము సంభవించెనా యని వెడలి ఓయసుర నాథా! హరునికైనా కర్మానుభవంబు తప్పదిందురు. అక్కటా! మనకు కాలమాసన్నమాయె. పిమ్మట రావణుండు నయనములనీరు కారుచుండగా నిట్లనియెను. వానరులు మను జులు కలసిమనలంకను ముట్టడించిరి. యేమనియెదను దైత్య వీరవరుల నేకులు యుద్ధమునమడసిరి. నీవు అనుపమవిక్రమ మున నరవానరలవధింపవలెను. అనిన విని కుంభకర్ణుండు,

## కుంభకర్ణుడు రావణునకు రామునితో వైరము
## —: వలదని బోధించుట :—

ఆమనుజులెవ్వరు? వారితోనీకు వైరమెందుకు సంప్రా ప్తమయ్యె? అనిన వినుమని, సీతనుదెచ్చినదిమొదలు జరిగిన యుదంతమంతా, సంగ్రహముగా, అసురనాథుండుపల్కగా విని ఎంత పని జేసితివన్నా? రాముడెవ్వడని తలంచితివో? ఇంకయేడ్చిన మరిలాభమేమి? అక్క టా! నీయిల్లువల్లకాడౌను నేడు సీత యొకసామాన్యనాతియ నుకొంటివా? ఆమెజగన్మాతసుమా. రాముండొకసామాన్య మర్త్యుడనుకొంటివా? తాను పరబ్రహ్మమూర్తిసుమా. మో హావశంబున మూర్ఖుండవై తల్లినిజెరబట్టి తెస్తివా? దనుజ నాథా? ఆక్షేపణప్రతిభతో భాసిల్లిన విద్యారణ్యా! సర్వావనీ శిశూదక్షుండు సరోరుహాక్షుండు నగురాముని నరునిగాచింతిం

పనగునా? ఫాలాక్షుడెవ్వఁడు? రాముడెవ్వఁడు? మనసులోనా
వంతయోచించిన మోక్షములభించునుకదా? మోహాంధకా
రంబునమునిగి చెడితివన్నాయని సర్వలోకైకమాత ఆభూ
జాతసీత, నలినభవునిగన్నతల్లి కాంతామతల్లి కరుణాలవల్లి
యాశ్రితకల్పవల్లి మల్లిని ఉల్లిగానెంచితివా, మందమతివి?
పొలతులుమరిలేరా? కామమలమునుతొలగింప తుచ్ఛవాంఛ
తో, మహాపతివ్రతాతిలకముపు బట్టినాడవుకదా? మలమూ
త్రవిసర్జనకై చెలగి జగత్పవిత్రములపిచవనముల జొచ్చిన్నట్లుచేసి
తివివినుము. సన్మార్గమునవడచువిబుధతతికి రాముండు కల్పవృ
క్షముచంటివాఁడు. అవనీతనూజ కామధేనువంటిది. నీవీ
సంగతితెలుసుకొనలేక చెడితివన్నా మృడుడు సర్వకాల
సర్వావస్థలయందూ వీరిరువురనేస్మరించుచుండును. తానుజడు
డనుకొంటివా? ఆదినారాయణుఁడు రాముడైయవతరించెను.
ఈరహశ్యము నారదుడు నాకెరిగించెను. ఈయుదంతము
నీకు నేనెరుగజేయదలచినంతనే పాడునిద్ర నన్నలముకొని
యెను. అంబోధి నిరంతరమూ నీస్వాయత్తమందుండురీతి
దుర్గంబుగట్టితివి. నృపతనూజులు, నిస్సహాయతను అరణ్య
మందుండ విక్రమించి జయించవెడలినావు. వాలికితోడ్పడీ
వానిసహాయమున వానరసైన్యమునపొందినావా? సుగ్రీవుడా
రాజసుతులగూడకయుండునటుల మిత్రభేదంబుఅయినా చేసి
తివా? మానవుడని దాశరథినితలచినపుడు పురుషకారంబు
చేయపూనుకొనక తంత్రపరతంత్రుడవుగాక తగినరీతినివ్యవ

హరింపక ఓయసురనాథా చెడిపోతివిసుమా, శూర్పణఖచెప్పి నపుడే నృపకుమారులబట్టిబంధింపక దొంగవలె నంగనను దెచ్చి బుద్ధిగోల్పోతివి, వ్యామోహవశమున చెడితివి. పరువు పోగొట్టుకొని ధర్మమునువిడనాడి, దుర్వ్యాపారముం జేసి పరమార్థంబు నిరర్థకంబొనర్చి నీవంశముధ్వంసమగునట్లు పతివ్రతనుహరించి. ఏమనుభవింపజూచితివి? నీవొనర్చినకార్యము నిష్ఫలము యగుటయేగాక, అపయశమునుచేకూర్చెను. అంతతోబోక వంశమంతరించును. ఓయధిపా రాముడెవడనుకొనుచుంటివి, కారణజన్ముడనియూ, త్రిజగన్నుతుడనియూ యెరుగక సామాన్యమానవుడని గుణధాముండైన రాముని యేవగించి నిష్కారణవైరమూని ఒకకాంతనుగూర్చి యవివేకివైతివి. ఈమారకకర్మస్థితికి నీమానసమెట్లుసమ్మతించెనో? భూతలమంతయు వానరునిగోలికదోచిన యీశ్వరాంశసంభూతుండౌవాయునందనుడు దుర్బలుడైన విశ్వసంధాతకు తండ్రి ఆరాముడు త్రిగుణధాముడు మర్త్యుడయినంతమాత్రాన కామాతురుడా? అధర్మపరుడా? దురాత్ముడా? బ్రహ్మనుభజించి ఫాలాక్షుని ప్రస్తుతించి బలుండనియెంచి, వేల్పులగెలిచినంతనే అధికుడైతివా? ఏకైకపరమాత్మస్వరూపుడైన శ్రీరాముడు అల్పుడగునా? గతజలసేతుబంధనము కార్యములకొనసాగజేయునా? గతమునుదలచి వ్యర్థముగానేడ్వనేల? దైవానుగ్రహితమని యెరుగుము, పర్యవసానము సర్వనాశనమేను అయిననూ నీయాజ్ఞనుశిరసా

వహించకతప్పదు కాన అతిధైర్యముతో బోరజొచ్చెదను, జయమువచ్చుటయో లేక చచ్చుటయో నిజము. రాముని గాంచి భక్తితో ప్రస్తుతించి వాని నెదిరించి నిల్చిపరాక్రమించి రామునకు నాప్రాణములనర్పణంబని రక్తధారలతో విడిచె దనురాక్షసేంద్రా యనెను.

—: శ్రీరామకుంభకర్ణుల యుద్ధము :—

ఇదే నీకునాకు తుదిచూపు. దుఃఖింపకు. ఎంతపరాక్రమశాలివైనా రామునియెదిరించితీరెదననెను, అనుచూ అన్నను కవుగిటచేర్చి నిలచి వలవలయేడ్చి కన్నీరువిడచి నేనొక్కడనేపోరాడనేగుదుననుచూ హుంకరించి, పలువురు చూడగా పదిబానలకల్లుద్రావి, ఆపయిని రెండుబళ్ళమాంస మునుమెక్కి త్రేన్చి దానవవీరులంగని, సమరమునకెవ్వరూ రావలదని వక్కాణించి కరవాలంబుబట్టి రావణునితో నిట్లనెను. ఏపనినైనా తన్నుదలచినవానికి మోక్షమిత్తునని ధరను బుట్టి యీరాముని భగవంతుని జగదీశుని మోహరింపజనెద నిప్పుడే. నరహరివై మున నరభుక్కుల జంపినట్టి ఆనారాయణుని నరవరుని యెదిరింపగా సమరమునకిప్పుడేపోయెదను. విజయ లక్ష్మినిబడసి వేగమేవత్తుననుచూ, పీసమైనా విశ్వసింపవలదు శ్రీరామునీ త్రిగుణధాముని నెదిర్చి మోక్షలక్ష్మిని బడయ బోవుచుంటినని మాత్రము విశ్వసింపుడు. అని కనుదోయి, అకాలజనితసంధ్యాకాలముబోలి, ఆనన మొక్కమ్మడి జేవు రింపగా, కపులనుదర్జించుచూ, సింహగర్జనమొనర్చుచూ,

బాహువులనాస్ఫాలించుచూ బోరుచుండగా దిక్కులసంచ లింప సంగ్రామభేరీధ్వనులు దిక్కులు మొరసెను. విలయము దాపరించెనని వేల్పులుభీతిల్లగా ఒకచోనిలువక కాటుకకొండవలే నడుచుచూ నిశ్చలధృతి నేగుదెంచిన దనుజప్రభు సోదరుని వానరులుగాంచి తొలగిపోవుచుండగా దాశరథులు కని మదిసంచలించుచూ, నిబ్బరమైన రజనీచరవర్యుడు కుంభ కర్ణుని, వేటగానినిగని గొబ్బునగవియు పెద్దపులినబోలిన వానిని రాముడుకాంచి అబ్బురంబంది, భయమునునటించి ఒకించుక తబ్బిబ్బునచూచుచుండగా, విభీషణుడు అన్నయగు కుంభకర్ణుని జేరి యిట్లనెను. 'అన్నా, నేను విభీషణుడను; నిరాదృతసోదరుడను. సభామధ్యమున దనుజవిభుండు నాగుండెలపైతన్నగా శ్రీరామునాశ్రయించితిని, కనుగొనుమా నీ సహోదరుండనైన నన్నాదరింపుమా. యనిన కుంభకర్ణుడు విని తమ్ముని కౌగిటంజేర్చి యిట్లనియెను. తమ్ముడా! రామ భద్రునిపదంబులగొల్చి ధన్యుండవైతివి. నిక్కముగా నిన్ను బోలు జగన్నుతుం డెందునూలేడు. దైత్యరాజ్యపరిపాలనకీవే యర్హుడవు. జ్యేష్ఠసోదరుడు, ఇపుడు చావకతప్పదు. శాశ్వతముగా భూమియందుండగా భూమియందుండగల దైత్యుడవు నీవొక్కండవే అసదృశవీరపుంగవుడనంచు జెలంగుట కెల్ల వేళలా చెల్లునా? రాముడూ, జనకపుత్రి! మానవమాత్రులని యెంచి దుష్పథమునజని అన్న నిక్కమెరుగండాయె సన్నిహితంబైనవిపత్తు నెరుంగశక్యమా? ఇనకులవర్యునిగెల్చి విజ

యేందిరను బొందనిశ్చయించి, నేననికిరాలేదు. దనుజాంత కుండైన రాముని నెదిర్చి మోక్షవనితను పరిగ్రహింపవచ్చి తిని. నిన్నిచ్చటగని చాలామెచ్చితిని. ఓవిభీషణా! వినుము. అరివిభీషణా దానవవంశభూషణాయనెను. రాక్షసులనువధిం చురఘురాముని యెదిరించవచ్చినాడను. నాపక్షము శత్రు పక్షమనిభావింపకుండా పద్మాక్షుని, రామభద్రుని మహోమా ఘ్యునిగొల్చుచుండు ఓవంశపావనా, తమ్ముడా నేను మోక్ష పదాభిలాషినై పోరగవచ్చినాడను. అనినవిని యన్నకుమొ్రి క్కి ఆక్షణముననే ఇనకులునిజేరి కుంభకర్ణుడిట్లనియెను. అనఘా! నీతోపోరాడనరుగుదెంచినాతడే కుంభకర్ణుడు; నా సహోదరుండు సమరసమవర్తి శ్రీరామచంద్రమూర్తి. శత్రు హారరంహుఁడు భీకరసమరసింహుఁడు. రౌద్రరసపూర్ణుడు ఆ కుంభకర్ణునిగాంచి, కాలునిజీరికింగొనడు. కాలగళుని తృటి లోజయింపగాజాలిన వీరపుంగవుడు అసాధ్యుఁడు వైరిమూషిక బిడాలమువలె చనుదెంచెను. వీనితో ఆలమందెవరైనా ఓర్చి నిల్వగలడా? కపికోటి వీనిపైగవిసిన, వ్యాఘ్రమును గవసిన యీగలచందంబగును. శరపరంపరలు వీనిపైబడునట్ల యిన, కొండపైనివర్షపుచినుకులుపడినచందంబగును. పిడు గులు వీనిపైబడునట్లయిన గోరుపై వేసినబెడ్డలుచందమగును. విలయాగ్ని వీనిపైని జెలగినచో సూర్యునిపైని అలముకొన్న మేఘముచందమగును. పవరమునయీ మహాబాహుబారినుండి తప్పించుకొని బ్రతుకతరమా ధాతకైన. వానిదీర్ఘబాహువుల

నడుమ సైన్యమంతా నాశనముకాగలదు. అని తలపోయుచుండగా అహంకృతితో హుంకరించి అనిమిషులెల్ల భీతిల్లినట్లు, మహాప్రళయముభంగి గర్జించి కపిసైన్యముపై బడినట్టి కుంభకర్ణునిగని మండిపడి, రోషకషాయితనేత్రుఁడై హనుమ కుప్పించి దనుజుని తనువునపొడిచి నేలకుఁద్రోసినంత నిరుపమానరౌద్రమున రాక్షసుండు హనుమనువాలముంబట్టి నేలం గొట్టెను.

వానరపుంగవులను మూర్ఛిలగజేసి, గదిమి, నలనీలులను బట్టియదిమి నొక్కి ఆగ్రహమునవచ్చినవాలితమ్ముని నెదిర్చి ద్వంద్వయుద్ధమొనర్చి, సుగ్రీవా విన్నావా. ఉగ్రుండై మున్ను నీసహోదరుడట మాయన్నను సముద్రములో నాగ్రహమున త్రోసెననెదరు. అట్టహాసముగావించి యతనినిబట్టి సమరమునబడి చావుమనుచూ, విసరినంతనే హన్మంతుడు వేగబట్టి అంగదునితోడ బైకొనెనసురవరుని పైకొని ఉగ్రుండై పిడుగువలె గుద్దగా యాదనుజవీరుడొకింత సొమ్మసిల్లి ముల్లోకముమెచ్చగా తగినబలవంతుడవేయనుచూ లేచి, వాయుజునితో ఢీకొని కాచుకొమ్మని తనమగంటిమిని, ఏపుమీరజూపెను. అత్తరి దైత్యసింహమును దాకి ఓరీపాపాత్ముడా తాళుతాళుమని సుగ్రీవుడుగర్జించుచూ కోపాటోపంబున, ఒక్కమొగి, ముక్కునుచెవులనుద్రుంచి నీయాటలిక సాగనియ్యనని ధైర్యస్థైర్యశౌర్యంబుల ప్రకటించగా దైత్యుడు వీరత్వమునుజూపుచూ, దెబ్బకు నిర్వురుకపినాయకుల బడ

ద్రోయుచూ, భయమునువీడి, ఆశ్చర్యగతిచెలంగెను. అం
తటజాంబవంతుడత్యాగ్రహమున దనుజవీరునిపై బడిరక్తధార
లొలుక, వజ్రసమానమైనగోళ్లతో వ్రక్కలించి, కాయమం
తాగాయముగానొనర్చెను. ఇట్లు సవమదముజేయ దానవ
మదగజము, జాంబవంతుని యేకహస్తమునబట్టి యొడలు
మర్దించి, పిడికిలబొడిచి, యడచి, వృద్ధభల్లూకమాయనుచు
నీసడించి భల్లూకమువధించగలడా? నేను ముల్లోకముల
జయించినపోటరి నేటిసురలతీరును పుడమిలో కాలముగడపిన
ముసలివీవు. పొడవవచ్చిన పోటకాడునైన నేనుజంకుదునా?
అనిన జాంబవంతుడు అహంకరించి అమరాదిబింకమణగగా
జాంబవంతుడు దానవునినేలద్రోసి వెంటనేపోరాడి, యుక్క
డంచి ముసలివనికేలుజేసిన అసురవీరా ఓ మందమతి, యిపు
డేమందువోయి? ముసలివాడనని పిలుచుచుంటివి. ఓజగదేక
బలాఢ్యా! నాముసలితనముచూడుమనుచు, ఒకపెద్దవృక్ష
మును తెచ్చి ఒకఊపున విసరగా ఆదనుజవీరుడు చయ్యనబట్టి
దోర్బలంబెసగ వానరుల నెల్లడ ఉగ్రుడై దానితోచావమో
దెను. పరికింపగా పులినిదాకిన రేచులవలె యిరుప్రక్కలావాన
రులొక్కుమ్మడిని మార్కొనజలంగి నానావిధములబోరుచు,
రాక్షసనాథుసోదరుడు రిపుసేనమధ్యను, సాగరమందు, మం
థాచలప్రక్రియను వదలెను. ఎల్లవానరవీరుల యేపణంచి,
జనపదంబులమారి మసంగినట్లు మూడువంతులసైన్యము అసు
రవీరుడు కాపుగాజేసెను. భయదసంగ్రామరంగమునను వీర

వానరక్రిమికోటిబీరమణచి, కసిదీరగసిమసంగి కుంభకర్ణతిమింగలము మెసగెను. బాహుబలమున దనుజుడు వైరులసంహారింపనుత్సాహముతో దనుజసైన్యము రావణుని దోర్బలముచే ఆహవంబునజొచ్చి వివిధాయుధనైపుణ్యమునుజూపి వైరుల వధించెను. రఘూద్వహుడాగ్రహింపగా జన్యమునందు కపిసైన్యముభీతిలి ధైర్యశూన్యులై దైన్యముబొందగా దాశరథి సౌజన్యమువిడచి కనులెఱ్రజేసి దైత్యనాథునితమ్ముని కసిమసంగదలంచి వెరచరిచివెన్నుజూపిన వీరులారా! ఇంతవరకు దనుజులయేపణంచి ఇప్పుడు జంకనేటికి? నిస్సంశయముగా దనుజసింహుని కుంభకర్ణునివధింతును. అని వెనుజూపినవీరుల ననిశ్శేయగ హెచ్చరించి యర్కతనూజుని హనుమంతుని జాంబవంతుని దనుజులనెదిరింపహెచ్చరించి తరిగాంచుచూ దుర్జయుండు కుంభకర్ణుడు దోర్బలమున నెల్లర నణంచెను. ఉల్లమున తల్లడిల్లెను. ఆలసింపతగదింకయనుచూ ఆక్షణముననే సమరభీముడు రాముడు సంభ్రమమున కోదండమునుతీసి దానవ మదగజమునుగని, శరములువిడువగా, తనబాహువొకటి విరిగిపడెను. వేల్పులుపరమానందమొందిరి. తనదోర్దండమును ద్రుంచి అనుపమానచండకోదండపాండిత్యసరణిజూపిన రామభద్రుని సమరసమరంభమునుగని, కుంభకర్ణుడుకొండాడి ఒకకరమునవైరుల నుక్కడించి నిన్నుమెప్పింతునిపుడు; ఓసీరజాతా! ధరణిలో నన్ను సంహరింపదలచి మానవాకృతిదాల్చితివా శ్రీనివాసా! ఓరామచంద్రా! నీకొరకే అనికి నేనరు

డెంచితిని. ముల్లోకముల జయించిన బలుఁడు నేను కపికో టినివధింపజాలనా? ఏకకరంబుతో నిప్పుడు రిపులనెల్లర సంహరింతును. రా రా కమలామనోహరా! శరప్రకరంబుల గ్రుమ్మరింపుమా అనుచూ కొండపైనుండిజారు శిలయేరువలేరక్తము ఒకప్రక్కప్రవహింప, రాక్షసవీరుడు త్రిలోకబలుడు భండనంబున రుద్రుఁడై తాండవించెను. భండనభీముడగుచు భువిబ్రస్తుతికెక్కిన రామచంద్రుకోదండవిముక్త చండశరతండమున్గైకొని మ్రింగి, దానవాఖండునిసోదరుడు మహోగ్రదీర్ఘదోర్దండమమోఘమైన యమదండమువలె వైరుల వధింపసాగెను. అగ్రహమున రాముడర్ధచంద్రబాణమున రెండవబాహుదండమునుద్రుంచెను. అంతట కుంభకర్ణుడత్యద్భుతముగా, నిలచె. శాఖావిహీనావనీజమట్లు ఆక్షణాన పుండరీకదళనయనుండు దనుజభీకరదివ్యాస్త్రమున కుంభకర్ణుని గళము వర్ణనాతీతముగాద్రుంచెను. అమరులు విరులవాన కురిపించిరి. మొండెమువతలబడులోపున మొండెమివతలకపులపై బడి అనేకమందికపులు, నలిగిచనిపోయిరి. సమసినకపుల లెక్కింపశక్యముకాకుండెను. చచ్చిసాధించె దైత్యుడు శాత్రవులను కుండలాలంకృతుడైన కుంభకర్ణవదనమండలమంత రావణునిచెంత అద్రిశృంగమట్లు, రాఘవునిదివ్యాస్త్రనిహతి నేలదొరకెను.

—: కుంభకర్ణునిమృతికై రావణుండు వగచుట :—

చచ్చినకుంభకర్ణునిగాంచి, తమ్ముడాయని రావణుడెంతయేడ్చెనో మనకొచ్చిరానిమాటలతో శబాసనునట్లు

వచింపనేనా? రాలచ్చిత్యజించినా గెలుపులచ్చివరించెను. ఎల్లరంజూచి రావణుడు యేమ్చు మండెను. అసురవీరుల యు త్సాహమంతరించెను. వీర వానరోద్రేకము మేరమీరెను. యుద్ధమునరామునికి శ్రద్ధహెచ్చెను. క్షమహీనంబైనతన తూణము జయలక్ష్మీసమానశాఙ్గముగొని అవ్యయుడు శ్రీ రాముడు అఖిలరాక్షసకోటులను రయమున వధించెను. పవన వేగమున బాణసమూహము: పవనమందు నల్దిక్కులా గ్రమ్ము కొనగా మాపాలిణములేగతి నిల్చునో శివశివాయనుచూ దను జసేన కలంగి తొలంగి యీవీర రాఘువుడు మృత్యుడా ప్రళయ కాలుడని నుతించిరి త్తరిని రెక్కలుగలబాణములు రివ్వున వచ్చిపైనిబడినంత రక్కసులు రక్తమునుగ్రక్కుచూ సొమ్మసి ల్లగా వారి డొక్కలు వ్రక్కలై శిరములు భువినిడుల్లెను. వే ల్పులెల్లరూ రఘురాముని మ్రొక్కి నుతించిరా జానకీవరుని.

—; శ్రీరాముని జయమునకు దేవతలు సంతసించుట :—

జయజయరామచంద్రా యని వెంటనే నారదుడు గంతులువేసుకొనిపాడెను. నిర్భయమున దేవతలు కుసుమ మాలలుజల్లి నుతింపగా దుందుభులుమ్రోగెను. భువింగల రాక్షసులెల్లరూతల్లడిల్లి అవ్యయుడగు రామచంద్రునిమహి మాతిశయము నుతింపసాగిరి. వైరులయిననూ దైత్యులకు రాముడు తనచేతిలోజచ్చినవారికి కైవల్యమొసగెను. సచ్చరి తుడుఅజాతశత్రుడు ఆదినారాయణుడు రాముడుయనిమృడుం డుసతతంబూవినుతించుచుండుగాని రావణుడు జడుడు వినుడు

సూర్యుడస్తమించెను. శౌర్యాగ్ని చల్లారెను. రణస్థలము నుండి రాఘవుడు వెడలెను. బ్రతికియున్నచాలు, బలుసాకు తినవచ్చుననుచూ అసురులు తిరోగమించిరి. ఓ యినకుల వర్ధనా, నరవరేంద్రా, జనార్ధనా, దైత్యమర్ధనా! అనుపమ వీరసన్నుత మహామహిమాఢ్యుడా! ఒకచాపమున దైత్యసింహ మన కుంభకర్ణుని కూల్చిన వీరసింహా, నిన్ను దనుజులు మీార జాలుదురా? దాత యెన్నివరంబులు వారికిచ్చినా నీయెదుట నిలువగలరా? కుంభకర్ణుని వధించిన సద్గుణారామ, శ్రీరామ సమరభీమా అనుచూ హనుమదాద్యఖిల కపులూ ఒండుబలుకక హాయిగా బండుకొనిరి. చీకట్లు, భూమ్యాకాశముల దాకెను. నక్షత్రములు పరాత్పరుని లెక్కలేని నేత్రములవలే విరాజిల్లెను. చిత్తములందు విరోధములుద్రుంచి దానవ వానరవీరులు తమయిష్టదైవముల ధ్యానించుచూ పరుండిరి. యామినీదేవి కౌగిటనావమరచి నిశ్చలాత్ములై హాయిగా నిద్రించిన దైత్యుల యుల్లములు తల్లడిల్ల మెల్లమెల్లగా తూరుపు తెల్లవారెను.

సూర్యోదయముకాగానే, కపిసేనకూ, దైత్యులసేనకూ
—: యుద్ధమారంభమగుట. :—

భానుడుదయించునంతనే, కపీంద్రుని దానవులని [illegible]

వానరులూ దనుజవరేణ్యునానతిని దానవులెల్లరూ ఆయుధ ములగొని రణరంగమునగూడి అకుంఠిత బాహువిక్రమంబు ప్రకటించి, వేల్పులు సంతసింపగా ఒక్కుమ్మొగి బోరిరి. వానర భల్లూకములు దానవయూధములను దార్కొని పోడి చిరి. ఓ గిరిజా! మానవనాథు లింకఁ మానసముల తృప్తిబొం దుదురుయని సర్వేశ్వరుండు బలికెను. సరసిజ పత్రనేత్రా! మునిసన్నుత దివ్యచరిత్రా! పరాత్పరుండగు రామచంద్రా! కృపతోఁబరికింప, మహాబలాఢ్యులయినట్టియూ, పరులకుదుర్ని వారులైనట్టియూ, వీరులశౌర్యవహ్ని ముష్కరదనుజప్ర కాండ తృణసంచయము దహించివోయెను. కోరినధనము నిచ్చి పొగడించుకొన్నవాని పుణ్యము నశించువిధమున పుణ్యజనచమూసమూహము క్షీణించెను.

—: రావణుని విలాపము :—

ఓ పూవుబోఁణీ! పార్వతీ! అసురవిభుని దుఃఖము చెప్ప నలవికాదయ్యెను. వారి దురవస్థనుదలంచి దనుజసేన సమరమున సన్నగిల్లిన సరణినెంచి వైరిబలము క్షీణించని వరుసచూచి రావణుండెంత దుఃఖపడెనో, ఎవరు వర్ణింప

చరులతోడ దానవనాథుండు జీవచ్ఛవంబువలే తనసభకు బయలు వెడలెను.

ఇట్లు
లంకాకాండంబున
లక్ష్మణమూర్ఛ
(కుంభకర్ణ వధ)
యనేభాగములు
సంపూర్ణము.

శ్రీనివాసాప్రెస్, రాజమండ్రి.